# ఈనాడు

కరీంనగర్ 10-7-2019 బుధవారం సిటీ సంపుటి 45 సంచిక 331

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi



Follow us on

ఆనందించండి
ఆషాడం
మెగా
ఆఫర్లు
ఖజానా వారి
ప్రత్యేకమైన కొత్త కలెక్షన్లతో



ఆషాడం ప్రత్యేక ఆఫర్

₹150* వరకు తగ్గింపు
ప్రతి గ్రాముకు బంగారు ఆభరణాలపై

₹12000* తగ్గింపు
ప్రతి క్యారట్‌కు డైమండ్‌పై

ఖజానా జ్యూవలరీ

KHAZANA JEWELLERY

www.khazanajewellery.com

* షరతులు వర్తిస్తాయి.

Every piece of gold jewellery is BIS Hallmarked. INTERNATIONAL GEMOLOGICAL INSTITUTE Diamonds are IGI Certified.

రంగంపేట, (హోటల్ సిటీ గ్రాండ్ దగ్గర), వరంగల్ ✆ 2444900 | వైరా రోడ్ (RTC బస్ స్టాండ్ దగ్గర), ఖమ్మం ✆ 228900 | CVRN రోడ్ (వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా)
కరీంనగర్ ✆ 2248900. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)



it's on
Sangeetha 45th Anniversary Sale
మీ కొత్త ఫోనుకు మా వంతు డబ్బు
10% ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్
60% OFF
అన్ని స్మార్ట్‌ఫోన్‌లపై, ఎక్స్‌ఛేంజ్ ఆఫర్‌లో
1 EMI FREE
5G అప్‌గ్రేడ్ గ్యారంటీడ్
(ప్రతి స్మార్ట్‌ఫోన్‌తో 24 నెలల ఖచ్చితమైన బైబ్యాక్)
స్క్రీన్ రీప్లేస్‌మెంట్ ఉచితం
ప్రైజ్, డ్యామేజ్ మరియు తెఫ్ట్ ప్రొటెక్షన్‌లపై ఇప్పటి వరకు రూ. 30 కోట్లు కస్టమర్లకి తిరిగి ఇచ్చాము.
ఫోన్ ధర తగ్గిందా? తేడా డబ్బుని తిరిగి పొందండి
ఫోన్ డ్యామేజ్ అయ్యిందా? ఒక కొత్త ఫోన్ 50%కే పొందండి
ఫోన్ దొంగిలించబడిందా? ఒక కొత్త ఫోన్ 50%కే పొందండి
OnePlus 7
iPhone XR
realme 3 Pro
Redmi Note 7 Pro
Vivo V15 Pro
Oppo F11 Pro
Moto G6 Plus
Meizu
Nokia 1
Mi Tv పూర్తి రేంజ్
@ ₹3,999 pm
Cashback applicable on
HDFC BANK
AXIS BANK
citi
ICICI Bank
SBI
*T&C Apply
2 గంటలలో డెలివరీ
ఆన్‌లైన్‌లో షాపింగ్ చెయ్యండి: www.sangeethamobiles.com
సంగీత
Sangeetha
PIONEER THEN, LEADER NOW.
45 YEARS | 9 STATES | 600 STORES | 30 MILLION DELIGHTED CUSTOMERS
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో 200 స్టోర్‌లకు పై మరియు దేశవ్యాప్తంగా 600 స్టోర్లుగల భారతదేశపు అతిపెద్ద మొబైల్ రిటెయిలర్.
Finance options available
BAJAJ FINSERV
IDFC FIRST Bank
ICICI Consumer Finance
HDB FINANCIAL SERVICES
TVS CREDIT
HOME CREDIT
Feedback/suggestions: support@sangeethamobiles.com | SangeethaMobilesIndia | T&C: www.sangeethamobiles.com | Customer Care No.: 080-49397000
ONEPLUS
realme
SAMSUNG
NOKIA
oppo
vivo
mi
honor
MOTOROLA





# ఈనాడు







కరీంనగర్ 10-7-2019 బుధవారం సిటీ సంపుటి 45 సంచిక 331

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi




వర్షం కారణంగా ఆట ఆగడంతో మైదానం నుంచి బయటకు వస్తున్న భువనేశ్వర్, బుమ్రా

## సెమీస్ ఇంకా ఉంది

### భారత్ జోరుకు వరుణుడి అడ్డు

కీలకమైన సెమీస్ పోరులో టీమ్ ఇండియా అదరగొట్టింది. మంగళవారం సెమీఫైనల్లో అద్భుతమైన బౌలింగ్‌తో కివీస్‌ను కట్టిపడేసింది. కానీ వరుణుడే అడ్డుపడ్డాడు. కోహ్లీసేన జోరుకు కళ్లెం వేశాడు. ఫైనల్లో అడుగుపెట్టినట్లేనన్న ధీమాతో సాగుతున్న భారత్‌ను కాస్త నిరాశకు గురిచేస్తూ సెమీస్‌ను బుధవారానికి తీసుకెళ్లాడు. వర్షంతో ఆట నిలిచిపోయే సమయానికి న్యూజిలాండ్ స్కోరు 46.1 ఓవర్లలో 5 వికెట్లకు 211. విలియమ్సన్ (67) ఔట్ కాగా.. టేలర్ (67), లేథమ్ (3) క్రీజులో ఉన్నారు.


వివరాలు ఛాంపియన్ ఈనాడు లో


- **ఇప్పుడెలా?**
  సెమీఫైనల్స్, ఫైనల్‌కు రిజర్వ్ డే ఉంటుంది. కాబట్టి బుధవారం మ్యాచ్ కొనసాగుతుంది.
- **న్యూజిలాండ్ బ్యాటింగ్ కొనసాగుతుందా?**
  కొనసాగుతుంది.
- **ఓవర్లను కుదిస్తారా?**
  కుదించరు. మంగళవారం వర్షం కారణంగా కివీస్ ఇన్నింగ్స్ 46.1 ఓవర్లవద్ద ఆగిపోయింది. అక్కడి నుంచి ఆట కొనసాగుతుంది.
- **మళ్లీ వర్షం వస్తే?**
  పూర్తి ఆట సాధ్యం కాకపోతే ఓవర్లను కుదిస్తారు. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం లక్ష్యాన్ని సవరిస్తారు. కనీసం 20 ఓవర్ల మ్యాచ్ నిర్వహించేందుకు ప్రయత్నిస్తారు.
- **బుధవారం కూడా మ్యాచ్ సాధ్యం కాకపోతే?**
  లీగ్ పాయింట్ల పట్టికలో కివీస్ కంటే మెరుగైన స్థానంలో ఉన్న భారత్ (అగ్రస్థానం) ఫైనల్లో అడుగుపెడుతుంది.
- **మ్యాచ్ ఎన్ని గంటలకు ప్రారంభమవుతుంది?**
  నిర్ణీత సమయం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాలి.

# అందరికీ ఉచిత వైద్యం!

**సార్వజనీన ఆరోగ్య పథకం అమలుకు ప్రభుత్వం యోచన**

- రాష్ట్రంలో ఇప్పటికే వేర్వేరు ఆరోగ్య పథకాల అమలు
- వీటి కింద దాదాపు కోటి కుటుంబాలకు వైద్య సేవలు
- అన్నింటినీ ఒకే గూటి కిందకు తీసుకొచ్చే యత్నం
- ఏటా రూ.2 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా



ఈనాడు - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా సార్వజనీన ఆరోగ్య సంరక్షణ పథకాన్ని(యూనివర్సల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీమ్) అమల్లోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే వేర్వేరు ఆరోగ్య పథకాల కింద దాదాపు కోటి కుటుంబాలకు వైద్య సేవలు లభ్యమవుతున్నాయి. వీటన్నింటినీ ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి ఏకగవాక్ష విధానంలో అమలు చేయడంపై తాజాగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. తద్వారా నిధులు సద్వినియోగమవడంతోపాటు ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యసేవలందించడానికి మార్గం సులభమవుతుందని భావిస్తోంది.

**అనేక రూపాల్లో నిధుల వ్యయం**

రాష్ట్రంలో ప్రస్తుతం ఆరోగ్యశ్రీ, ఉద్యోగులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాలు, ఆరోగ్య భద్రత, ఆర్టీసీ, సింగరేణి, ఈఎస్ఐల ద్వారా వైద్య సేవలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా వైద్యసేవలకయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తోంది. అదనంగా ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల కోసం ఏటా పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోంది. మొత్తంగా అన్నింటికీ కలిపి ఏటా దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ప్రభుత్వ నిధులు ఖర్చవుతున్నట్లు అంచనా. అయినా వైద్య సేవల్లో లోటుపాట్లు ఎదురవుతూనే ఉన్నాయి. ఆరోగ్యశ్రీ మినహా మిగిలిన ఏ పథకం అమల్లోనూ ఆన్‌లైన్ సమాచారం పొందుపర్చడం లేదు. ఆయా జిల్లాల్లో ఎటువంటి వ్యాధులు ప్రబలుతున్నాయి? వారికి అందుతున్న వైద్య సేవలు ఏమిటి? అనే సమాచారమేదీ అందుబాటులో ఉండటం లేదు. ఈ దృష్ట్యా వైద్యారోగ్యశాఖ కొత్త ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు తెలిసింది.


...మిగతా 2లో


**సొంతంగా ఖర్చు చేసే వారికి కూడా**

తెలంగాణలో సుమారు కోటి కుటుంబాలున్నాయనేది అంచనా. ప్రభుత్వ ఆరోగ్య పథకాల పరిధిలోకి రాకుండా స్వచ్ఛందంగా బీమా సంస్థల ద్వారా లేదా సొంతంగా వైద్య సేవల కోసం ఖర్చుపెట్టుకునే కుటుంబాలు సుమారు ఒక లక్ష వరకూ ఉండొచ్చని అంచనా. వీరిని కూడా సార్వజనీన ఆరోగ్య సంరక్షణ పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉచిత వైద్యసేవలందించినట్లు అవుతుందనేది ప్రతిపాదనల్లో ప్రధాన అంశం.

## ఈడీ మాజీ అధికారిపై అక్రమాస్తుల కేసు

ఏకకాలంలో హైదరాబాద్, విజయవాడలలో సీబీఐ సోదాలు


3లో


రూ.3.74 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు

ఆదాయానికి మించి 288 శాతం అధికమన్న దర్యాప్తు సంస్థ

## గో'దారి' మళ్లింపుపై లోతైన అధ్యయనం

- తెలుగు రాష్ట్రాల ఇంజినీర్ల సమావేశంలో నిర్ణయం
- ఈ నెల 13 లేదా 15వ తేదీన మళ్లీ భేటీ

ఈనాడు, హైదరాబాద్: గోదావరి నీటి మళ్లింపుపై తెలుగు రాష్ట్రాల నీటిపారుదలశాఖ ఉన్నతాధికారుల మధ్య మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన భేటీలో రెండు ప్రతిపాదనలపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు తమ వాదనలను వినిపించారు. ఈ ప్రతిపాదనలను ఓకొలిక్కి తెచ్చేందుకు మరింత లోతైన అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. తెలంగాణలో రాంపూర్ నుంచి శ్రీశైలానికి, ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం


...మిగతా 2లో




## ప్రస్తుత భవనాలు ప్రమాదకరం

ప్రమాదం జరిగితే వీవీఐపీలను తరలించే మార్గాల్లేవు

సచివాలయం కూల్చివేతపై హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం

ఎర్రమంజిల్ భవనంపై కూడా కౌంటర్ దాఖలు


2లో


ముప్పు తప్పించుకునేందుకే

## మట్టుబెట్టారా?

రామ్‌ప్రసాద్ హత్య కేసులో ముమ్మరంగా దర్యాప్తు

అనుమానితుల కాల్‌డేటా పరిశీలన

పోలీసుల అదుపులో విజయవాడకు చెందిన నరేష్

హత్య కేసు వివరాలు నేడు వెల్లడించే అవకాశం


6లో


## ప్రధాన రైల్వేస్టేషన్ల నిర్వహణ బాధ్యత ప్రైవేటుకు!

ఐఆర్‌ఎస్‌డీసీకి సికింద్రాబాద్ స్టేషన్ అప్పగింత

ప్లాట్‌ఫాం టికెట్లు, పార్కింగ్ సహా కొన్నిరకాల సేవలు

ఉద్యోగాలను తగ్గించే ప్రయత్నం అంటున్న కార్మిక సంఘాలు


6లో


## ప్లాస్టిక్ వ్యర్థాలతో కొత్త రూపు

- వీధి విక్రయ దుకాణాల నిర్మాణం
- సిరిసిల్లలో ప్రయోగాత్మకంగా అమలు



సిరిసిల్లలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిర్మించిన వీధి దుకాణాలు


2లో


## రాజధానిలో ప్రేమోన్మాది ఘాతుకం

- యువతిని లాడ్జికి పిలిచి.. కత్తితో గొంతు కోశాడు
- అనంతరం చేయి కోసుకొని ఆత్మహత్యాయత్నం





ప్రేమోన్మాది వెంకటేష్, లాడ్జి గదిలో రక్తపు మరకలు

ఈనాడు, హైదరాబాద్- న్యూస్‌టుడే, చైతన్యపురి: రాజధానిలో మరో ప్రేమోన్మాది పంజా విసిరాడు. తనకు పరిచయమున్న యువతి కొంతకాలంగా నిర్లక్ష్యం చేస్తోందనే కక్షతో ఉన్మాదానికి తెగబడ్డాడు. పథకం ప్రకారం యువతిని లాడ్జికి రప్పించి వెంట తెచ్చుకున్న కత్తితో గొంతు కోశాడు. అనంతరం మణికట్టు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హైదరాబాద్‌లో మంగళవారం పట్టపగలే ఈ ఘాతుకం జరగడం కలకలం రేపింది. బడంగ్‌పేట నవయుగ ఎన్‌క్లేవ్‌లో ఉండే యువతి(22) ఇటీవల దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో పోటీ పరీక్షల కోసం శిక్షణ తీసుకుంది. నెల్లూరులోని నారాయణరెడ్డిపేటకు చెందిన జాన వెంకటేశ్(23) కూడా అదే సంస్థలో శిక్షణ తీసుకున్నాడు. వారిద్దరికీ పరిచయం ఏర్పడింది. శిక్షణ తర్వాత నుంచి యువతి తనను దూరం పెడుతోందనే ఉద్దేశంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. మంగళవారం ఉదయం నెల్లూరు నుంచి దిల్‌సుఖ్‌నగర్ చేరుకున్న వెంకటేశ్ బృందావన్ లాడ్జి గది నం.501లో దిగాడు. మాట్లాడే పనిఉంది రమ్మంటూ ఆ యువతికి ఫోన్ చేశాడు. బడంగ్‌పేటలోని ఇంటి నుంచి బయలుదేరిన ఆమె 11.40 గంటలకు లాడ్జికి చేరుకుంది. వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. అతడి ఉన్మాద ప్రవర్తనతో ప్రమాదాన్ని పసిగట్టిన యువతి ఇంటికి ఫోన్ చేసి సోదరుడితో కంగారుగా మాట్లాడింది. తాను దిల్‌సుఖ్‌నగర్ బృందావన్ లాడ్జిలో ఉన్నానంటూ సమాచారం అందించింది. తన సోదరి ఫోన్ లైన్ కట్ కావడంతో ఆందోళనకు గురైన యువతి సోదరుడు తల్లి ఫోన్‌లో నావిగేషన్ ఆధారంగా ఆమె ఉన్న ప్రాంతాన్ని కనుగొన్నాడు. హుటాహుటిన బయలుదేరి బాధితురాలి కుటుంబీకులు లాడ్జికి చేరుకున్నారు. రెండో అంతస్తులో వారిద్దరూ ఉన్న గదికి వెళ్లి తలుపులు పగులగొట్టారు. అప్పటికే వెంకటేశ్ కత్తితో యువతి మెడపై కోయడంతో ఆమె ఒళ్లంతా రక్తంతో నిండిపోయింది. వెంటనే బాధితురాలిని


...మిగతా 2లో


# నేలతల్లి ఒట్టిపోయింది!

## ఇదీ సంగతి!




ఎమ్మెల్యేలను గుహలో దాచి బండరాయి అడ్డు పెట్టాను సార్, ఎవరివల్లా ఇక భయం లేదు.

- ఎండల తీవ్రతకు ఆవిరైన భూగర్భం
- రాష్ట్రంలో నలభై శాతానికిపైగా ఎండిన బోర్లు
- అందులో వ్యవసాయ బోర్లే అధికం
- వర్షాలపైనే రైతుల ఆశలు
- కొత్త బోర్లు తవ్వొద్దంటున్న నిపుణులు

- రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో 5,100 వ్యవసాయ బోరు బావులున్నాయి. ఈ వేసవిలో వీటిలో మూడో వంతు ఎండిపోయాయి. ఈ మండలంలో యాసంగి పంటలు, మామిడి తోటలను కాపాడుకునేందుకు ఒక్కో రైతు కొత్తగా ఐదారు బోర్లు వేసి విఫలమైన ఘటనలు కోకొల్లలు.
- సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ పరిధిలో 166 బోర్లున్నాయి. వాటిలో ఈ ఏడాది 70 ఎండిపోయాయి. ఇదే మండలంలోని 6,912 వ్యవసాయ బోరు బావుల్లో నలభై శాతం ఒట్టిపోయాయి.

ఈనాడు - హైదరాబాద్

ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే నెలల్లో తీవ్రమైన ఎండల ప్రభావం భూగర్భ జలాలపై పడింది. ఇప్పటికే లోలోతుల్లోకి వెళ్లిన జలమట్టం ఉష్ణోగ్రతలు పెరగడం, ఎడాపెడా నీటి తోడకంతో అసాంతం అడుగంటింది. ప్రధానంగా వ్యవసాయ బోర్లు పెద్ద సంఖ్యలో ఎండిపోయాయి. వానాకాలం దుక్కులకు సిద్ధమవుతున్న రైతులు బోర్లను చూసుకుని బోరుమంటున్నారు.

**తక్కువ వర్షపాతం.. అధిక వినియోగం**

2018-19 పంట సంవత్సరంలో వానాకాలం అనంతరం మిగిలిన నెలల్లో సాధారణ వర్షపాతం పూర్తిగా పడిపోయింది. పైపెచ్చు వేసవిలో ఉష్ణోగ్రతలు సాధారణంగా కన్నా నాలుగు డిగ్రీలు అధికంగా నమోదుకావడం భూగర్భ జలాల వినియోగంపై తీవ్ర ప్రభావమే చూపింది. రంగారెడ్డి, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, రాజన్నసిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వేల సంఖ్యలో తాగు, సాగునీటి బోర్లలో నీరు అడుగంటింది. ఫలితంగా యాసంగిలో కూరగాయలు, ఆకు కూరల సాగు, తోటలకు నీళ్లు పెట్టేందుకు రైతులు నానా యాతన పడ్డారు. ఒక్కో రైతు కనీసం రెండు, మూడు బోర్లు తవ్వారు. ఇలా చాలా గ్రామాల్లో పెద్ద సంఖ్యలో తవ్వడంతో ఉన్న భూగర్భం కాస్తా ఖాళీ అయింది.


...మిగతా 2లో







బోరు వేసినా నీళ్లు పడకపోవడంతో ఆవేదనతో ఉన్న ఈ రైతు పేరు జి. జగన్మోహన్. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఎడదవెల్లి గ్రామం. ఈయన రూ.నాలుగు లక్షలు అప్పు చేసి తొమ్మిది బోర్లు తవ్వించారు. ఒక్కటీ విజయవంతం కాలేదు.



హైదరాబాద్ జలసౌధలో మంగళవారం జరిగిన తెలుగు రాష్ట్రాల నీటిపారుదలశాఖ ఉన్నతస్థాయి ఇంజినీర్ల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్, పక్కన ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, సీఈ నరసింహారావు, పాల్గొన్న తెలంగాణ, ఏపీ అధికారులు

# గోదారిపై లోతైన అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి నాగార్జునసాగర్‌కు నీటిని మళ్లించే పథకాల ప్రతిపాదనలకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని నిర్ణయించారు. మొత్తం కాలువల పొడవు, సొరంగ మార్గం పొడవు, నిర్మాణం కోసం సేకరించాల్సిన భూమి, అంచనా వ్యయం ఎంతవుతుందన్న అంశాలపై కసరత్తు జరపాలని అభిప్రాయపడ్డారు. గరిష్ఠంగా 400 టీఎంసీలు, కనిష్ఠంగా 300 టీఎంసీల నీటిని కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు మళ్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు. రెండు పథకాలపై అధ్యయనం చేశాక ఈనెల 13 లేదా 15వ తేదీన మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించారు. 15న ముఖ్యమంత్రుల సమావేశం ఉంటే 13న.. లేకుంటే 15న భేటీ అవుతారు. ముఖ్యమంత్రుల సమావేశం నాటికి పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని నిశ్చయించారు. తెలంగాణ తరపున ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్, అంతర్ రాష్ట్ర జలవనరుల విభాగం చీఫ్ ఇంజినీరు నరసింహారావు, విశ్రాంత ఇంజినీర్లు శ్యాంప్రసాద్‌రెడ్డి, వెంకటరామారావు, చంద్రమౌళి, సత్తిరెడ్డి, ఏపీ నుంచి జలవనరుల విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హైడ్రాలజీ విభాగం, కర్నూలు ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లు కుమార్, నారాయణరెడ్డి, సలహాదారు రోశయ్య, విశ్రాంత ఇంజినీర్లు రెహ్మాన్, రౌతు సత్యనారాయణ, సుబ్బారావు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఎజెండా

శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో రెండు రాష్ట్రాల అవసరాలు, గోదావరి నుంచి ఎంత నీటిని ఎక్కడి నుంచి మళ్లించాలి, దీనివల్ల బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట ఎదురయ్యే న్యాయసమస్యలు, ప్రతిపాదిత పథకాల సర్వే, నిర్మాణ వ్యయం, నిర్వహణ వ్యయం పంపకాలు, ఎగువ రాష్ట్రాలు వాటా కోరే అంశం, కేంద్రం తలపెట్టిన గోదావరి-కావేరి అనుసంధానం.

### పలు కోణాల్లో కసరత్తు

- గోదావరి నుంచి రోజూ సుమారు 50 వేల క్యూసెక్కులు మళ్లించడానికి ఎన్ని రోజులు అవకాశం ఉంటుందో చర్చించిన తర్వాత తెలంగాణ ఇంజినీర్లు అధ్యయనం చేసిన రాంపూర్ నుంచి శ్రీశైలానికి రెండు టీఎంసీలు మళ్లించే ప్రతిపాదనకు, ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్లు అధ్యయనం చేసిన పోలవరం నుంచి పులిచింతల ద్వారా నాగార్జునసాగర్‌కు రెండు టీఎంసీలు మళ్లించే ప్రతిపాదనకు సూత్రప్రాయ అంగీకారం కుదిరింది. ఈ పథకాలకు సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసి మళ్లీ సమావేశం కానున్నారు. ఈ రెండు ప్రతిపాదనలను కలిపితే సుమారు 650 కి.మీ దూరం కాలువలు, ఇతర పనులు చేపట్టాల్సి ఉంటుంది, వీటికి ఎంత ఖర్చవుతుంది, ఎంత భూమి సేకరించాలనే దానిపై తదుపరి సమావేశానికి వివరాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు.
- రాంపూర్ నుంచి రోజూ మళ్లించే రెండు టీఎంసీల నీటిని మార్గమధ్యంలో 0.7 టీఎంసీ నీటిని ఎస్సారెస్పీ, దిండి, సాగర్ ఎడమకాలువ తదితర అవసరాలకు వినియోగించుకొని 1.3 టీఎంసీ నీటిని శ్రీశైలానికి మళ్లించాలన్నది ప్రతిపాదనగా సంబంధిత వర్గాలు తెలిపాయి. శ్రీశైలానికి తీసుకెళ్లి వెనక్కు తేవడం కంటే మార్గమధ్యంలో ఆయకట్టుకు సరఫరా చేయడం మంచిదని ఇలా ప్రతిపాదించినట్లు వెల్లడించాయి. పోలవరం నుంచి మళ్లించే నీటిలో కూడా మార్గమధ్యంలో నాగార్జునసాగర్ కుడికాలువ ఆయకట్టుకు, సోమశిలకు కొంత నీటిని మళ్లించి మిగిలినవి నాగార్జునసాగర్‌కు తేనున్నారు. శ్రీశైలానికి వచ్చే నీటిలో ఎక్కువ భాగం రాయలసీమ, మహబూబ్‌నగర్, నల్గొండలకు వినియోగించుకోవడం ప్రధాన లక్ష్యంగా ఉండాలని రెండు రాష్ట్రాల ఇంజినీర్లు అభిప్రాయపడినట్లు తెలిసింది.
- కృష్ణా బేసిన్‌లో రెండు రాష్ట్రాలకు ఉన్న మొత్తం అవసరాలు 1300 టీఎంసీలని అభిప్రాయపడినట్లు సమాచారం. గోదావరి నుంచి మళ్లించే నీటిలో చెరిసగం వాడుకోవడం, నిర్మాణ వ్యయాన్ని కూడా సమానంగా భరించడం గురించి చర్చించినట్లు తెలియవచ్చింది.

#### ఏపీ ప్రతిపాదన

పోలవరం నుంచి నాగార్జునసాగర్ ద్వారా శ్రీశైలానికి, దుమ్ముగూడెం నుంచి నాగార్జునసాగర్‌కు, తుపాకులగూడెం నుంచి శ్రీశైలానికి నీటి మళ్లింపు గురించి ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్లు వివరించారు.

#### తెలంగాణ స్పందన

దుమ్ముగూడెం నుంచి నాగార్జునసాగర్ టేల్‌పాండ్‌కు నీటిని మళ్లించే పథకం పట్ల సానుకూలత వ్యక్తం చేయలేదు. రెండు కాలువలు తెలంగాణ నుంచే అంటే భూసేకరణ, ఇతర సమస్యలు వస్తాయని పేర్కొన్నట్లు సమాచారం. రాంపూర్ వద్ద బ్యారేజి నిర్మిస్తే తుపాకులగూడెం ముంపునకు గురవుతుందని. తెలంగాణ ఇంజినీర్లు చెప్పారు.

#### తెలంగాణ ప్రతిపాదన

రాంపూర్ నుంచి శ్రీశైలానికి, పోలవరం నుంచి వైకుంఠపురం రిజర్వాయర్ ద్వారా పులిచింతల, నాగార్జునసాగర్‌కు నీటిని మళ్లించే ప్రతిపాదనల గురించి తెలంగాణ ఇంజినీర్లు వివరించారు.

#### ఏపీ స్పందన

పోలవరం కాలువను వెడల్పు చేసి వైకుంఠపురం ద్వారా నీటిని మళ్లించొచ్చన్న తెలంగాణ ఇంజినీర్ల ప్రతిపాదనకు అంగీకరించలేదు.







## మరో భేటీ తర్వాతే ముఖ్యమంత్రులకు నివేదిక

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఈఎన్‌సీల వెల్లడి

**ఈనాడు, హైదరాబాద్:** గోదావరి జలాలను కృష్ణానది పరివాహకానికి మళ్లించే ప్రక్రియలో భాగంగా పలు కోణాల్లో చర్చించినట్లు తెలుగు రాష్ట్రాల ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు మీడియాకు వివరించారు. మంగళవారం తొలిరోజు ఉమ్మడి సమావేశం అనంతరం తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ.. కృష్ణా పరివాహకంలోని అన్ని ప్రాజెక్టులకు కలిపి 1300 టీఎంసీల నీటి అవసరాలు ఉన్నాయన్నారు. ప్రతిసారీ తెలంగాణకు 500 టీఎంసీలు మాత్రమే వస్తున్నాయని చెప్పారు. మరో సమావేశం అనంతరం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు నివేదిక అందజేస్తామన్నారు. ఏపీ ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గోదావరిలో ఇంద్రావతి కలిసిన తర్వాత అక్కడి నుంచి నీటిని ఎత్తిపోసేందుకు మరో ప్రాంతాన్ని గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి నుంచి ఎంత నీటిని కృష్ణకు తరలించొచ్చన్న దానిపై ప్రాథమికంగా చర్చించినట్లు వివరించారు. ప్రాణహిత గోదావరిలో కలిశాక వెయ్యి టీఎంసీల జలాలు ఉంటాయనే విషయాన్ని చర్చించామన్నారు.

ఈనాడు మహాత్ముడి 150వ జయంతి వేడుకలు 1869 - 2019

### వాటి సారం అది కాదు!

మన భారతీయ పురాణేతిహాసాలన్నీ మోక్షప్రాప్తి గురించీ, ఊర్ధ్వలోకాలకు వెళ్లటం గురించే ఎక్కువగా బోధించిన మాట వాస్తవం. కానీ ఈ బోధనల సారం మనం ఈ అధోలోకపు పనులన్నింటినీ త్యజించాలని మాత్రం కానే కాదు.

– మహాత్మా గాంధీ

## అధికారికంగా జరగాలి

- కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎంపిక కసరత్తుపై ద్వివేది మండిపాటు

**దిల్లీ:** కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం జరుగుతున్న కసరత్తుపై ఆ పార్టీ సీనియర్ నేత జనార్దన్ ద్వివేది తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సాంకేతికంగా ఇంకా పార్టీ అధ్యక్షుడిగానే కొనసాగుతున్నందున ఆయనే తన వారసుడిని ఎంపిక చేసేలా ఒక విధానాన్ని రూపొందించి ఉండవలసిందని అభిప్రాయపడ్డారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో పార్టీ సంప్రదాయాలను, నిబంధనలను అనుసరించాలన్నారు. 'నాకు ఉన్న అవగాహన మేరకు రాహుల్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ ప్రాతిపదికనే కొన్ని నియామకాలు కూడా జరుగుతున్నాయి. అలాంటప్పుడు ఏ ప్రాతిపదికన కొత్త అధ్యక్షుడి ఎన్నిక చేపడతారు. ఎవరు ఈ పని చేస్తున్నారు' అని ద్వివేది ప్రశ్నించారు. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు అనధికారికంగా చర్చలు జరుపుతున్న బృందాన్ని అధికారికంగా నియమించి ఉంటే దాని విశ్వసనీయత మరింత పెరిగేదని అభిప్రాయపడ్డారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో కొత్త రూపు

**ఈనాడు డిజిటల్, సిరిసిల్ల:** రోజురోజుకు పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉంది. అలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణ హితంగా పునర్వినియోగంలోకి వచ్చాయి. రాష్ట్రంలో మొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పురపాలక సంఘంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేసిన సామగ్రితో వీధి విక్రయ దుకాణాలను నిర్మించి ఇచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలను పర్యావరణానికి అనుకూలమైన ఉత్పత్తిగా మార్చడం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతోంది. వీటిని ఉపయోగించి గృహ, ఇతర నిర్మాణాలకు అనువుగా పునర్వినియోగిస్తున్నారు. వాటితో సిరిసిల్ల పురపాలక సంఘం రూ.96 లక్షలతో 60 వీధి విక్రయ దుకాణాలను ప్రతిపాదించారు. వాటిలో ఆరు నిర్మాణాలు పూర్తవగా.. ఇటీవల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రారంభించారు. పట్టణంలో అల్పాదాయ వర్గాలకు చెందిన కుటుంబాలకు వీధి విక్రయ దుకాణాలను కేటాయిస్తున్నారు. వీధి వ్యాపారులకు తక్కువ ఖర్చుతో శాశ్వత ఉపాధిని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ ప్రణాళికలు రూపొందించారు. ఈ దుకాణాల ఏర్పాటుతో పట్టణ పరిశుభ్రతకు దోహదపడనుంది. ఇక్కడ నిర్మాణాలు పూర్తయితే.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నగర, పురపాలక సంఘాల్లో వీటిని విస్తరించనున్నారు.

### ప్రయోగ ఫలితం..

గుజరాత్‌కు చెందిన బ్యాంబుహౌస్ ఇండియా అనే కంపెనీ పర్యావరణ హితంగా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిర్మాణ సామగ్రిని తయారు చేస్తోంది. వీటిలో వందశాతం ప్లాస్టిక్.. 70శాతం అల్యూమినియం వ్యర్థాలతోపాటు 30శాతం మంచి అల్యూమినియం ఉపయోగించారు. 8 ఫీట్ల ఎత్తు, 4 ఫీట్ల వెడల్పుతో నిర్మించిన ఒక గదికి 96కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు అవసరం. వీటిలో గోడలకు తక్కువ సాంద్రత కలిగిన పాలీ ఎథ్లీన్ (ఎల్‌డీపీఈ) పాల ప్యాకెట్లు తయారు చేయడానికి ఉపయోగించే ప్లాస్టిక్‌ను వినియోగిస్తారు. పైకప్పు, కింద భాగంలో ఇతర ప్లాస్టిక్ మిశ్రమాన్ని వాడతారు. ఇవి నిప్పు, ఆమ్లం నుంచి రక్షణనిస్తాయి. వీటిలోపల నివసించడం వలన ఎలాంటి ఆనారోగ్య సమస్యలు తలెత్తవని పరిశోధించి పరిశ్రమలశాఖ అనుమతినిచ్చింది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సేకరించిన పాలప్యాకెట్లను గుజరాత్‌కు పంపించారు. అక్కడి కంపెనీలో ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలతో సామగ్రిని తయారు చేసి తీసుకొచ్చారు. దుకాణాల చుట్టూ పటుత్వం.. రక్షణ కోసం ఇనుప పట్టీలను వినియోగించారు. అస్బెస్టాస్ పైకప్పు ఉష్ణోగ్రత కన్నా 5 డిగ్రీల సెంటీగ్రేడు తక్కువగా ఉంటుంది. యాంటీ ఫంగల్‌గా ఉపయోగపడతాయి. తక్కువ బరువు, నిర్వహణకు తేలిక.

### రహదారులు.. ఇంటి నిర్మాణంలోనూ

మొదటగా వీధి దుకాణాల నిర్వహణకు మాత్రమే వీటిని వినియోగించారు. మరికొన్ని ప్రయోగాల దశలో ఉన్నాయి. వాటిలో హైదరాబాద్‌లో ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. గచ్చిబౌలిలో పాదచారుల నడక మార్గంలో కొంత మేరకు ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేసిన టైల్స్‌ను అమర్చారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కవాడిగుడాలో ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించారు. జీహెచ్ఎంసీలో చెత్తసేకరణ బుట్టల వినియోగానికి ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు.

## ప్రస్తుత భవనాలు ప్రమాదకరం

**ఈనాడు, హైదరాబాద్:** కొత్తగా నిర్మించతలపెట్టిన సచివాలయం, అసెంబ్లీ భవనాలకు సంబంధించిన కేసుల్లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టుకు తన వాదనను బలంగా వినిపించింది. ఇప్పుడున్న భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయని నివేదించింది. ప్రస్తుత సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం చేపట్టబోయే ప్రాంతంలో ఎర్రమంజిల్ భవనం కూల్చివేతలకు వ్యతిరేకంగా దాఖలైన కేసుల్లో మంగళవారం వేర్వేరు కౌంటర్లు దాఖలు చేసింది.

### సచివాలయంలో పదేళ్లలో

### 34 అగ్ని ప్రమాదాలు

పరిపాలనలో కీలక కేంద్రమైన సచివాలయాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అత్యంత సాంకేతిక సదుపాయాలతో పునః రూపకల్పన చేసి, పునర్నిర్మించాలని నిర్ణయించినట్లు హైకోర్టుకు నివేదించింది. ప్రస్తుత భవనాల్లో సదుపాయాలు, అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థ, అనుకోని ప్రమాదం జరిగితే ప్రముఖులను తరలించే అత్యవసర మార్గాలు లేవని తెలిపింది. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో కోర్టుల పాత్ర పరిమితమని, రాజకీయ ప్రయోజనాలను ఆశించి దాఖలు చేసిన పిటిషన్‌లను కొట్టివేయాలని అభ్యర్థించింది. సచివాలయం కూల్చివేత నిర్ణయాన్ని సవాలు చేస్తూ కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావులు ప్రజాప్రయోజన పిటిషన్‌లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో ప్రభుత్వం తరపున రవాణా, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ హైకోర్టులో కౌంటరు దాఖలు చేశారు. "సచివాలయం ప్రభుత్వానికి కీలక స్థానం. 33 జిల్లాలు, 69 డివిజన్‌లు, 589 మండలాలున్న రాష్ట్రంలో సచివాలయం నుంచి పాలన అందించడానికి ఆధునిక సదుపాయాలున్న భవనం అవసరం. జూన్ 20న చాలాకాలంగా నిరుపయోగంగా ఉన్న భవనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పగించింది. అవన్నీ శిథిల దశలో ఉన్నాయి. వాటికి భారీ మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఈ క్రమంలోనే నూతన భవన నిర్మాణం నిమిత్తం జూన్ 18న మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది'' అని ఆయన కౌంటరులో పేర్కొన్నారు. "సీ బ్లాక్‌లో సీఎం, సీఎస్, మంత్రి మండలి సమావేశ మందిరాలున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే సీఎంతో సహా వీవీఐపీలను అత్యవసరంగా ఖాళీ చేయించే మార్గం లేదు. ఎలక్ట్రిక్ వైరింగ్ లోపాల కారణంగా పదేళ్లలో 34 అగ్ని ప్రమాదాలు జరిగాయి. కె-బ్లాక్‌లో ప్రస్తుతం దస్త్రాలు భద్రపరిచే ప్రాంతం శిథిలావస్థలో ఉంది. అక్కడ జీవోలు, ఫైగాలు, సాలార్ జంగ్ ఎస్టేట్, జాగీర్, రెవెన్యూ, హోంశాఖలకు చెందిన కీలక పత్రాలు ఉన్నాయి. 1956 నుంచి పోగుపడుతున్న దస్త్రాలను భద్రపరిచేందుకు ప్రస్తుతం కేటాయించిన ప్రాంతం సరిపోవడం లేదు'' అని సునీల్‌శర్మ కౌంటర్‌లో తెలిపారు.

#### శాసనసభ, మండలిలో సరిపడా వసతుల్లేవు

ప్రస్తుతం శాసనసభ, మండలి ఉన్న భవనాలు సురక్షితం కాదని, సరిపడా వసతులు లేవని కూడా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. తెలంగాణ గౌరవానికి ప్రతీకగా నూతన భవన సముదాయం నిర్మాణానికి ఆకృతి రూపొందించినట్లు పేర్కొంది. దీనిపై వేసిన వ్యాజ్యాలు ప్రజాప్రయోజనాలను ఆశించినవి కావని, ఇవన్నీ రాజకీయ ప్రయోజనాల నిమిత్తం దాఖలైనవని తెలిపింది. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో కోర్టుల జోక్యం పరిమితమని.. పిటిషన్‌లను కొట్టివేయాలని అభ్యర్థించింది. ఎర్రమంజిల్ భవనం స్థానంలో నూతన చట్టసభల నిర్మాణాన్ని చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ జె.శంకర్, డాక్టర్ లుబ్నా సార్వత్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, ఓ.ఎం. దేబరాలు దాఖలు చేసిన పిటిషన్‌లలో హైకోర్టు ఆదేశాల మేరకు రవాణా, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ కౌంటరు దాఖలు చేశారు. 'మంచి పాలనను అందించడంలో భాగంగా ప్రభుత్వం చట్ట సభల సముదాయాన్ని నిర్మించాలన్న విధాన నిర్ణయంలో కోర్టులు జోక్యం చేసుకోరాదు. నిర్ణయం తీసుకునే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంది. ఇలాంటి నిర్ణయాల్లో కోర్టుల జోక్యం తగదని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో పేర్కొంది. ఎర్రమంజిల్ భవనం చారిత్రక కట్టడం పరిధిలోకి రాదు. చారిత్రక పరిరక్షణ కమిటీ నుంచి ఎలాంటి అనుమతులు అవసరంలేదు. ప్రస్తుత శాసనసభ ప్రాంగణంలో నిజాం కాలంలో నిర్మించిన టౌన్ హాలు. 25 గదులు, 5 కమిటీ హాళ్లున్నాయి. ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రతిపక్ష నేత, మంత్రులకు సరైన వసతుల్లేవు. కార్యదర్శికి కూడా కార్యాలయం లేదు. 2017 ఆగస్టులో రోడ్లు భవనాల శాఖ పరీక్షించి సెప్టెంబరు 4న నివేదిక ఇస్తూ మండలి భవనం సురక్షితం కాదని పేర్కొంది'' అని వివరించారు.

## ప్రేమోన్మాది ఘాతుకం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వారి మధ్య పెనుగులాటలో ఆమె చేతి వేళ్లు కోసుకుపోయాయి. యువతి మెడకు శస్త్రచికిత్స చేసిన వైద్యులు 48 గంటలు గడిచాకనే ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత వస్తుందన్నారు.

**మణికట్టు కోసుకొని ఆత్మహత్యాయత్నం**

బాధితురాలిని లాడ్జి గది నుంచి ఆసుపత్రికి తరలించిన తర్వాత భయాందోళనకు గురైన వెంకటేశ్ కత్తితో తన చేతి మణికట్టును కోసుకున్నాడు. యువతిపై దాడి ఘటన గురించి సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు లాడ్జికి వెళ్లి వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని చేతినుంచి రక్తస్రావం అవుతుండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతడి వెంట తెచ్చుకున్న బ్యాగుతో పాటు దాడికి ఉపయోగించిన కత్తుల్ని స్వాధీనం చేసుకొన్నారు. తనను నిర్లక్ష్యం చేస్తోందనే కోపంతో ఆమెపై దాడి చేశానని వెంకటేశ్ పోలీసులకు వెల్లడించినట్లు తెలిసింది. యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్బీనగర్ ఏసీపీ పృథ్వీధర్‌రావు తెలిపారు.

## నేలతల్లి ఒట్టిపోయింది!

(మొదటి పేజీ తరువాయి)

"రాష్ట్రంలో 278 మండలాల్లోనే భూగర్భ జలాలు సురక్షిత స్థాయిలో ఉన్నాయి. మిగిలిన మండలాల్లో జలమట్టం ప్రమాద స్థాయికి పడిపోయింది. కొత్తగా బోరు వేసే వారు తప్పకుండా జియోలజిస్టును సంప్రదించాలి'' అని భూగర్భ జలవనరుల శాఖ అధికారులు సూచించడం ప్రమాద తీవ్రతకు నిదర్శనమే. "వర్షాలు కురిస్తే తప్ప నీటి తోడకాలు తగ్గవు. ఈ పరిస్థితుల్లో నాట్లు వేయడం కష్టమే. తాగునీటికీ అవస్థలు తప్పవు'' అని రైతులు, గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎడాపెడా బోర్లు తవ్వొద్దు:** భూగర్భంలో జలం ఏటికేడు లోతుకు వెళ్తోంది. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని మండలాల్లో 850 అడుగుల లోతులోనూ నీటి తడి కనిపించడం లేదు. పైగా వేసవిలో భూగర్భంలో ఊటలు తగ్గిపోతాయి. కొత్తగా బోర్లు వేసేవారు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కో బోరుకు కనీసం రెండు వందల మీటర్ల దూరం ఉండేలా చూసుకుంటే తప్ప నీటి మట్టంలో మార్పులు ఉండవని సూచిస్తున్నారు.

## వచ్చే ఆరు రోజులూ మోస్తరు వర్షాలు

**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్రంలో వచ్చే ఆరు రోజులు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. అక్కడక్కడ మాత్రం కొద్దిపాటి వర్షాలు కురుస్తాయని సూచించింది. రాష్ట్రంపై ద్రోణులు, ఉపరితల ఆవర్తనాల లాంటివి ఏవీ లేకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని వాతావరణ శాస్త్రవేత్త నాగరత్న తెలిపారు. ఈ వారం తర్వాత అనుకూల పరిస్థితులు ఉండొచ్చని ఆశిస్తున్నట్లు వివరించారు. మరోవైపు మంగళవారం రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కొద్దిపాటి వర్షాలు కురిశాయి. వరంగల్ గ్రామీణం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో కొన్నిచోట్ల 5 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

## అందరికీ ఉచిత వైద్యం!

(మొదటి పేజీ తరువాయి)

"ఏ పథకం కింద ఎన్ని కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయి? వాటికి ఏటా అయ్యే ఖర్చు ఎంత? వాటన్నింటినీ ఒకే గూటికి తేవడం ద్వారా ఏవిధంగా మెరుగైన వైద్యసేవలు అందించవచ్చు?'' తదితర అంశాలతో కూడిన సమాచారాన్ని ప్రతిపాదనల్లో పొందుపర్చినట్లు సమాచారం.

### వందశాతం ప్రజలకు ఉచిత వైద్యం

ఇదే విషయంపై ఇటీవల వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఉన్నతాధికారులతో చర్చించారు. "వేర్వేరు పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా వందశాతం ప్రజలకు ఉచిత వైద్యం అందించవచ్చుని, వైద్య సేవల సంఖ్య పెంచడంతోపాటు నిధులనూ పారదర్శకంగా వినియోగించుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నాం'' అని వైద్య వర్గాలు తెలిపాయి. ఆయుష్మాన్ భారత్‌లో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలపైనా ఈ సందర్భంగా చర్చించినట్టు తెలిసింది. ఆ పథకం నిబంధనల ప్రకారం రాష్ట్రంలో సుమారు రూ.20 లక్షల కుటుంబాలకు మాత్రమే లబ్ధి చేకూరే అవకాశాలున్నాయని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ కింద 77 లక్షల కుటుంబాలకు వైద్యసేవలందిస్తున్నామని ఉన్నతాధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. "ఆయుష్మాన్ భారత్‌లో చేరడం వల్ల రాష్ట్రంలోని 20 లక్షల కుటుంబాల మేరకైనా నిధులు వచ్చే అవకాశాలున్నాయనే అంశం కూడా చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాక ఈ అంశంపై ముందుకెళ్లాలని నిర్ణయానికొచ్చాం'' అని వైద్య వర్గాలు వెల్లడించాయి.

#### తెలంగాణ సార్వజనీన ఆరోగ్య సంరక్షణ పథకం కిందకు వచ్చే పథకాలివే

| పథకం | లబ్ధి పొందుతున్న కుటుంబాలు (లక్షల్లో) | ఏటా నిధుల వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| ఆరోగ్యశ్రీ | 77.19 | 800 |
| ఈహెచ్ఎస్ | 5.75 | 500 |
| జేహెచ్ఎస్ | 0.25 | 20 |
| ఆర్టీసీ | 0.75 | 75 |
| సింగరేణి | 0.60 | 75 |
| ఆరోగ్య భద్రత | 0.50 | 50 |
| ఈఎస్ఐ | 12.00 | 250 |
| ముఖ్యమంత్రి సహాయ నిధి | 1.00 | 300 |
| మొత్తంగా | 99.00 | 2070 |

## గ్రహం అనుగ్రహం

10-7-2019 బుధవారం

శ్రీ వికారి నామ సం॥రం॥ ఉత్తరాయణం
గ్రీష్మ రుతువు; ఆషాఢ మాసం; శుక్ల పక్షం
**అష్టమి:** ఉ.7.08 తదుపరి నవమి తె.5.16 తదుపరి దశమి
**చిత్త నక్షత్రం:** రా.8.18 తదుపరి స్వాతి
**అమృత ఘడియలు:** మ.2.14 నుంచి 3.45 వరకు
**వర్జ్యం:** ఉ. శే. 6.39 వరకు తిరిగి రా.1.40 నుంచి 3.12
**దుర్ముహూర్తం:** మ.11.37 నుంచి 12.29 వరకు
**రాహుకాలం:** మ.12.00 నుంచి 1.30 వరకు
**సూర్యోదయం:** ఉ.5-35; **సూర్యాస్తమయం:** సా.6.32

## వాతావరణం

| ప్రాంతం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| తిరుపతి | 39.8 | 29.3 |
| నెల్లూరు | 39.0 | 30.0 |
| నల్గొండ | 38.0 | 24.6 |
| విజయవాడ | 37.7 | 29.4 |
| గుంటూరు | 37.6 | 28.9 |
| సూర్యాపేట | 36.0 | 29.0 |
| హన్మకొండ | 36.0 | 26.0 |
| ఖమ్మం | 35.0 | 27.0 |
| విశాఖపట్నం | 34.6 | 26.6 |
| మహబూబ్‌నగర్ | 34.5 | 25.0 |
| రామగుండం | 34.0 | 25.6 |
| హైదరాబాద్ | 33.8 | 25.1 |
| ఆదిలాబాద్ | 32.8 | 22.2 |
| నిజామాబాద్ | 32.4 | 25.5 |
| కరీంనగర్ | 32.0 | 24.0 |

# ఈనాడు

## పట్టాలు తప్పిన చదువులు

చిన్నపాటి ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలూ కొరవడి పెద్దయెత్తున పట్టభద్రులు ఉపాధివేటలో చతికిలపడుతున్న కారణంగా దేశంలో నిరుద్యోగుల సంఖ్య నాలుగున్నర దశాబ్దాల గరిష్ఠానికి చేరింది. ఎనిమిదేళ్ల వ్యవధిలో ఇక్కడ విశ్వవిద్యాలయాలు 621 నుంచి 935కి, కళాశాలలు దాదాపు 33 వేలనుంచి 40 వేలకుపైగా విస్తరించినా- ప్రమాణాల పతనం అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్న దుష్పరిణామమిది. ఉన్నతవిద్యలో నాణ్యత కరవైందని గుర్తించిన కేంద్రం నైపుణ్యాల పరికల్పనపై ఇటీవల దృష్టి సారించింది. అందులో భాగంగానే కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ పలువురు నిపుణుల్ని రంగంలోకి దించిన దరిమిలా అయిదేళ్ల దార్శనిక ప్రణాళికతో కూడిన నివేదిక రూపుదాల్చింది. 'విద్యా నాణ్యత ఉన్నతీకరణ సమ్మిళిత కార్యక్రమం (ఎక్విప్)' ఉన్నత విద్యారంగాన వృత్తి నైపుణ్య అంశాలు ఇతోధికంగా అంతర్భాగం కావాలంటోంది. ఒక్కముక్కలో- బియ్యే, బియ్యస్సీ, బీకామ్ సహా ప్రతి డిగ్రీ కోర్సులోనూ వృత్తినైపుణ్య విద్యను తప్పనిసరిగా జోడించాలన్నది ముఖ్య సిఫార్సు. ఉన్నత విద్యకు, నైపుణ్యాలను పెంపొందించే వ్యవస్థకు మధ్య సరైన అనుసంధానం ఉండాలంటున్నా- అత్యంత కీలకమైన కేటాయింపుల మాటేమిటి? పొరుగున జనచైనా ఉన్నతవిద్యకు 14,500 కోట్ల డాలర్లు, మొత్తం విద్యారంగానికి 56,500 కోట్ల డాలర్లు కేటాయించిన 2016-17లో భారత్ కేటాయింపులు అరకొరేనని నీతి ఆయోగ్ సభ్యులు వీకే సారస్వత్ తాజాగా ఆక్షేపించారు. ఆ ఏడాది చైనాతో పోలిస్తే భారత్ కేటాయింపులు ఉన్నతవిద్యకు 450 కోట్ల డాలర్లు (మూడు శాతం), మొత్తం విద్యారంగానికి 1,250 కోట్ల డాలర్లే(2.2శాతమే)నంటే దేశీయ మందభాగ్యానికి ప్రబల హేతువేమిటో ఇట్టే బోధపడుతుంది. సరికొత్త బడ్జెట్‌లో ఉదారత చాటుకున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించినా ఉన్నతవిద్య పద్దు (రూ. 38 వేలకోట్లు) ఇప్పటికీ 550 కోట్ల డాలర్లలోపే. మరెన్నో దేశాలూ సమధిక కేటాయింపుల్ని మానవ వనరుల నిర్మాణానికి అత్యవసర పెట్టుబడులుగా భావిస్తూ ముందడుగు వేస్తుంటే- ఇక్కడ కళ్లకు కడుతున్నది అడపాదడపా కొద్దిపాటి చొరవే!

ఏటా కుప్పలు తెప్పలుగా ఉత్పత్తవుతున్న పట్టభద్రుల్లో అత్యధికులు నిరుద్యోగులుగా కుమిలిపోవడానికి నేరుగా పుణ్యం కట్టుకుంటున్నవి, దుర్బలమైన పునాదులు. పేరుకు డిగ్రీలు, స్నాతకోత్తర పట్టాలు కలిగినవారెందరో వివిధ పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూల్లో వరస వైఫల్యాలు ఎదుర్కొంటున్నారు. దిగ్భ్రాంతపరుస్తున్న ఈ అపజయాల పరంపరకు ప్రాథమిక దశలో వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న ఎన్నో లోటుపాట్లు నిక్షేపంగా అంటుకడుతున్నాయి. పోటీ పరీక్షల్లో నెగ్గుకురావడానికి ప్రాణాధారమైన గణితం, సైన్సుతోపాటు భాషల్లోనూ విద్యార్థుల వెనకబాటుతనానికి బోధన సిబ్బంది కొరతే కారణమని పలు అధ్యయనాలు స్పష్టీకరిస్తున్నా- ఖాళీల భర్తీ నత్తనడకనే తలపిస్తోంది! ఉన్నత విద్యారంగాన పరీక్షల సంస్కరణల నిమిత్తం నిరుడు యూజీసీ నెలకొల్పిన ఆచార్య ఎమ్‌ఎమ్ సలోంఖే కమిటీ- అభ్యసనం ద్వారా సాధించిన నైపుణ్యాల్ని బేరీజు వేసే కొత్త వ్యవస్థ ఆవిర్భవించాలని సూచించింది. బడి చదువులు బట్టీయం జాతరగా దిగజారిన యథార్థాన్ని ఉపేక్షించి, పైయెత్తున ఎన్నిరకాల సంస్కరణలు తలపెట్టీ ప్రయోజనమేమిటి? నాలుగు దశాబ్దాలక్రితం ఉన్నత విద్యలో భారత్, చైనాలు ఇంచుమించు ఒకదానికొకటి నకలుగానే కనిపించేవి. విస్తృత ప్రాతిపదికన ప్రాథమిక, మాధ్యమిక అంచెలపై చైనా ప్రత్యేక శ్రద్ధ కనబరచిన తరవాతే అక్కడ ఉన్నత చదువుల పరంగా గణనీయ పురోగతి నమోదైంది. సాధారణ డిగ్రీలనేముంది- ఇంజినీరింగ్ విద్యార్థుల్లోనూ ఉద్యోగార్హ లక్షణాలు నైపుణ్యాలు పెంపొందించే ప్రత్యేక కృషి పట్టాలకు ఎక్కాలన్నది, సాంకేతిక విద్యపై బీవీఆర్ మోహన్‌రెడ్డి కమిటీ సరికొత్త సూచన. అక్కడక్కడా ఏవో కొన్ని మరమ్మతులు కాదు, సమగ్ర విద్యాసంస్కరణలే బతికించే చదువుల్ని ఆవిష్కరించగలిగేది!

భారత్‌ను మేధావుల సమాజంగా తీర్చిదిద్దడంలో మేలిమి పాఠశాలలదే కీలక భూమికగా దశాబ్దం క్రితమే జాతీయ విజ్ఞాన సంఘం అభివర్ణించింది. మానవ పెట్టుబడుల సూచీలో నార్వే, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, డెన్మార్క్ ప్రభృత దేశాలు ముందంజ వేస్తుండగా, ఇండియా అనివార్యంగా వెలాతెలా పోతుండటానికి ప్రాథమికంగా బలహీన పునాదులే పుణ్యం కట్టుకుంటున్నాయి. విద్యార్థుల సహజ ప్రతిభకు సానపట్టి, ఒత్తిడి లేని చదువులతో నిజ జీవితంలో అన్వయించుకోగల పరిజ్ఞానాన్ని అలవరచే ఫిన్లాండ్ నమూనా ఏ దేశానికైనా అనుసరణీయం. దేశదేశాల స్థితిగతుల్ని మదింపు వేసిన యునెస్కో అధ్యయన పత్రం, ప్రాథమిక విద్యారంగాన ఇండియా యాభై సంవత్సరాలు వెనకబడి ఉందని మూడేళ్ల నాడు తప్పుపట్టింది. అయిదో తరగతి విద్యార్థులు రెండో తరగతి పుస్తకమైనా చదవలేని, తమ పేరు సైతం సరిగ్గా రాయలేని దురవస్థ- పునాది చదువులకు ఎంతగా చెదలు పట్టాయో కళ్లకు కడుతోంది. ప్రాథమిక తరగతులు మూడు నాలుగింటికి ఒకరిద్దరే వేర్వేరు సబ్జెక్టులు బోధించాల్సి రావడం, మౌలిక వసతులకు నిత్య క్షామం- విద్యాప్రమాణాల్ని కుళ్లబొడుస్తున్నాయి. ఆర్థిక స్తోమత చాలకపోయినా అప్పోసప్పో చేసి తల్లిదండ్రులు పంపిస్తుంటే ఏళ్లతరబడి పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థుల్ని గౌరవంగా బతికించలేని చదువు నిరర్థకమే. ఏ దశలో విద్యార్జన ఆగిపోయినా అప్పటివరకు ఒంటపట్టింది తగిన జీవిక కల్పించేలా, బడి దశలోనే నైపుణ్యాల బోధన విధిగా అమలు కావాలి. భావి సవాళ్లపై దృష్టితో పిల్లల్లో పరిశోధన, సృజనలపై ఆసక్తి పెంపొందింపజేసేలా పాఠ్య ప్రణాళికల్ని, పరీక్షల వ్యవస్థను ప్రక్షాళించాలి. నూతన జాతీయ విద్యావిధాన ముసాయిదా లక్షిస్తున్న 'ఉన్నత ప్రమాణాల విద్యను అందరికీ అందించడం ద్వారా గతిశీల విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణా'నికి బడి దశలోనే పటిష్ఠ పునాదులు ఏర్పరచాలి!

# అత్యాశల పల్లకీలో పత్తి రైతు



దేశవ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు జోరందుకుంది. గతేడాది పత్తికి ధర ఆశాజనకంగా ఉండటంతో ఆహార ధాన్యాల పంటసాగును మించి పత్తి సాగు విస్తీర్ణం 10 నుంచి 15 శాతం వరకూ అధికం కావచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంచనా వేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోనే 60 లక్షల ఎకరాలకు చేరవచ్చని అంటున్నారు. సాగునీటి వసతి ఉన్నచోటే కాకుండా, వర్షాధార భూముల్లోనూ పత్తి సాగుకు తెలుగు రాష్ట్రాల రైతులు మొగ్గుచూపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది పత్తి దిగుబడులు ఆరు శాతం వరకూ పెరగవచ్చని 'ప్రపంచ పత్తి సలహా కమిటీ (ఐకాక్)' తాజా నివేదికలో ప్రకటించింది. దీనివల్ల సమీప భవిష్యత్తులో ధరల్లో మార్పు ఉండకపోవచ్చని అంచనా. 'జన్యుమార్పిడి (జీఎం)' విత్తనాల ప్రచారమూ సాగు విస్తీర్ణం పెరుగుదలకు కారణం. కలుపు మొక్కలను చంపే విషపూరిత రసాయన మందులను తట్టుకునే (హెచ్‌టీ) పత్తి విత్తనాలను దేశంలో అనుమతి లేకుండా విచ్చలవిడిగా అమ్మడమూ పత్తి సాగు పెరగడానికి మరో ప్రధాన కారణం. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ఆరంభంలో ఈ పంటపై రైతులకు వ్యవసాయ పరిశోధన సంస్థల నుంచి గాని, ప్రభుత్వాల నుంచిగాని సరైన సలహాలు, మార్గదర్శకత్వం లేకపోవడం వల్ల వారికి ఇష్టమైనంత విస్తీర్ణంలో విత్తుతున్నారు.

- అధిక వ్యయ ప్రయాసలతో సాగుబాట
- విస్తీర్ణం పెరుగుతున్నా ఉత్పాదకత వెలాతెలా
- ధర రాక నష్టాలపాలై ఆత్మహత్యలు
- జన్యుమార్పిడి విత్తన సంస్థల ఉచ్చులో ప్రభుత్వాలు
- ఇతర పంటలవైపు రైతులను మళ్లించడంలో విఫలం

### విచ్చలవిడిగా పెట్టుబడులు

పత్తి సాగు నిజానికి జూదంలా మారింది. నిరుడు ఖరీఫ్‌లో దేశవ్యాప్తంగా 3.86 కోట్ల హెక్టార్లలో వరి సాగుచేస్తే 1.22 కోట్ల హెక్టార్లలో పత్తి వేశారు. వరి, పప్పు ధాన్యాల వంటి ఆహార పంటలకన్నా చాలా ఎక్కువ పెట్టుబడి వ్యయంతో పత్తి పంటను రైతులు సాగుచేస్తున్నారు. మార్కెట్ ధరలు ఏమాత్రం పతనమైనా ఒక్కో రైతు లక్షలాది రూపాయల అప్పుల్లో కూరుకుపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతు ఆత్మహత్యల్లో విదర్భ మొదలుకుని తెలుగు రాష్ట్రాల వరకూ పత్తి సాగుచేసినవారే అధికంగా ఉండటానికి, ఇందులో ఎదురయ్యే అధిక నష్టాలే కారణమని రైతుసంఘాల అధ్యయనాల్లో తేలింది. తెలంగాణలో క్వింటాలు వరి ధాన్యం పండించాలంటే రూ.2,433 ఖర్చవుతోంది. క్వింటాలు పత్తి పండాలంటే అదే రైతు ఈ సీజన్‌లో రూ.9,532 పెట్టుబడి పెట్టాల్సివస్తోంది. ఈ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకునే కొత్త మద్దతు ధర ప్రకటించాలని కేంద్రానికి తెలంగాణ వ్యవసాయశాఖ నివేదించింది. ప్రస్తుతం పత్తి మద్దతు ధర రూ.5,450 మాత్రమే. రైతులు విత్తుతున్న పత్తి విత్తనాలు మొలకెత్తి వచ్చే నవంబరులో పంట విపణికి వచ్చే సమయానికి సైతం మార్కెట్ ధర గరిష్ఠంగా రూ.5,800 వరకే ఉండవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని మార్కెట్ ఇంటెలిజెన్స్ విభాగం ముందస్తు అంచనాల్లో ప్రకటించింది. అంటే పంట సాగువ్యయంకన్నా తక్కువ ధర వస్తుంది. పైగా జూన్ ఆరంభంలోనే పత్తి విత్తడానికి అనుకూలం. ఈ నెల మొత్తం సరైన వర్షాలు లేక విత్తేందుకు వాతావరణం అనుకూలించలేదు. గతేడాది దేశంలో మూడోవంతు ప్రాంతంలో కరవు పరిస్థితుల వల్ల పత్తి దిగుబడి పడిపోయింది. తొలుత 3.73 కోట్ల బేళ్ల పత్తి దిగుబడి వస్తుందని 'భారత పత్తి సమాఖ్య (ఐసీఎఫ్)' అంచనా వేసింది. అందులో 60 లక్షల బేళ్ల వరకూ దిగుబడి తగ్గినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా గతేడాది 8.20 కోట్ల ఎకరాల్లో పత్తి సాగుచేయగా, 11.89 కోట్ల బేళ్ల పత్తి దిగుబడి వచ్చింది. గతేడాది పత్తి అధికంగా సాగుచేసే దేశాల్లో బ్రెజిల్, పాకిస్థాన్ తప్ప మిగతా అన్ని దేశాల్లో దిగుబడి తగ్గింది. ఇండియాలోనే అత్యధికంగా 12.7 శాతం దిగుబడి తగ్గడం వల్ల గతేడాది ఎక్కువ మంది రైతులకు మద్దతు ధర లభించింది. అదే ఊపు ఈ ఏడాదీ కొనసాగుతుందనే ఆశాభావంతో ఇప్పుడు ఎక్కువ శాతం రైతులు ఈ పంట సాగుకు మొగ్గు చూపుతున్నారు. భారత దేశంలో 2017-18లో పత్తి దేశీయ వినియోగం 3.15 కోట్ల బేళ్లని 'జాతీయ పత్తి సలహా మండలి (క్యాబ్)' తెలిపింది. ప్రస్తుతం సాగు చేస్తున్న విస్తీర్ణంలోనే పత్తి పంట ఉత్పాదకత పెంచాలని కేంద్రం 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్కేవీవై)' పథకం కింద నిధులిస్తోంది.

పత్తి పంట రైతులకన్నా విత్తన సంస్థలకు కాసులు పూయించే కల్పవృక్షంలా మారింది. ఎకరా పత్తి సాగుకు రెండు ప్యాకెట్ల బీటీ పత్తి విత్తనాలు కావాలి. 450 గ్రాముల విత్తనాలుండే ఒక్కో ప్యాకెట్ ధర రూ.730గా కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత ఖరీఫ్‌లో 3.20 కోట్ల ఎకరాల్లో పత్తి నాటేందుకు అవసరమైన విత్తనాలు కొనేందుకు కంపెనీలకు రైతులు రూ.5,000 కోట్లకు పైగా చెల్లించాలి. దేశీయ విత్తన పరిశ్రమ మొత్తం వార్షిక టర్నోవర్‌లో అయిదోవంతు వాటా పత్తి విత్తనాలదే అంటే ఇదెంత ముఖ్యమైందో అర్థం చేసుకోవాలి. బహుళజాతి విత్తన సంస్థలు ఈ వ్యాపారాన్ని సొమ్ము చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. దేశంలో అక్రమంగా జీఎం విత్తనాలను సాగుచేయించడం వెనకా రైతులను, దేశ ఆదాయాన్ని కొల్లగొట్టే కుట్రలున్నాయి. 2005 నుంచి 2013 దాకా హెచ్‌టీ పత్తి విత్తనాలు క్షేత్రస్థాయి ప్రయోగాలకు అనుమతించారు. వాటి వాణిజ్య అమ్మకాలకు దరఖాస్తు చేసిన బహుళజాతి సంస్థ కేంద్రం అనుమతి రాకముందే దరఖాస్తును వెనక్కి తీసేసుకుంది. ఈ తతంగం ముగిసిన మూడేళ్ల తరవాత ఇవే హెచ్‌టీ విత్తనాలను విచ్చలవిడిగా దేశంలో రైతులకు అమ్ముతున్నారు. అమ్ముతున్న కంపెనీలేవి, అవెలా దేశంలోకి వచ్చాయనేది తేల్చేందుకు సీబీఐతో విచారణ చేయించాలని మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినా ఇంతవరకూ స్పందన లేదు. మహారాష్ట్రలో హెచ్‌టీ పత్తి విత్తనాలు సాగుచేశారని రైతులపై కేసులు పెట్టారు. ఏపీలో 13 కంపెనీల లైసెన్సులూ రద్దుచేశారు. అయినా ఈ సీజన్‌లోనూ హరియాణా, గుజరాత్‌ల నుంచి మహారాష్ట్ర, తెలుగు రాష్ట్రాల వరకూ ఈ అక్రమ విత్తనాల అమ్మకాలు, సాగు విపరీతంగా పెరుగుతున్నాయి. తెలంగాణ వ్యవసాయశాఖ గత నెలరోజుల్లో జరిపిన దాడుల్లో పట్టుబడిన విత్తనాల్లో హెచ్‌టీ పత్తి ఉన్నట్లు ప్రయోగశాలల పరీక్షల్లో నిర్ధారించారు. రైతులు వీటిని కొంటున్నందున ఎలాగైనా ఇక భారత ప్రభుత్వం దిగివచ్చి, అమ్మకాలకు అధికారిక ముద్ర వేస్తుందనే ఉద్దేశంతో విత్తన కంపెనీలు ఈ అక్రమ అమ్మకాల వ్యూహంతో క్రమంగా ఉచ్చు బిగిస్తున్నాయి. హెచ్‌టీ పత్తి విత్తనాలకు అనుమతి ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తూ రైతులతో కంపెనీలు మహారాష్ట్రలో ధర్నాలు చేయించాయి. ఇదంతా కంపెనీల ఎత్తుగడేనని రైతుసంఘాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. జీఎం, హెచ్‌టీ విత్తనాలు నిజంగా రైతులకు, పర్యావరణానికి మేలు చేసేవే అయితే శాస్త్ర, సాంకేతికంగా అత్యంత అభివృద్ధి చెందిన ఐరోపా దేశాలు వాటిని ఎందుకు అనుమతించడం లేదన్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక బహుళజాతి కంపెనీలు నీళ్లు నములుతున్నాయి.

### గిట్టుబాటు ధర ప్రశ్నార్థకం

పత్తి సాగు విషయంలో రైతులను వ్యవసాయశాఖలు చైతన్యపరచాలి. దేశీయ సంకరజాతి విత్తనాలు సాగు చేసినా మంచి దిగుబడి వస్తుందనే అంశంపై పెద్దగా ప్రచారం లేదు. ఉదాహరణకు 2006-07లో జాతీయ స్థాయిలో సగటున 208 కిలోల పత్తి పంట పండితే, 2018-19లో 200 కిలోలే వచ్చిందని 'భారత పత్తి సంస్థ (సీసీఐ)' తాజా నివేదికలో స్పష్టీకరించింది. అంటే గత 13 ఏళ్లలో పంట ఉత్పాదకత ఎకరానికి ఎనిమిది కిలోలకు తగ్గిపోయింది. ప్రపంచంలో పత్తి ఉత్పాదకతలో భారత్ 35వ ర్యాంకులో ఉంది. పక్కనున్న చైనాలో ఎకరానికి గతేడాది 708 కిలోలు పత్తి పండితే మనదేశంలో 200 కిలోలు దాటలేదు. ఈక్వెడార్, సూడాన్ లాంటి అత్యంత పేద దేశాల్లో సైతం మనకన్నా చాలా ఎక్కువ ఉత్పాదకత వచ్చినట్లు అమెరికా వెల్లడించిన తాజా నివేదిక తేల్చింది. 2015-16లో వర్షాలులేక పత్తి ఎకరానికి 183 కిలోలే పండింది. ఈ పంటను రైతులు అధికంగా వర్షాధార భూముల్లోనే సాగుచేస్తున్నారు. వర్షాలు లేని ప్రాంతాల్లో ఎకరానికి కనీసం రెండు క్వింటాళ్లు కూడా పండటం లేదని సీసీఐ లెక్కలే చెబుతున్నాయి. ఎకరానికి కనీసం రూ.20 వేలకు తగ్గకుండా పెట్టుబడి పెట్టకపోతే పత్తి సాగు అసాధ్యం. లెక్కలింత కఠోర సత్యాలు ఆవిష్కరిస్తున్నా, ఇతర పంటలవైపు రైతులు మళ్లడం లేదు. పత్తి పండటానికి అనుకూలంగా లేని భూముల్లో ఎక్కువగా సాగుచేస్తున్నారు. ఏ రకం భూమి ఏ పంట సాగుకు అనుకూలమో ముందే పరిశీలించి అవే అక్కడ సాగుచేసేలా 'పంటల కాలనీలు' ఏర్పాటుచేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలనూ ఆదేశించింది. అభివృద్ధి చెందిన దేశాల్లో పంటల కాలనీలతోనే అధిక దిగుబడి సాధిస్తున్నారు. అనుమతి లేని హెచ్‌టీ, జీఎం విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థల నుంచి సంకరజాతి విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలి. పత్తి పంట వేసే రైతుకు గిట్టుబాటు ధర వస్తుందనే భరోసా ప్రభుత్వం ఇవ్వాలి. ప్రపంచ మార్కెట్ అంచనాలు, దిగుబడులపై పక్కా శాస్త్రీయ సమాచారంతో రైతులను అప్రమత్తం చేయకుండా అలాగే వదిలేస్తే, తీరా పంట మార్కెట్‌కు వచ్చినప్పుడు ధరల్లేక రైతులు నష్టపోవడం ఖాయం!

**దేశంలో పత్తి సాగు విస్తీర్ణం, సగటు ఉత్పాదకత తీరు**

| సంవత్సరం | సాగు (లక్షల హెక్టార్లు) | పంట (హెక్టారుకు కిలోల్లో) |
|---|---|---|
| 1947-48 | 44.24 | 132 |
| 1950-51 | 58.82 | 99 |
| 1960-61 | 76.10 | 134 |
| 1970-71 | 76.05 | 127 |
| 1980-81 | 78.23 | 169 |
| 1990-91 | 74.39 | 267 |
| 2000-01 | 85.76 | 278 |
| 2010-11 | 111.42 | 517 |
| 2018-19 | 122.38 | 502 |

**ప్రపంచంలో పత్తి ఉత్పాదకత తీరు**

| దేశం | హెక్టారుకు కిలోల్లో | ఉత్పాదకతలో ర్యాంకు |
|---|---|---|
| చైనా | 1,751 | 1 |
| బ్రెజిల్ | 1,686 | 2 |
| టర్కీ | 1,653 | 3 |
| ఇజ్రాయెల్ | 1,633 | 4 |
| ఆస్ట్రేలియా | 1,597 | 5 |
| మెక్సికో | 1,588 | 6 |
| కిర్గిజిస్థాన్ | 1,331 | 7 |
| వెనెజువెలా | 1,234 | 8 |
| గ్రీస్ | 1,231 | 9 |
| సిరియా | 1,219 | 10 |
| భారత్ | 502 | 35 |

– మంగమూరి శ్రీనివాస్

# సంస్కరణలకు చోటేది?

సార్వత్రిక ఎన్నికల్లో గణనీయమైన మెజారిటీ సాధించి మలిదఫా అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం సమర్పించే మొట్టమొదటి బడ్జెట్ సొంతం సంస్కరణలతో కళకళలాడుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. కార్పొరేట్ పన్నులకు భారీగా కోతపెట్టడం, పన్నుల వ్యవస్థలో సమూల మార్పులకు చోటుపెట్టడం, భూసంస్కరణలకు లాకులెత్తడం వంటి చర్యలేవీ కేంద్ర బడ్జెట్లో కనిపించలేదు. కార్మిక చట్టాలను నాలుగు భాగాల కింద వర్గీకరించడాన్ని మినహాయిస్తే- బడ్జెట్ సమర్పణలో ఎప్పటిలాగే కేంద్ర ప్రభుత్వం క్రమానుగత మార్పుల విధానానికి కట్టుబడి వ్యవహరించిందనే చెప్పవచ్చు. నాలుగు నెలల క్రితం ఎన్నికలకు ముందు సమర్పించిన అనామతు పద్దులో ఆదాయ పన్ను విషయంలో మధ్యతరగతి జీవులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఈసారి బడ్జెట్లో మాత్రం పెట్రోలు, డీజిల్ ధరల రూపంలో సగటుజీవులపై కేంద్ర ప్రభుత్వం అదనపు భారం మోపింది. ముఖ్యంగా డీజిల్ ధరలు పెరిగితే ఆ ప్రభావం అన్ని వస్తు సేవలపైనా పడుతుంది. మరోవంక వర్షాభావ పరిస్థితులు కలవరపెడుతున్నాయి. దీనివల్ల వ్యవసాయ దిగుబడులు తగ్గి, సేద్య ఉత్పత్తుల ధరలు పెరిగితే సమస్యలు మరింత ముమ్మరిస్తాయి. బంగారంపై రెండున్నర శాతం దిగుమతి సుంకం పెంచడం సగటు జీవిని ఏదోస్థాయిలో నిరాశపరచింది. మరోవంక 2020 మార్చి వరకు తీసుకునే గృహరుణాలపై వడ్డీల తగ్గింపు ద్వారా మధ్యతరగతి జీవులకు పరిమితంగానైనా ఊరట లభించిందని చెప్పవచ్చు.

పన్ను రిటర్నుల దాఖలు విషయంలో పాన్ స్థానే 'ఆధార్'నూ అనుమతించడం లక్షల సంఖ్యలోని వేతన జీవులకు సంతోషం కలిగించిన పరిణామం. పన్ను వివరాల తనిఖీ వ్యవహారాన్ని పూర్తిగా డిజిటలీకరించే దిశగా ఈ బడ్జెట్లో అడుగులు పడ్డాయి. 'ఓటాన్ అకౌంట్' పద్దులో విత్త లోటును జీడీపీలో 3.4శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించుకోగా- ప్రస్తుత బడ్జెట్లో ఆ లక్ష్యాన్ని నిర్మలా సీతారామన్ 3.3శాతానికి కుదించడం హర్షించదగిన విషయమే. పన్ను ఆదాయం పెరగని పక్షంలో విత్తలోటు లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమయ్యే పనికాదు. మరోవంక అందుకోసం వ్యయనియంత్రణపైనా ప్రభుత్వం గట్టిగా దృష్టి సారించాల్సి ఉంటుంది. రోడ్లు, జాతీయ రహదారుల నిర్మాణానికి కేటాయింపులు కొంతమేర తగ్గినప్పటికీ- పెట్రోలు, డీజిల్‌లపై లీటరుకు ఒక రూపాయి సుంకం పెంచడం ద్వారా రహదారి రంగంపై ఆ మేరకు పడే లోటును పూరించే ప్రయత్నాలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో సాగుతున్న తరుణమిది. అమెరికా, చైనాల వాణిజ్య యుద్ధం ప్రమాద సంకేతాలను పంపిస్తున్నాయి. ఎంతకూ తెగని 'బ్రెగ్జిట్' వ్యవహారం ఐరోపా ఆర్థికాన్ని డోలాయమానంలో ఉంచింది. పశ్చిమాసియాపై యుద్ధమేఘాలు ముసురుకుంటున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు- మనం స్వావలంబనపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలి. దేశీయ ఉత్పత్తి రంగానికి సానపట్టి, వృద్ధికి చురుకుపుట్టిస్తే- ఎగుమతులు కొత్తపుంతలు తొక్కుతాయి. ఇనుమడిస్తున్న పెట్టుబడి వ్యయాలు, విస్తరిస్తున్న అస్థిరత కారణంగా పెట్టుబడిదారులు పెద్దయెత్తున చైనాను వదిలి సురక్షిత మార్కెట్లకు తరలిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రపంచస్థాయి 'బ్రాండ్'లను భారత్ బాటపట్టించేందుకు ఈ బడ్జెట్లో కొంతమేరకు రాయితీలను ప్రకటించారు. మౌలిక సౌకర్యాలను భారీగా విస్తరించడంతో పాటు విదేశీ పెట్టుబడిదారులకు అనువైన వాతావరణాన్ని కల్పించకుండా- ఏవో చిన్నపాటి రాయితీలను ప్రకటించినంత మాత్రాన దేశంలోకి పెట్టుబడులు ప్రవహిస్తాయనుకోవడం పొరపాటు. బహుళజాతి వాణిజ్య కంపెనీల (ఎమ్ఎన్‌సీల)కు అనుకూల వాతావరణం కల్పించే విషయంలో చైనా ప్రభుత్వం అద్భుతమైన విధానాలను రూపొందించి, అమలుపరుస్తోంది. 'బీజింగ్' అనుభవాలనుంచి పాఠాలు నేర్చుకొని విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడంలో భారత్ సైతం కొత్త పుంతలు తొక్కాలి.

కార్పొరేట్ కంపెనీల్లో పబ్లిక్ షేర్ హోల్డింగ్ పరిమితిని 25శాతం నుంచి 35శాతానికి పెంచడం దేశంలోని అన్ని రంగాలకు చెందిన సుమారు వెయ్యి కంపెనీలను ప్రభావితం చేసే నిర్ణయం. దీంతో ఇకమీదట అన్ని లిస్టెడ్ కంపెనీలూ కనీసం 35 శాతం షేర్లను ఔత్సాహికుల కోసం అందుబాటులో ఉంచాలి. దీనివల్ల ఆయా కంపెనీల్లో 'ప్రమోటర్ల' వాటా తగ్గిపోతుంది. దేశంలోని అనేక కార్పొరేట్లకు నిరాశ కలిగించే పరిణామమిది. పాతిక శాతం కనిష్ఠ కార్పొరేట్ పన్ను పరిధిలోకి 400 కోట్ల రూపాయల వార్షిక టర్నోవరు కలిగిన కంపెనీలను చేర్చడం హర్షించదగిన నిర్ణయమనే చెప్పాలి. దీంతో గతంలో ఉన్న 30శాతం పన్ను చెల్లింపు పరిధిలోకి కేవలం 0.7శాతం కంపెనీలు మాత్రమే వస్తాయి. శిలాజ ఇంధన వినియోగాన్ని తగ్గించడంకోసం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ప్రోత్సాహకాలు అందించడం ఆహ్వానించదగిన చర్య. 2022నాటికి దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం చెప్పుకోదగ్గ ప్రయత్నాలే చేస్తోంది. మరోవంక ప్రభుత్వ రంగ సంస్థలనుంచి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఉపసంహరించుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యమూ అసాధ్యం కాదనే అనిపిస్తోంది. మొత్తంగా ఆర్థిక సంస్కరణల కోణంలో చూస్తే ఇవన్నీ చిన్నపాటి ముందడుగులు గానే కనిపిస్తాయి. ఈ వేగంతో ముందుకువెళ్తే 2022నాటికి అయిదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమయ్యే పనికాదు!



నిరాశపరచిన కేంద్రబడ్జెట్

– వీరేంద్రకపూర్

## ఈనాడు లేఖలు

### ప్రైవేటు బడుల్లో వ్యాపార ధోరణులు

నాణ్యమైన విద్యాబోధన అందుతుందనే ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. రానురానూ ఈ పాఠశాలల్లో పెరుగుతున్న వ్యాపార ధోరణులు సామాన్యులకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ స్కూళ్లు అధిక రుసుములను వసూలు చేయడమే కాకుండా, ఎన్నోరకాలుగా దోపిడీకి పాల్పడుతున్నాయి. ప్రభుత్వం ముద్రిస్తున్న పాఠ్యపుస్తకాలతోపాటు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, స్టేషనరీ, ఏకరూప దుస్తులు అన్నీ ఈ పాఠశాలలే అధిక ధరలకు విక్రయిస్తున్నాయి. ఇందులో ఎక్కువభాగం విద్యార్థులకు అంతగా అవసరం లేనివే ఉంటున్నాయి. ఇవన్నీ తమ దగ్గర మాత్రమే కొనాలంటూ ఆంక్షలు విధిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో ఈ పెడ ధోరణుల గురించి తెలిసినా, విద్యాశాఖాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం బాధాకరం.

- మేడిపల్లి వెంకటేశం, హైదరాబాద్

### అటవీ అధికారులపై దాడులు హేయం

ఇటీవల కుమురం భీం జిల్లాలోని సార్సాలలో మహిళా అధికారిపై జరిగిన దాడిని మరవకముందే భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో మరో ఘటన చోటు చేసుకుంది. కారణాలేవైనా ప్రజలకు సేవ చేసేందుకు విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై దాడి అమానుషం. కుమురం భీం జిల్లాలో సాక్షాత్తూ ఓ ఎమ్మెల్యే సోదరుడే ఓ మహిళా అధికారిపై దాడికి తెగబడ్డాడు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తున్న అధికారులపై మూకుమ్మడి దాడి జరగడం అంతటా సంచలనం సృష్టించింది. అటవీ సిబ్బంది సంఖ్యను పెంచి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, జయశంకర్ భూపాలపల్లిజిల్లా

## జీవిత పరమార్థం

అనుక్షణం 'లోకాస్సమస్తా సుఖినోభవంతు' అన్న భావనతో, సమాజం పట్ల పారదర్శకంగా ఉంటూ, మంచిని అభిలషిస్తూ, మంచి చేస్తూండేవాళ్లు అవతారపురుషులు కాదు. వాళ్లు ప్రత్యేకంగా జన్మించలేదు.

అందరిలానే తొమ్మిది నెలలు అమ్మ గర్భంలో ఉండి జన్మనెత్తుతారు మనుషులు. బాల్యం మొదలు అన్ని దశలనూ ఉత్తమ గుణాలను అలవరచుకుంటూ దాటి, సంస్కారవంతులై జగతికి ఆదర్శప్రాయంగా నిలిచారు.

జల్లెడ పట్టి ఘన పదార్థాల్లోని ఉత్తమత్వాన్ని పొందితే, వడగట్టి ద్రవ పదార్థాల్లోని స్వచ్ఛతను పొందుతాం. ఆరోగ్యకరమైన జీవన విధానంలో ఈ రెండూ చాలా కీలకం. అలాగే మనిషికి సంబంధించిన పంచేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు ప్రపంచంలోని మాయకు ఆకర్షితమై మనసును పెడదారి పట్టిస్తుంటాయి. బుద్ధిని మొద్దుబారుస్తాయి. అరిషడ్వర్గాల వలలో మనిషి సులువుగా పడటానికి ఇదే అదను. తప్పతాగిన మనిషి తన మీద అదుపు కోల్పోయి ఎలా విశృంఖలంగా ప్రవర్తిస్తాడో, అరిషడ్వర్గాల ప్రభావానికి లోనైన వ్యక్తీ అంతే! మహాత్మాగాంధీ చెడు కనవద్దు, అనవద్దు, వినవద్దు అన్నారు. మానవ జీవనానికి మేలుచేసే తారకమంత్రమది. అందుకే ఆయన మహాత్ముడయ్యాడు. ఈ మూడు మాటలూ పెదాలతో ఉచ్చరించి వదిలేసేవి కావు. మనసుకు పట్టించాల్సినవి. ఎంత గట్టిగా మనసుకు పట్టుకుంటే, మాయామేయ జగత్తు ప్రభావాన్నుంచి అంత దూరంగా ఉంటాం. బయటి ప్రపంచం నుంచి విషయ సంగ్రహణం జరిగేటప్పుడు మంచి మాత్రమే గ్రహించేలా మనసుకు గట్టి తర్ఫీదును ఇవ్వాలి. ఇది అంత సులువైన విషయం కాదు. చాలాకాలం పడుతుంది. సంస్కరించుకోవడం ప్రధాన ఉద్దేశం కాబట్టి తప్పదు. మనకు చెడు అంటే 'ఇదీ' అని తెలియదా? తెలుసు! అయినా ఉదాసీనంగా అందులో పాత్రధారులం అవుతాం. చిన్నప్పట్నుంచీ సత్యహరిశ్చంద్రుడి గురించి వింటున్నాం. సత్యసంధత మనిషి వ్యక్తిత్వాన్ని గుబాళింపజేసేదని తెలుసు. అయినా ఎందరో అబద్ధాలకు అలవాటుపడిపోతుంటారు. అలవోకగా మనసులో అబద్ధం రూపొంది అప్రయత్నంగా మాటల రూపంలో పెదాలను దాటి బయటకు వెలువడే స్థితికి చేరుకుంటారు. నిత్యం ప్రాపంచిక కల్మష భావాల్లో మునిగి తేలుతూ, వాటికి అనుగుణంగా మారిపోతున్నాం. మన మనసులో మంచి చెడు విడదీయలేనంతగా కలిసిపోతున్నాయి.



అంతర్యామి

ముళ్లతో, రాళ్ల రప్పలతో ఉండే అడ్డదారికన్నా ప్రయాణం సునాయాసంగా సాగిపోయే మంచి దారిని ఎంచుకుంటాం. అది మన నిత్య జీవన విధానం కావాలి.

ఒక అబద్ధం కొన్ని జీవితాలకు చేటు చేస్తుంది. ఒక చెడు కొన్ని జీవితాలను కబళించేస్తుంది. ఈ ఎరుక కలిగి ఉన్న వ్యక్తి మహానుభావుడు అవుతాడు తప్ప సామాన్య వ్యక్తి కాబోడు. చేతులెత్తి మొక్కాలనిపించేది ఆ వ్యక్తిత్వానికే. శ్రీరాముడు ఇప్పటికీ జనాల మనసుల్లో కొలువై నిత్య నీరాజనాలు అందుకుంటున్నాడంటే ఆయన ప్రవర్తనే కారణం.

లోకంలో ఎన్నో చెట్లు ఉన్నాయి. సువాసనలు వెదజల్లుతూ దైవ పూజలో వినియోగించే గంధపు చెట్టు విలువ మనకు తెలుసు. పూలల్లో ఎన్నో రకాలున్నాయి. రంగులతో, సౌగంధికంగా స్వామి సేవకు నోచుకునే పువ్వులూ తెలుసు. మనుషులెందరో ఉన్నారు, అందులో స్వభావరీత్యా పుణ్యపురుషులు కొందరుంటారు. వారి సాంగత్యం భగవత్ కృపతో సమానం. వారి సన్నిధిలో ఏ చీకూచింతా ఉండదు. అందరం అలా ఉండే రోజున ఈ భూమి స్వర్గసీమ. ముక్తి, మోక్షం అనేవి అందనంత దూరంలో కాకుండా, మనసుకు అందేంత చేరువలో ఉంటాయి. ఈ భూమ్మీద విలువలతో కూడిన ఉత్తమ జీవన విధానమే మనిషి జీవిత పరమార్థం!

– ప్రతాప వెంకట సుబ్బారాయుడు




చందమామ మీద పరిస్థితులేమిటో మనకంతగా తెలియదు. అసలు మన చంద్రయాన్‌-2ను పైకి పంపుతున్నదే అక్కడి పరిస్థితులెలా ఉన్నాయో తెలుసుకునేందుకు. కానీ మనం పంపే యంత్ర పరికరాలు మాత్రం అక్కడి వాతావరణాన్ని తట్టుకుని.. సమర్థంగా పని చెయ్యాలి! ఇదే మన ఇస్రో శాస్త్రవేత్తల ముందున్న పెద్ద సవాల్‌! అందుకే చంద్రుడి మీదకు పంపుతున్న ల్యాండర్‌, రోవర్లను బోలెడన్ని క్లిష్టమైన పరీక్షలకు గురిచేశారు. చంద్రుడి మీది పరిస్థితులను భూమ్మీదే కృత్రిమంగా సృష్టించి.. అక్కడ మన యంత్రాలకు ఎదురయ్యే సవాళ్లేమిటి? వాటిని అధిగమించేందుకు చంద్రయాన్‌ను ఎలా సన్నద్ధం చెయ్యాలన్నది లోతుగా పరిశీలించారు.




# పరీక్షల మీద పరీక్ష!
# రాటుదేలిన చంద్రయాన్‌-2

అంతరిక్ష యాత్రల్లో.. గమ్యం చేరగానే నిదానంగా, క్షేమంగా దిగటమన్నది పెద్ద సవాల్‌. అందుకే చంద్రయాన్‌-2ను నెమ్మదిగా జాబిల్లి మీద దించటమెలాగన్న దానిపై ఇస్రో చాలాకాలం పాటు భారీఎత్తున కసరత్తులు చేసింది. ముఖ్యంగా ల్యాండింగ్‌ ప్రక్రియపై పట్టుకోసం.. జాబిల్లి మీద నెలకొన్న ప్రత్యేక పరిస్థితులన్నింటినీ భూమ్మీదే సృష్టించి.. ఆర్బిటర్‌, ల్యాండర్‌, రోవర్‌పై విస్తృతంగా పరీక్షలు నిర్వహించింది. చిత్రవిచిత్రంగా సాగిన ఈ పరీక్షల్లో కొన్ని గమ్మత్తుగా కూడా ఉన్నాయి.



## జాబిల్లి ధూళి

జాబిల్లి ఉపరితలమంతా ధూళి మయం! ఆ ధూళి ఎంత సన్నగా ఉంటుందంటే అది మనం పంపే పరికరాల్లోకి చేరిపోయి.. వాటిని పాడుచేసేస్తుంది. మరి ఆ ధూళిలో చిక్కుకోకుండా మన రోవర్‌ నడుస్తుందా? లేదా? అన్నది పరీక్షించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు కొన్ని రకాల శిలలను మెత్తగా పిండి చేసి.. అచ్చం చంద్రుడి మీద ఉన్నట్టే కృత్రిమ ధూళిని సిద్ధం చేశారు. ముదురు ఊదా రంగులో ఉండే ధూళి మీద రోవర్‌ను ప్రయోగాత్మకంగా నడుపుతూ.. దాన్ని మరింత సమర్థంగా తీర్చిదిద్దారు.



## బరువు బాధ

భూమితో పోలిస్తే చంద్రుడిపై గురుత్వాకర్షణ శక్తి చాలా తక్కువ. ఇంకా చెప్పాలంటే ఇక్కడి ఆరు కేజీలు అక్కడకు వెళ్లే సరికి ఒక్క కేజీనే తూగుతుంది. అందుకే మనం పంపే రోవర్‌.. అక్కడికి వెళ్లే సరికి తేలికైపోయి తిరుగుతుందో లేదో..? అసలు పని చేస్తుందో లేదో? చేసినా ఎలా చేస్తుందో! దీన్ని పరీక్షించేందుకే రోవర్‌కు ఒక భారీ బెలూన్‌ను కట్టారు. అది రోవర్‌ బరువును కొంతమేర పైకి లాగేసింది. ఆ పరిస్థితిలో అదెలా నడుస్తోందో సంతృప్తికరంగా పరీక్షించారు.

## సొంతంగా కీలక నిర్ణయాలు

ల్యాండర్‌, రోవర్లు చంద్రుడి మీద ఏ ప్రాంతంలో దిగాలో మనం నిర్ణయించగలంగానీ.. సరిగ్గా అక్కడ దిగొచ్చా? అక్కడేమైనా అడ్డంకులు, రాళ్లురప్పలున్నాయా? అవసరమైతే కొంత పక్కకు జరగాలా? అన్న నిర్ణయం అదే తీసుకోవాలి. అందుకోసం వీటిలో వందలాది సెన్సర్లను అమర్చారు. అవి చంద్రుడికి ఎంత ఎత్తులో, ఎంత వేగంతో ఉన్నది లెక్కిస్తుంటాయి. ఇవెలా పని చేస్తున్నాయో పరీక్షించేందుకు బెంగళూరుకు 400 కి.మీ. దూరంలోని చల్లకెరెలో పూర్తిగా చంద్రుడి ఉపరితలాన్ని పోలిన పది బిలాలను కృత్రిమంగా రూపొందించి.. రెండు చిన్న విమానాలకు సెన్సర్లు అమర్చి.. వాటిని బిలాల మీద విహారం చేయించారు. ఆ ఉపరితలం మీద ఓ కిలోమీటరు ఎత్తులో ఉండి కూడా అవి బిలాలు, రాళ్లను గుర్తించాయి.



## నిదానంగా దింపటం

చంద్రుడి మీద గురుత్వాకర్షణ తక్కువ, గాలి దాదాపు శూన్యం. అందుకని ఒకప్పుడు అక్కడ వ్యోమనౌకను నిదానంగా దింపటం సాధ్యమయ్యేదే కాదు. అవి వేగంగా దూసుకెళ్లి ఢీకొట్టి ముక్కలైపోయేవి. అందుకని పరికరాలను బెలూన్‌ లాంటి ఓ కాప్స్యూల్లో పెట్టి.. కిందపడేలా చేసేవాళ్లు. అది పడుతూ లేస్తూ కొంతదూరం వెళ్లి ఆగేది. కానీ ఈ క్రమంలో పరికరాలు పాడై.. చంద్రుడిపై దాదాపు సగం ల్యాండర్లు విఫలమైపోయాయి. అందుకని చంద్రయాన్‌-2 కోసం వ్యతిరేక దిశలో మండే ప్రత్యేక చిన్నచిన్న రాకెట్లను (థ్రాటిల్‌ ఏబుల్‌ ఇంజిన్లు) రూపొందించారు. వీటిని తమిళనాడు మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్‌ కేంద్రంలో ప్రత్యేకంగా పరీక్షించారు. 100 మీటర్ల ఎత్తైన క్రేన్‌ ఏర్పాటు చేసి, దానికి ల్యాండర్‌ నమూనా తగిలించి.. మెల్లగా కిందికి దించుతూ ఈ ఇంజిన్లను మండించి చూశారు. దీంతో చంద్రుడి వాతావరణంలో ఇవెలా పని చేస్తాయో తెలిసింది. అవసరమైతే ల్యాండర్‌ నిలువుగా, అడ్డంగా కూడా కదిలించేలా ఇంజిన్లను సిద్ధం చేశారు. దీంతో చివరి నిమిషంలో చంద్రుడి మీద ఏదైనా అడ్డు తగిలినా దాన్ని తప్పించుకునే వీలుంటుంది.



- చంద్రుడిపై సాఫ్ట్‌ ల్యాండింగ్‌ కోసం 47 ప్రయత్నాలు జరగ్గా అందులో 27 విఫలమయ్యాయి.

## పరీక్షలు నేర్పిన పాఠాలు!

*ఈ పరీక్షలతో ఇస్రో శాస్త్రవేత్తలకు అనేక కొత్త విషయాలు బోధపడ్డాయి. కొత్తకొత్త సవాళ్లూ తెలిసొచ్చాయి. ఉదాహరణకు ల్యాండర్‌ను దింపే పరీక్షలో దానిలో ప్రకంపనలు ఎక్కువైపోయాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని దాని డిజైనే మార్చేశారు. అలాగే దాని నాలుగు కాళ్లలో రెండింటికి పగుళ్లొచ్చాయి. వీటి ఆధారంగా కాళ్లనూ కొత్తగా తీర్చిదిద్దారు. ఇలాంటి దిద్దుబాట్ల ఫలితంగా దాని బరువు 600 కిలోల వరకూ పెరిగింది. దీంతో వాటిని మోసుకుపోయే రాకెట్‌నే మార్చేసి, పెద్దదాన్ని రంగం మీదికి తేవాల్సి వచ్చింది. అందుకే మొదట్లో అనుకున్నదానితో పోలిస్తే చంద్రయాన్‌-2ను పూర్తిగా మార్చివేశాం, ఒక రకంగా దీన్ని చంద్రయాన్‌-3 అనుకోవచ్చంటారు ఇస్రో ఛైర్మన్‌ కె.శివన్‌ సరదాగా!*

- ఈనాడు ప్రత్యేక విభాగం

## జాబిల్లి కబుర్లు



### కనిపించేది ఎప్పుడూ ఆ వైపే!

భూమ్మీంచి మనకు ఎప్పుడూ చంద్రుడికి సంబంధించిన ఒక వైపే కనబడుతుంది. చందమామ తన చుట్టూ తాను తిరగటానికి, భూమిని చుట్టి రావడానికి సరిగ్గా ఒకే సమయం (27.3 రోజులు) పట్టటమే ఇందుకు కారణం. మనకు ఎప్పుడూ కనిపించే భాగాన్ని 'నియర్‌ సైడ్‌', ఆవలి భాగాన్ని 'ఫార్‌ సైడ్‌' అంటారు.



### చందమామపై చదువుకోవచ్చు

చంద్రుడితో పోలిస్తే కాంతిని భూమే ఎక్కువగా పరావర్తనం చెందిస్తుంది. అందుకే చందమామపై కూర్చుని.. భూమి నుంచి వచ్చే వెలుగులో మనం హాయిగా పుస్తకాలు కూడా చదువుకోవచ్చు.

### ప్రభావం చాలా ఎక్కువ!



భూమి పరిమాణంలో చందమామ 27% ఉంటుంది. మాతృగ్రహంతో పోలిస్తే ఇంత పెద్ద సహజ ఉపగ్రహాలు సౌర కుటుంబంలో మరేవీ లేవు. అందుకే చంద్రుడి ప్రభావం భూమిపై చాలా ఎక్కువ!

## పోచారంతో కేరళ సభాపతి రామకృష్ణన్‌ భేటీ



కేరళ సభాపతికి జ్ఞాపికను అందజేస్తున్న పోచారం

ఈనాడు, హైదరాబాద్‌: తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేరళ సభాపతి శ్రీరామకృష్ణన్‌ మంగళవారం రాష్ట్ర శాసనసభలో సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో భేటీ అయ్యారు. శాసనసభాకార్యదర్శి నర్సింహాచార్యులు, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, హన్మంతు షిండే తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేరళ, తెలంగాణ శాసనసభ విశేషాలు, నిర్వహణ, ఇతర అంశాల గురించి ఇద్దరు సభాపతులు చర్చించినట్లు తెలిసింది. త్వరలో కేరళకు రావాలని ఈ సందర్భంగా రామకృష్ణన్‌.. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానించారు.

## అన్ని జిల్లాల్లో పింఛనర్ల కార్యాలయాలు

ఈనాడు, హైదరాబాద్‌: తెలంగాణలోని పింఛనర్లకు సేవలందించడానికి అన్ని జిల్లాల్లో ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర విశ్రాంత గెజిటెడ్‌ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.మోహన్‌నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన అధ్యక్షతన టీఆర్‌జీవోల రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛనర్లకు పీఆర్‌సీని అమలు చేయాలని, పింఛనర్ల వివరాల నమోదుకు కొత్త సాంకేతికతను ఉపయోగించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థంగా నిర్వహించాలని కోరారు. ఈ పథకానికి వాటా చెల్లించేందుకు తాము సిద్ధమేనని చెప్పారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి నరసరాజు, రవీందర్‌, ప్రభాకర్‌, ముత్యంరెడ్డి, బ్రహ్మచారి, నర్సయ్య, టీజీఓల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ట్రెజరీ శాఖ సంచాలకుడు రామచంద్రమూర్తి, జేడీ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య సేవలు మెరుగుపరచాలి: మంత్రి ఈటలకు విజ్ఞప్తి

నగదు రహిత వైద్య సేవల పథకం కింద తెలంగాణలోని ఆసుపత్రుల్లో పింఛనర్లకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల ఐకాస ఛైర్మన్‌ కె.లక్ష్మయ్య, ఇతర నేతలు జ్ఞానేశ్వర్‌, జయప్రకాశ్‌, మానయ్యలు వైద్యఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను కోరారు. మంగళవారం సచివాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. వెల్‌నెస్‌ కేంద్రాలు, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉద్యోగులు, పింఛనర్లకు సరైన సేవలు అందడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై త్వరలోనే విధాన నిర్ణయం తీసుకుంటామని ఈటల వారికి హామీ ఇచ్చారు.

## 332 కుటుంబాలకు ఆపద్బంధు పరిహారం

ఈనాడు, హైదరాబాద్‌: ప్రమాదాలు, విపత్తుల కారణంగా ప్రాణాలువిడిచిన 332 కేసులకు సంబంధించి మృతుల కుటుంబాలకు రూ.1.66 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున పరిహారం అందనుంది. ఈ మేరకు మంగళవారం విపత్తుల నిర్వహణ ప్రత్యేక కమిషనర్‌ రాజేశ్వర్‌ తివారీ జీవో విడుదల చేశారు.



సచివాలయంలో మంగళవారం సీఎస్‌ ఎస్‌కే జోషితో సమావేశమైన తెలంగాణ బీసీ కమిషన్‌ ఛైర్మన్‌ రాములు, సభ్యులు ఆంజనేయగౌడ్‌, కృష్ణమోహన్‌రావు, గౌరీశంకర్‌

## ప్రభుత్వ శాఖల నుంచి సత్వర సమాచారం

### సీఎస్‌ను కోరిన తెలంగాణ బీసీ కమిషన్‌ ఛైర్మన్‌

ఈనాడు, హైదరాబాద్‌: రాష్ట్రంలో బీసీలపై నిర్వహిస్తున్న అధ్యయనానికి అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ శాఖల నుంచి సత్వరమే అందించేలా ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ బీసీ కమిషన్‌ ఛైర్మన్‌ బీఎస్‌ రాములు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషిని కోరారు. రాములు, కమిషన్‌ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆంజనేయగౌడ్‌, జూలూరు గౌరీశంకర్‌ మంగళవారం సచివాలయంలో సీఎస్‌తో భేటీ అయ్యారు. బీసీల అధ్యయన అంశాలపై ఆయనతో చర్చించారు. సాధ్యమైనంత త్వరగా అధ్యయనం పూర్తి చేసి నివేదికను అందించేందుకు యత్నిస్తున్నామని ఈ సందర్భంగా రాములు తెలిపారు. కమిషన్‌ సూచనలకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తామని సీఎస్‌ చెప్పారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్‌ తెలుగులోకి అనువదించిన పుస్తకాలను రాములు సీఎస్‌కు అందజేశారు.

### నేటి నుంచి బీసీ కమిషన్‌ జిల్లాల పర్యటన

బీసీ జాబితాలో చేర్చాలని 18 కులాలు చేసిన వినతిపై అధ్యయనం కోసం బుధవారం నుంచి తెలంగాణ బీసీ కమిషన్‌ క్షేత్రస్థాయి పర్యటనలు జరపనుంది. బీసీ కమిషన్‌ ఛైర్మన్‌ రాములు బుధవారం నుంచి ఈ నెల 12 వరకు హైదరాబాద్‌, నిజామాబాద్‌ జిల్లాల్లో, సభ్యుడు కృష్ణమోహన్‌రావు 11, 12 తేదీల్లో జగిత్యాల, వరంగల్‌ గ్రామీణ, మహబూబాబాద్‌ జిల్లాల్లో, మరో సభ్యుడు ఆంజనేయగౌడ్‌ బుధ, గురు, శుక్రవారాల్లో మహబూబ్‌నగర్‌, జోగులాంబ గద్వాల, సిద్దిపేట, ఆదిలాబాద్‌ జిల్లాల్లో, ఇవే రోజుల్లో మరో సభ్యుడు జూలూరు గౌరీశంకర్‌ సంగారెడ్డి, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటిస్తారు.

# అమ్రాబాద్‌లో యురేనియం అన్వేషణ!

- అటవీ సలహా మండలి సూత్రప్రాయ ఆమోదం
- తుది అనుమతి వచ్చాకే ఆమోదం తెలుపుతామన్న తెలంగాణ అటవీశాఖ

ఈనాడు-హైదరాబాద్‌ : అమ్రాబాద్‌ టైగర్‌ రిజర్వు ప్రాంతంలో యురేనియం నిల్వలు ఉన్నాయా? పరిమాణం ఎంత, నాణ్యత ఎంతమేరకు ఉందన్నదానిపై సర్వే చేసేందుకు అటామిక్‌ మినరల్స్‌ డైరెక్టరేట్‌ (ఏఎండీ) సిద్ధమవుతోంది. అమ్రాబాద్‌ పెద్దపులుల అభయారణ్యంలో యురేనియం నిల్వల్ని అన్వేషించేందుకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ పరిధిలోని 'అటవీ సలహా మండలి' ఏఎండీకి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. మే 22న జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్న అటవీ సలహా మండలి.. పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని స్పష్టం చేసినట్లు అటవీశాఖ వర్గాల సమాచారం. అమ్రాబాద్‌లో యురేనియం అన్వేషణకు తెలంగాణ వన్యప్రాణి మండలి, కేంద్ర వన్యప్రాణి మండలి సైతం ఇప్పటికే ఆమోదం తెలిపాయి. నాగర్‌కర్నూల్‌, నల్గొండ జిల్లాల పరిధిలో ఉన్న అమ్రాబాద్‌ టైగర్‌ రిజర్వు ప్రాంతంలో యురేనియం నిక్షేపాలు పెద్దఎత్తున ఉన్నాయని, నాణ్యతతో కూడినవని అటామిక్‌ మినరల్స్‌ డైరెక్టరేట్‌ (ఏఎండీ) భావిస్తోంది. ఈ ప్రాంతం రక్షిత అటవీ ప్రాంతంలో ఉండటంతో సర్వే చేసేందుకు అనుమతి కోసం రెండేళ్ల కిందటే అటవీశాఖకు దరఖాస్తు చేసింది. నాగర్‌కర్నూల్‌ జిల్లా పరిధిలోని అమ్రాబాద్‌-ఉదిమల్ల, నల్గొండ జిల్లాలోని నారాయణపూర్‌ ప్రాంతాల్లో సర్వేతో పాటు భూమిలో డ్రిల్లింగ్‌ ద్వారా యురేనియం నిల్వల్ని కనుగొనేందుకు అనుమతి కోరింది. అటామిక్‌ మినరల్స్‌ డైరెక్టరేట్‌ (ఏఎండీ) ప్రతిపాదనల్లో పూర్తి వివరాలు లేకపోవడంతో.. అవసరమైన పత్రాలు, వివరాలతో నిర్ణీత నమూనాలో పంపాలని కేంద్ర అటవీశాఖ సూచించినట్లు సమాచారం. మరోవైపు అమ్రాబాద్‌ టైగర్‌ రిజర్వులో యురేనియం అన్వేషణకు అటామిక్‌ మినరల్స్‌ డైరెక్టరేట్‌కు అనుమతి ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్‌) ప్రశాంత్‌కుమార్‌ఝా 'ఈనాడు'తో పేర్కొన్నారు. అన్ని అనుమతులు పూర్తిస్థాయిలో వచ్చేవరకు టైగర్‌ రిజర్వులో యురేనియం అన్వేషణకు అనుమతి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. 'కేంద్ర అటవీ సలహా మండలి ఇచ్చింది సూత్రప్రాయ ఆమోదమే. యురేనియం కోసం ఎక్కడ సర్వేచేస్తారు.. ఎన్నిచోట్ల భూమిలో డ్రిల్లింగ్‌ చేస్తారు.. అన్న వివరాలను అటామిక్‌ మినరల్స్‌ డైరెక్టరేట్‌.. జిల్లా అటవీ అధికారికి ఇవ్వాలి. కొత్త ప్రతిపాదన వచ్చిన తర్వాత దానిపై జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తిరిగి పరిశీలిస్తాం" అని చెప్పారు.

## గ్రామీణ వైద్యులకు అదనపు ప్రోత్సాహకాలివ్వండి

### వైద్యశాఖ మంత్రికి ప్రభుత్వ వైద్యుల వినతి

ఈనాడు, హైదరాబాద్‌: గ్రామీణ, గిరిజన మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు అదనపు భత్యాలను ఇచ్చి పోత్సహించాలని ప్రభుత్వ వైద్యుల సంఘం (ప్రజారోగ్య సంచాలకుల విభాగం) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ లాలూప్రసాద్‌ రాఠోడ్‌ కోరారు. సచివాలయంలో మంగళవారం వైద్యఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు కలిశారు. పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో పనిచేస్తున్న వైద్యులకు నిర్ణీత కాల వ్యవధి ప్రకారం పదోన్నతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకూ అలాంటి విధానమేదీ అమలులో లేకపోవడంతో దీర్ఘకాలంగా ఒకే హోదాలో కొనసాగుతున్నారని లాలూప్రసాద్‌ తెలిపారు. నాలుగేళ్ల వైద్యసేవలు పూర్తిచేసుకున్న ప్రభుత్వ వైద్యులను 'డిజిగ్నేటెడ్‌ సివిల్‌ సర్జన్‌'గా పదోన్నతి కల్పించి ఆర్థిక ప్రయోజనాలను సమకూర్చాలని కోరారు. గ్రామీణంలో వైద్యాధికారులకు ప్రత్యేకంగా వాహన సౌకర్యం కల్పిస్తే మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లి మెరుగైన వైద్యసేవలందించడం వీలువుతుందని పేర్కొన్నారు. వైద్యవిధాన పరిషత్‌ పరిధిలో పనిచేస్తున్న వైద్యులకూ ఆరోగ్య కార్డులు, ఖజానా ద్వారా వేతనాల చెల్లింపులను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ వైద్యుల వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారికి కూడా వైద్యులు వినతిపత్రాన్ని అందజేశారు.

## బదిలీలు చేయాలని కేజీబీవీ సిబ్బంది ఆందోళన

ఈనాడు, హైదరాబాద్‌: కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ) పనిచేస్తున్న వారికి బదిలీలు చేపట్టాలని ఉద్యోగులు మంగళవారం పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. బదిలీలు కోరుకుంటున్న పలువురు తమ సమస్యను వివరించేందుకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ కార్యాలయానికి వచ్చారు. వారితో ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, యూటీఎఫ్‌ నేతలు రాములు, చావ రవి తదితరులు ఉన్నారు.

భారత ఆహార సంస్థ
ఫోన్‌ నెం: 040-23242074
ఫ్యాక్స్‌ నెం: 040-23235033
ఈమెయిల్‌: gmtg.fci@gov.in
ప్రాంతీయ కార్యాలయం, 3వ అంతస్తు, హెచ్‌ఏసీఏ భవన్‌, పబ్లిక్‌ గార్డెన్స్‌ రోడ్డు, హైదరాబాద్‌-500004
ఇ-టెండర్ల ఆహ్వాన ప్రకటన
భారత ఆహార సంస్థ, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్‌ నందు మ్యాన్‌పవర్‌ సర్వీసులను, అనగా డ్రైవర్లను ఏర్పాటు చేయుటకొరకు 2 బిడ్‌ సిస్టమ్‌ క్రింద ఆన్‌లైన్‌ టెండర్లను భారత ఆహార సంస్థ, తెలంగాణ ప్రాంతం కోరుతున్నది. వివరాలను https://eprocure.gov.in మరియు www.fci.gov.in నందు చూడవచ్చును. మరియు డౌన్‌లోడ్‌ చేసుకోవచ్చును.
మేనేజర్‌ (HK)

యూఏఈకి చెందిన భారతీయ వ్యాపారి లాలో శామ్యూల్‌ షార్జాలో శాశ్వత నివాస అనుమతి పొందిన తొలి విదేశీయుడయ్యారు.

APGVB ANDHRA PRADESH GRAMEENA VIKAS BANK
Head office :: Warangal
NOTICE INVITING TENDERS
Proposed Supply & installation of VRV/F AIR-CONDITIONERS at our Sangareddy Buildings, District Sangareddy, Telangana State. (Refer Tender Notice No.5, Dated: 09/07/2019).
We invite sealed Tenders for Supply & installation of VRV/F AIR-CONDITIONERS at Sangareddy for APGVB. For details, see tender documents placed in our Banks' website: www.apgvbank.in. The last date of submission of tender is 26/07/2019 at HO, Warangal.
General Manager (I)

# ఎంపీటీసీ సభ్యుడిని అపహరించిన మావోయిస్టులు

- దండకారణ్యంలో కలకలం



అపహరణకు గురైన నల్లూరి శ్రీనివాసరావు

చర్ల, న్యూస్‌టుడే: అధికార తెరాసకు చెందిన ఓ ఎంపీటీసీ సభ్యుడిని మావోయిస్టులు అపహరించిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బెస్తకొత్తూరులో సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు... సాయుధులైన మావోయిస్టులు సోమవారం రాత్రి పెదమిడిసిలేరు ఎంపీటీసీ సభ్యుడు(ఆగస్టు 5తో పదవీ కాలం ముగుస్తుంది) నల్లూరి శ్రీనివాసరావు స్వగ్రామం బెస్తకొత్తూరు వచ్చారు. ఈయన ఇల్లు గ్రామ శివారులో ఉంటుంది. శ్రీనివాసరావుతోపాటు ఆయన భార్య, కుమారుడు ఇంట్లో తలుపు తీసి నిద్రిస్తుండగా ముగ్గురు వ్యక్తులు కర్రలతో ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లోనివారు బయటకు వెళ్లకుండా తలుపునకు అడ్డంగా మంచాన్ని పెట్టారు. అనంతరం శ్రీనివాసరావును నిద్రలేపి లాక్కెళ్లే ప్రయత్నం చేశారు. ఇది గమనించిన అతని భార్య దుర్గ, కుమారుడు ప్రవీణ్‌కుమార్‌ వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈలోగా బయట నుంచి మరో ముగ్గురు సాయుధ మావోయిస్టులు ఇంట్లోకి ప్రవేశించి ప్రవీణ్‌కుమార్‌తో పాటు దుర్గపై దాడి చేశారు. శ్రీనివాసరావును తమతోపాటు అడవుల్లోకి తీసుకెళ్లారు. ఇంట్లో ఉన్న ఆయన ద్విచక్ర వాహనాన్ని సైతం మావోయిస్టులు తీసుకెళ్లారు. దాదాపు 15 మంది వరకు మిలీషియా సభ్యులు కర్రలు, గొడ్డళ్లతో వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మిలీషియా కమాండర్‌ జోగల్‌ అలియాస్‌ జోగయ్య ఆధ్వర్యంలో ఈ ఘటనకు పాల్పడ్డట్లు అనుమానిస్తున్నారు. కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న మావోయిస్టులు ఈ చర్యకు పాల్పడటంతో స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు మృతి



దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌ రాష్ట్రం సుకుమా జిల్లాలోని దబ్బకాంత అటవీ ప్రాంతంలో మంగళవారం సీఆర్పీఎఫ్‌ జవాన్లు-మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. సుకుమా జిల్లా ఎస్పీ శాలబొన్నా కథనం ప్రకారం... దబ్బకాంత దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టు నాయకులు సమావేశం నిర్వహిస్తున్నట్లు పోలీస్‌ అధికారులకు పక్కా సమాచారం అందింది. ఆ ప్రాంతం వైపు సీఆర్పీఎఫ్‌ జవాన్లు గాలింపు చర్యలు చేపట్టడంతో మావోయిస్టులు తారసపడ్డారు. ఈ సమయంలో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు కాల్పులు జరగడంతో ఓ మహిళా మావోయిస్టు తుపాకీ తూటాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి మరికొంతమంది మావోయిస్టులు తప్పించుకొని పారిపోయారు. సంఘటనా స్థలంలో మావోయిస్టులకు చెందిన ఇన్సాస్‌ రైఫిల్‌, కిట్‌ బ్యాగులు, బుల్లెట్లు, దుస్తులు, వంట సామగ్రి, విప్లవ సాహిత్యం పోలీసులకు లభించింది. మృతి చెందిన మహిళా మావోయిస్టుపై రూ.8 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లాకో వృద్ధాశ్రమం: మంత్రి కొప్పుల ఈశ్వర్‌

ఈనాడు డిజిటల్‌, హైదరాబాద్‌: జిల్లాకో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం మంత్రి వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అందరూ ఉండి అనాథలుగా మిగిలిపోతున్న వృద్ధులకు ప్రభుత్వమే తోడుగా నిలవాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్‌ ఆశయమన్నారు. సేవాసంస్థల వృద్ధాశ్రమాలు లేని జిల్లాల్లో కొత్త వాటి ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో డే కేర్‌ సెంటర్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించి, సమగ్ర నివేదిక అందజేయాలని కోరారు. వికలాంగుల వసతి గృహాల్లో సదుపాయాలను మెరుగుపరచాలని, ప్రస్తుతం నిర్వహిస్తున్న వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సూచించారు.

## గీత కార్మికులకు అండగా ప్రభుత్వం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌

ఈనాడు, హైదరాబాద్‌: తెలంగాణలోని గీత కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆబ్కారీశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ తెలిపారు. వారి సమస్యల పరిష్కారంతో పాటు వృత్తిపరమైన సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గౌడ హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ సంఘం రాష్ట్ర కమిటీ నేతలు నర్సాగౌడ్‌, ప్రసాద్‌, బూర నగేశ్‌ తదితరులు మంత్రిని కలిసి గీత కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఇప్పటికే గీత కార్మికులకు పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందని, వారి సంక్షేమానికి మరింత కృషి చేస్తామన్నారు.

## పది అడుగుల పాము..!



మనిషి కంటే పొడవైన పాము. ఆదిలాబాద్‌ జిల్లా భీంపూర్‌ మండలం అంతర్గాంలోని జడ్పీటీసీ సభ్యుడు కుమ్ర సుధాకర్‌ పంటచేనులో కనిపించింది.

-న్యూస్‌టుడే, భీంపూర్‌

## 'నీట్‌' ఫలితాల రద్దుకు సుప్రీం నిరాకరణ

దిల్లీ: 'జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష-2019'లో పలు ప్రశ్నలకు ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉన్నందున... ఫలితాలను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను దిల్లీ హైకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ (ఎన్టీయే) నీట్‌ను నిర్వహించి, జూన్‌ 5న ఫలితాలను వెలువరించింది.

MBBS, MD ABROAD
Russia, Kyrgyzstan, GEORGIA
MCI Regd. Colleges, Low Package
Starts from 19 Lacs
Semister 1 Lac 60 Thousand
SSR Education, Karimnagar
Cell: 6303522940, 9949150220

ANDHRA PRADESH DROUGHT MITIGATION PROJECT (APDMP)
AGRICULTURE DEPARTMENT, AP
SPMU Office (Palle Jeevam), #26-44-78,
Sai Sri Krishna Gokulam, Near YSR Statue,
5th Line, Venkataramana Colony, Gunutur, AP-522 004.
IFAD
Requirement of External Auditor for APDMP, Guntur
APDMP, an AP Government Organization is inviting Request for Proposals (RFP) for selection of External Auditor for conducting audit in the project area (Ananthapuramu, Chittoor, Kadapa, Kurnool, Prakasam & SPMU, Guntur). For complete details, please visit APDMP website www.apdmp.in. The completed bid should reach this office on or before 30 days from the date of publication on or before 3 PM.
Project Director, APDMP & Spl., Commissioner of Agri., AP.
DIPR No. 57PP/CL/Advt/1/1/2019-20



కన్నెపల్లి వద్ద నీటిని పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి, శాసనసభ్యులు

## సీఎం కనుసన్నల్లోనే 'కాళేశ్వరం' పనులు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**కాళేశ్వరం, మహదేవపూర్, న్యూస్‌టుడే:** కాళేశ్వరం ప్రాజెక్టుకు నిర్మాత, దర్శకుడు, రచయిత..అన్నీ ముఖ్యమంత్రేనని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్ల ధర్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంపుహౌస్‌లను సందర్శించారు. నీటిని ఎలా నిల్వ చేస్తున్నారు, ఇప్పటివరకు ఎన్ని గేట్లను మూసివేశారని ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంపుహౌస్ వ్యూ పాయింట్ నుంచి వరుస క్రమంలోని పంపులను చూశారు. గోదావరి ప్రవాహాన్ని పంపుహౌస్ వైపు మళ్లించే అప్రోచ్ కాలువ వద్దకు వెళ్లారు. డెలివరీ ఛానల్ వద్ద నాలుగు పైపుల నుంచి ఎత్తిపోస్తున్న నీటిని పరిశీలించారు. మంత్రి ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, గోదావరి ప్రవాహం పెరగడంతో మూడు పంపుల ద్వారా జలాలను భారీగా ఎత్తిపోస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు కేంద్రం నుంచి ఒక్క రూపాయి సహాయమైనా రాలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాపరిషత్ ఛైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ అధ్యక్షురాలు శ్రీహర్షిణి, మహదేవపూర్ ఎంపీపీ బాన్సోడ రాణిబాయి, కాళేశ్వరం ఎంపీటీసీ సభ్యురాలు రేవెల్లి మమత, ఈఈ రమణారెడ్డి పాల్గొన్నారు.

## నాలుగో రోజూ..గోదారి గలగల

### అన్నారం ఎగువ ప్రాంతానికి జలకళ

**కాళేశ్వరం, న్యూస్‌టుడే:** ప్రాజెక్టు పనుల్లో భాగంగా కన్నెపల్లి హౌస్ పంపులు వరుసగా నాలుగో రోజూ నీటిని ఎత్తిపోస్తున్నాయి. ఒక పంపుతో ఆ ప్రక్రియ మునుపే ప్రారంభం కాగా, వెంటనే మరో రెండు పంపులు నీటిని ఎత్తిపోశాయి. 1వ, 6వ పంపులు మంగళవారం మధ్యాహ్నం వరకు జలాలను ఎత్తిపోయగా సాయంత్రం నుంచి 3వ పంపును తిరిగి పనిచేయించారు. నీరు గ్రావిటీ కాలువ ద్వారా పయనించి అన్నారం బ్యారేజీ ఎగువ ప్రాంతానికి చేరింది.

**మేడిగడ్డ వద్ద 51 గేట్ల మూసివేత**

కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు సంబంధించి, మంగళవారంనాటికి మేడిగడ్డ బ్యారేజీ వద్ద 51 గేట్లను మూసివేశారు. క్రమక్రమంగా మూసివేత ప్రక్రియను ఇంజినీర్లు, సంస్థ ప్రతినిధులు కొనసాగిస్తున్నారు. పోచంపల్లి వైపు నుంచి ఈ కార్యక్రమాన్ని మహారాష్ట్ర శనివారం ప్రారంభించగా, 85లో 51 గేట్లను పూర్తిస్థాయిలో మూసిఉంచారు. మేడిగడ్డ వైపు ఒకటో బ్లాక్ వద్ద కరకట్ట నిర్మాణాలు పూర్తికాగానే మిగతా గేట్లను మూసివేస్తామని ఇంజినీర్లు తెలిపారు.

## కాళేశ్వరానికి జాతీయ హోదా ఇవ్వండి

### లోక్‌సభలో అసదుద్దీన్ డిమాండ్

**ఈనాడు, దిల్లీ:** ప్రతిష్ఠాత్మక రీతిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరాన్ని కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. లోక్‌సభలో మంగళవారం బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటూ, రాష్ట్ర జీవనాడి అయిన ఆ ప్రాజెక్టును వచ్చి చూడాలన్నారు. అందరికీ హామీలు ఇచ్చినా అమలుచేయకుండా మోసగిస్తోందంటూ కేంద్రప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ముస్లింలకు, దళితులకు ఉపకార వేతనాలు తగ్గించారని నిరసన వ్యక్తంచేశారు. ముంబయిలో పెద్ద పెద్ద భవంతుల్లో ఉండే పెట్టుబడిదారులకే కేంద్రం మేలుచేస్తోందని; ముడి సామగ్రి లభించక ఇబ్బందులు పడుతున్న భివండీ, ఇతర ప్రాంతాల నిరుపేద చేనేత పనివారిని పట్టించుకోవడం లేదని అసదుద్దీన్ ఆరోపించారు.

## ఆలమట్టికి కృష్ణమ్మ పరుగులు

- ౯౮ వేల క్యూసెక్కుల ప్రవాహం
- తుంగభద్రలోకి ౧౫ వేల క్యూసెక్కులు

**ఈనాడు, హైదరాబాద్:** కృష్ణానది ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు నదిలో వరద ఉరకలెత్తుతోంది. మంగళవారం ఉదయం సమయానికి 98,879 క్యూసెక్కుల ప్రవాహం ఆలమట్టికి చేరుకుంటోంది. గడిచిన 24 గంటల సమయంలో 8.54 టీఎంసీల జలాలు ప్రాజెక్టులోకి చేరాయి. ఈ నెల రెండో తేదీ నుంచే కొద్దికొద్దిగా ప్రారంభమైన వరద తాజాగా భారీగా పెరిగింది. ప్రస్తుతం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ఇంజినీర్లు పేర్కొంటున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 519.60 అడుగులకు గాను ప్రస్తుతం 512.70 అడుగుల వద్ద ఉండగా 33.19 టీఎంసీల నీటి నిల్వ ఉంది. మరోవైపు కృష్ణాకు ఉపనది అయిన తుంగభద్ర జలాశయానికి 15,891 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. కర్ణాటకలోని అన్ని ప్రాజెక్టులకు ప్రవాహం వచ్చి చేరుతోంది.

## నిషేధిత ఇంజక్షన్ల విక్రేతకు మూడేళ్ల జైలుశిక్ష

**కంటోన్మెంట్, న్యూస్‌టుడే:** ఆవు, గేదెల నుంచి అధిక మొత్తంలో పాలను కృత్రిమంగా రప్పించడానికి ఇచ్చే నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజక్షన్లను విక్రయించిన ఓ నిందితునికి సికింద్రాబాద్ 10వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం మూడేళ్ల సాధారణ జైలుశిక్షతోపాటు రూ.30వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ శేఖరాచారి తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌కు చెందిన చిట్టిబోయిన దామోదర్ యాదవ్ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో ఆక్సిటోసిన్ ఇంజక్షన్లను విక్రయిస్తున్నాడనే సమాచారం ఔషధ నియంత్రణాధికారులకు అందింది. దీంతో 2013 ఫిబ్రవరి 2న అప్పటి సికింద్రాబాద్ ఔషధ నియంత్రణాధికారి ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి లేబుళ్లు లేని ఆక్సిటోసిన్ ఇంజక్షన్లను స్వాధీన పర్చుకున్నారు. దాడుల్లో పాలపొడి పొట్లాలు, యూరియా పొడి, హైడ్రోజన్ పెరాక్సైడ్ తదితరాలను కూడా కనుగొన్నారు. వీటిని కృత్రిమ పాల తయారీలో వినియోగిస్తున్నట్లుగా ఔషధ నియంత్రణ సంస్థ ప్రయోగశాలలో నిర్ధారించారు. దీనిపై ఔషధ నియంత్రణ చట్టాల ప్రకారం కేసు నమోదు చేయడమే కాకుండా మాదకద్రవ్యాల నిరోధక శాఖ పోలీసులు కూడా కేసు నమోదుచేసి నిందితుడిని రిమాండుకు తరలించారు. అనంతరం ఈ కేసుకు సంబంధించిన మరిన్ని ఆధారాలను ఔషధ నియంత్రణాధికారి ఇందిరా ప్రియదర్శిణి సేకరించి న్యాయస్థానానికి సమర్పించారు. దాదాపు ఐదేళ్ల పాటు న్యాయస్థానంలో ఈ కేసు విచారణ కొనసాగింది. న్యాయమూర్తి తాజాగా తుది తీర్పు వెల్లడిస్తూ.. ఒకవేళ జరిమానాను చెల్లించని పక్షంలో ముద్దాయికి మరో 3 నెలల పాటు సాధారణ జైలుశిక్షను అమలు చేయాలని పేర్కొన్నారు.

## చౌకధరకే ద్విచక్రవాహనం అంటూ ఆన్‌లైన్ మోసం

**యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే:** తక్కువ ధరకే ఖరీదైన ద్విచక్ర వాహనం ఇస్తానని ఆన్‌లైన్‌లో నమ్మబలకడంతో ఓ యువకుడు రూ.30 వేలు చెల్లించి మోసపోయిన సంఘటన ఇది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో నివాసముండే శివ(23) డోజర్ వాహనం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ద్విచక్రవాహనం కొత్తది కొనే ఆర్థిక స్థోమత లేకపోవడంతో పాత వాహనాల కోసం ఓఎల్ఎక్స్‌లో శోధించాడు. ఈ క్రమంలో విక్రయానికి ఉంచిన ఓ ద్విచక్రవాహనాన్ని చూసి సెల్‌ఫోన్‌లో ఆ యజమానితో బేరమాడాడు. ఖరీదైన ద్విచక్రవాహనం రూ.30 వేలకే ఇస్తాననడంతో ఈ నెల 4న డబ్బులను గూగుల్ పే ద్వారా చెల్లించాడు. సదరు వ్యక్తి ఇదిగో అదిగో అంటూ ద్విచక్రవాహనం పంపకపోగా, ఇంకా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశాడు. బాధితుడు చెల్లించడానికి సిద్ధపడి చిరునామా చెప్పాలని కోరడంతో అతను ముఖం చాటేశాడు. దీంతో తను మోసపోయినట్లుగా గ్రహించిన బాధితుడు 'ఈనాడు'తో ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై యాదగిరిగుట్ట ఠాణాలో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నాడు.

# సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రైవేటుకు!

**మరి కొన్ని ప్రధాన రైల్వేస్టేషన్లు కూడా..**

- నిర్వహణ బాధ్యత ఐఆర్ఎస్‌డీసీకి అప్పగింత
- ప్లాట్‌ఫాం టికెట్లు, పార్కింగ్ సహా కొన్నిరకాల సేవలు
- కార్పొరేషన్‌తో ప్రైవేటు సంస్థలకు లీజు పద్ధతిలో కేటాయింపు
- ఉద్యోగాలను తగ్గించే ప్రయత్నం అంటున్న కార్మిక సంఘాలు





ఈనాడు - హైదరాబాద్

ప్రధాన రైల్వేస్టేషన్ల నిర్వహణ, కొన్ని రకాల సేవల విషయంలో ప్రైవేటు రంగం అడుగులు పడుతున్నాయి. ఇప్పటివరకు పూర్తిగా రైల్వేశాఖ చేతిలో ఉన్న ప్లాట్‌ఫాం టికెట్ల విక్రయాలు, పారిశుద్ధ్యంతోపాటు పార్కింగ్ వంటి సేవలను గుర్తించిన స్టేషన్లలో ప్రైవేటుకు అప్పగించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో సికింద్రాబాద్ స్టేషన్‌ను ఇండియన్ రైల్వే స్టేషన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐఆర్ఎస్‌డీసీ)కి అప్పగించింది. ఈ పరిణామంపై రైల్వే కార్మికసంఘాల నుంచి అభ్యంతరం వ్యక్తం అవుతోంది. ఆదాయం పెంచుకోవడానికి ప్రైవేటు సంస్థలను అనుమతించడం ద్వారా ఉద్యోగాలు తగ్గిపోవడంతోపాటు ప్రయాణికులపై భారం పడే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కార్పొరేషన్ పేరుతో..**

స్టేషన్లలో ప్రైవేటు రంగాన్ని అనుమతించేందుకు రైల్వేశాఖ.. ఐఆర్ఎస్‌డీసీని తెరపైకి తీసుకువచ్చింది. ఈ కార్పొరేషన్ ద్వారా లీజు పద్ధతిలో ప్రైవేటు సంస్థలు రైల్వేస్టేషన్లలోకి అడుగుపెడుతున్నాయి. సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్లాట్‌ఫాం టికెట్లతోపాటు మూడు, నాలుగు రకాల సేవలను ఐఆర్ఎస్‌డీసీ ద్వారా ఓ గుత్తేదారుకు కొద్దిరోజుల క్రితం అప్పగించారు. దేశంలో ఇతర జోన్లలోనూ కొన్ని స్టేషన్లను ఐఆర్ఎస్‌డీసీకి అప్పగించారు. ద.మ.రైల్వే పరిధిలో మరికొన్ని స్టేషన్లనూ ఈ జాబితాలో చేర్చే అవకాశాలు ఉన్నాయని కార్మిక సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. సికింద్రాబాద్ స్టేషన్ నిర్వహణ ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళుతుండటాన్ని నిరసిస్తూ బుధవారం ఆందోళనలు చేపట్టడానికి కార్మిక సంఘాలు సిద్ధం అవుతున్నాయి.

**పీపీపీ బదులు నేరుగా ప్రైవేటుకు**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్.. ద.మ.రైల్వే జోన్‌లో అతి పెద్ద స్టేషన్లలో ఒకటి. ఇక్కడినుంచి రోజూ 230 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. సుమారు 1.80 లక్షల మంది ప్రయాణికులు వచ్చిపోతుంటారు. ఇంతటి కీలకమైన ఈ స్టేషన్‌ను పునరభివృద్ధి (రీడెవలప్‌మెంట్)పేరుతో ప్రభుత్వ-ప్రైవేటు విధానంలో అభివృద్ధి చేయాలని రైల్వేశాఖ గతంలో నిర్ణయించింది. 49 సంవత్సరాల లీజుతో రూ.200 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. ఆ తర్వాత ఆ ప్రక్రియను పక్కనపెట్టిన రైల్వేశాఖ కొద్దిరోజుల క్రితం ఈ స్టేషన్‌ను ఐఆర్ఎస్‌డీసీకి అప్పగించింది. పీపీపీ కంటే అధిక ఆదాయం కోసమే ఈ కార్పొరేషన్‌ను తెరపైకి తెచ్చారని కార్మిక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

**ఉద్యోగులు, కౌంటర్ల తగ్గింపు!**

ప్రైవేటు సంస్థకు అప్పగించడంతో సికింద్రాబాద్ స్టేషన్‌లో విధులు నిర్వహించే హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, కళాసీలు వంటి సిబ్బందిని ఇతర విభాగాలకు పంపినట్లు తెలిసింది. "ఈ ఉద్యోగులు ఉన్నప్పుడు స్టేషన్లలో తాగునీటి నమూనాలు సేకరించి పరీక్షించేవారు. ఆహార నాణ్యతను తెలుసుకునేవారు. రైల్వేఉద్యోగుల స్థానంలో ఇప్పుడు ప్రైవేటుకు అప్పగించారు. గతంలో రైళ్లలో బెడ్‌రోల్స్ రైల్వేసిబ్బంది అందించేవాళ్లు. తర్వాత ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. వాడిన బెడ్‌రోల్స్, టవళ్లను ఉతక్కుండానే మడతపెట్టి మళ్లీ ప్రయాణికులకు ఇస్తున్నారు. స్టేషన్లలోనూ ప్రైవేటు సంస్థలను అనుమతిస్తే సేవలు ఇలాగే నాసిరకంగా మారుతాయి"అని కార్మికసంఘం నేత ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో ఉద్యోగులు పనిచేసే టికెట్ బుకింగ్ కౌంటర్లను తగ్గించారని.. వాటికి ప్రత్యామ్నాయంగా ప్రైవేటు సంస్థ విక్రయించే టికెట్ వెండింగ్ మెషిన్లు పెంచారన్నారు. సికింద్రాబాద్ స్టేషన్ ప్రాంగణంలో ఉన్న ప్రీమియం పార్కింగ్ సహా అన్ని రకాల పార్కింగ్‌లను, స్టేషన్‌లో దుకాణాలు, రెస్టారెంట్లకు లీజుకు ఇచ్చే వాణిజ్య ప్రదేశం, టాయిలెట్లను కూడా రైల్వే శాఖ ఐఆర్ఎస్‌డీసీకి అప్పగించినట్లు తెలిసింది. ఐఆర్ఎస్‌డీసీ ద్వారా లీజుకు తీసుకున్న ప్రైవేటు సంస్థ తిరిగి సబ్‌లీజ్‌ల ద్వారా మరికొన్ని ప్రైవేటు సంస్థల్ని తెరపైకి తెస్తున్నట్లు రైల్వేఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

## టీఆర్‌టీ కౌన్సెలింగ్‌కు ముందే పదోన్నతులు ఇవ్వాలి

### ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**ఈనాడు, హైదరాబాద్:** దాదాపు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇవ్వకుండా ఇప్పుడు కొత్త వారికి పోస్టులు ఇవ్వడం మంచిది కాదని, వెంటనే పదోన్నతులు కల్పించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. దానివల్ల ఎప్పటి నుంచో పనిచేస్తున్న సీనియర్ ఎస్‌జీటీలు కొత్తగా వచ్చిన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్లుగా మారి తీవ్రంగా నష్టపోతారని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.చెన్నయ్య తెలిపారు. గతంలో కొత్త వారికి పోస్టింగ్ ఇచ్చేముందు బదిలీలు, పదోన్నతులు చేపట్టేవారని గుర్తు చేశారు. టీఆర్‌టీ నియామకాలకు ముందుగానే అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వీరాచారి డిమాండ్ చేశారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంకినేని మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి సైతం ఇన్ సర్వీస్ ఎస్‌జీటీలకు పదోన్నతులు ఇచ్చాకే స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్, భాజపా ప్రేలాపనలు

- కోమటిరెడ్డివి అసత్య ఆరోపణలు
- లక్ష్మణ్ మాటలకు విలువ లేదు
- తెరాస నేతలు సుమన్, వివేక్, శంబీపూర్ రాజు

**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపా నాయకులు పూర్తిగా అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని తెరాస ఎమ్మెల్యేలు బాల్క సుమన్, వివేకానంద, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. తమ పార్టీపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అభాండాలు వేస్తున్నారని, భాజపా తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్ అనుచితంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తెరాస శాసనసభాపక్ష కార్యాలయంలో సుమన్, వివేక్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ. .బలహీనవర్గాలు ఎదుగుతుంటే వెంకట్‌రెడ్డి సహించడం లేదన్నారు. ఉద్యమంలో కీలకంగా పనిచేసిన రాజుపై నిందలు తగవని పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా కేటీఆర్‌పైనా అర్థం లేని విమర్శలు చేస్తున్నారని తీవ్రంగా నిరసించారు. లక్ష్మణ్ తాను చేసిన అవినీతి ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని వారు సవాల్ చేశారు. మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పార్టీని వీడుతూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, ఆయన రాజకీయాలు అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. వెంకట్‌రెడ్డి మాదిరిగా తనకు దందాలు తెలియవని శంబీపూర్ రాజు చెప్పారు. కబ్జా ఆరోపణలను నిరూపించాలి లేదా ఎంపీ పదవికి రాజీనామా చేయాలన్నారు.

**కాంగ్రెస్‌పై బూర నర్సయ్య విమర్శ**

రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని తెరాసకు చెందిన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ విమర్శించారు. పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభకు తేడా కూడా వారికి తెలియడం లేదన్నారు. ఆయన మంగళవారం తెరాస శాసనసభాపక్ష కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ "మేం ప్రశ్నించే గొంతుకలం అని చెప్పే ప్రతిపక్షాలే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. ఆ ఎంపీలెవరూ రాష్ట్ర విభజన సమస్యలపై ప్రశ్నించడం లేదు. కేంద్రానికి సంబంధం లేనివి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీలకు భాజపాను ప్రశ్నించే ధైర్యం లేదు. అలాగే భాజపా నేతలు సైతం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీతో పాటు విభజన సమస్యలన్నింటినీ పరిష్కరించే యత్నమైనా చేయాలి" అన్నారు.

## మురుగు నీటి శుద్ధి కేంద్రాలు పెంచాలి

### కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీకి ఎంపీ కోమటిరెడ్డి వినతి

**ఈనాడు, దిల్లీ:** మూసీ నది కాలుష్యకాసారంగా మారినందున మురుగు నీటి శుద్ధి కేంద్రాలు పెంచాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీకి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కేంద్ర మంత్రిని కలిశారు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో 240 కిలోమీటర్లు ప్రవహించే మూసీ నది 70 శాతం తన నియోజకవర్గ పరిధిలోనే ఉందని తెలిపారు. హైదరాబాద్ మహానగర నీటిసరఫరా, మురుగు నీటి నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో 20 మురుగు నీటి శుద్ధి కేంద్రాలున్నాయని తెలిపారు. తన నియోజకవర్గం పరిధిలోని భువనగిరి, ఆలేరు, జనగామ, ఇబ్రహీంపట్నంలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) కింద ఒక్కో పట్టణానికి 2 వేల ఇళ్లు మంజూరు చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. భువనగిరి నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తామని ప్రకటించిన ఎయిమ్స్ ఏర్పాటు ఎంతవరకు వచ్చిందో చెప్పాలని లోక్‌సభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన ప్రశ్నించారు.

## తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: ఉత్తమ్

**ఈనాడు, దిల్లీ:** రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రప్రభుత్వం నెరవేర్చాలని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం లోక్‌సభలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన వర్సిటీ హామీలను ఇంకా నెరవేర్చలేదన్నారు. గతేడాది, ఈ ఏడాది బడ్జెట్లలో రూ.కోటి వంతున గిరిజన వర్సిటీకి కేటాయించారని, వీటితో ఏర్పాటు సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు.

**జోగులాంబ గుడిని 'ప్రసాద్'లో చేర్చాలి:** గద్వాల జిల్లాలోని జోగులాంబ ఆలయాన్ని 'ప్రసాద్' పథకంలో చేర్చాలని తెరాస ఎంపీ బీబీపాటిల్ కోరారు. ఈ అంశాన్ని మంగళవారం లోక్‌సభలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.

## తెరాసది అందితే జుట్టు... అందకపోతే కాళ్లు అనే తత్వం: బండి సంజయ్

తెలంగాణలో ప్రభుత్వం చెలాయిస్తున్న తెరాస నాయకులు అందితే జుట్టు... అందకపోతే కాళ్లు అన్నట్లు వ్యవహరిస్తున్నారని కరీంనగర్ భాజపా ఎంపీ బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఆయన మంగళవారం రాత్రి లోక్‌సభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో మాట్లాడారు. కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు దండిగా నిధులు కేటాయించిందని కితాబిచ్చారు. స్థానికంగా ఉన్న తెరాస నాయకులు మాత్రం మంచి జరిగితే మాది, చెడు జరిగితే ఎదుటివారిది అన్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు మేలుచేయడానికి కేంద్రం తెచ్చిన ఫసల్‌బీమా యోజనను తెలంగాణలో నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని అమలుచేయకుండా పేదల పొట్టకొడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.

## రెవెన్యూ చట్టాల మార్పు పేరుతో గారడీ!: చాడ

**హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే:** తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పట్ల ఇష్టానుసారం వ్యవహరిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఆయన మంగళవారం పార్టీ సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ, రెవెన్యూ చట్టాల మార్పిడల అంటూ మాటల గారడీ చేస్తున్నారన్నారు. అలాగే ఇంటర్ ఫలితాల వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే సచివాలయ కూల్చివేత, కొత్త భవనాల నిర్మాణాలంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. తెరాస సర్కారు ఎంత గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా, నిజానికి మిషన్ భగీరథ పనులు సగమైనా పూర్తికాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆయా సమస్యలపై చర్చించడానికే ఈ నెల 12న పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## విదేశీయుల ధ్రువపత్రాల పరిశీలన

### హైదరాబాద్‌లో అధికారుల తనిఖీలు

**ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే:** వివిధ దేశాల నుంచి వచ్చి హైదరాబాద్ మధ్య, పశ్చిమ మండలాల పరిధుల్లో నివసిస్తున్న పలువురు విదేశీయుల ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు. ఇక్కడి విదేశీ ప్రాంతీయ కార్యాలయ బృందాలు మంగళవారం పోలీసులతో కలిసి రంగంలోకి దిగాయి. సోమాలియా, సూడాన్, సిరియా వంటి దేశాలకు చెందిన 92 మంది పత్రాలు సవ్యంగా లేవని కనుగొన్నారు. 61 మందిని మల్లేపల్లిలోని ఫంక్షన్‌హాలుకు తరలించి విచారించారు. పాసుపోర్టు, వీసా, ఇతర పత్రాల తనిఖీలయ్యాక వివరాలు నమోదు చేసుకున్నారు.

# మిషన్ భగీరథే..'హర్ ఘర్ జల్'

- ఆర్థిక మంత్రి తెలుగింటి కోడలైనా తెలుగు రాష్ట్రాలకు అన్యాయమే
- బడ్జెట్‌పై చర్చలో తెరాస లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు



మిషన్ భగీరథ పథకాన్ని ప్రధాని ప్రారంభించినప్పటి చిత్రాన్ని లోక్‌సభలో చూపుతున్న నామా

**ఈనాడు, దిల్లీ:** కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో పేర్కొన్న హర్ ఘర్ జల్ (ప్రతి ఇంటికి నీరు) పథకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడో ప్రవేశపెట్టారని తెరాస లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. 2016, ఆగస్టు 7న ప్రధాని మోదీ మిషన్ భగీరథ ప్రారంభోత్సవానికి వచ్చారని గుర్తు చేశారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చలో మంగళవారం ఆయన మాట్లాడారు. "కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తమిళనాడు ఆడబిడ్డ. తెలుగింటి కోడలు. అయినా కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణతోపాటు దక్షిణాదిరాష్ట్రాలకు అన్యాయం జరిగింది. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా పథకం అమలు చేస్తామని, ఈ అంశంలో రాష్ట్రాలతో కలిసి పని చేస్తామని కేంద్రం చెబుతోంది. మిషన్ భగీరథ పేరుతో తెలంగాణలో ఆ పని ఎప్పుడో చేశాం. నీతి ఆయోగ్ ఈ ప్రాజెక్టును అధ్యయనం చేసి రూ.24 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రానికి సూచించింది. ఈ బడ్జెట్‌లో సంబంధిత నిధులు ఇస్తారని ఊహించినా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం రైతులకు రూ.6 వేల పెట్టుబడి పథకాన్ని ప్రవేశపెట్టింది. తెలంగాణలో ఇప్పటికే ఎకరానికి రూ. పది వేలు చొప్పున రైతు బంధు పథకం ద్వారా ఇస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా బహుళ ప్రయోజనాల ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. దాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలనే డిమాండ్‌ను కూడా కేంద్రం పట్టించుకోలేదు. రాష్ట్ర విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, నాలుగు వరుసల రహదారులు, నూతన రైలు మార్గాలతో పాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలి" అని నామా డిమాండ్ చేశారు. మూడేళ్ల క్రితం మిషన్ భగీరథ పథకం ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాన మంత్రి "కేసీఆర్ ఎప్పుడు దిల్లీ వచ్చినా రైతులు, గ్రామాల అభివృద్ధిపైనే మాట్లాడేవారని" కొనియాడారని, అందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని విన్నవించారు.

## తెలంగాణలో ౧౯౦ మెడికల్ సీట్ల పెంపు

**ఈనాడు, దిల్లీ:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) కల్పించిన రిజర్వేషన్ల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో 360, తెలంగాణలో 190 మెడికల్ సీట్లను పెంచినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే తెలిపారు. రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

## మద్యనిషేధానికి గ్రామసభ తీర్మానం

**మంచాల, న్యూస్‌టుడే:** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండలేమూర్ గ్రామంలో మద్యాన్ని నిషేధిస్తూ పాలకవర్గం మంగళవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఊళ్లో ఎవరూ మద్యం క్రయవిక్రయాలు చేయరాదని, తాగకూడదని, ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తప్పవని నిర్ణయించింది. సర్పంచి మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని గ్రామసభలో వార్డు సభ్యులు ప్రసంగిస్తూ విచ్చలవిడిగా మద్యం వల్ల పలు కుటుంబాలు అవస్థలపాలవుతున్నాయన్నారు. ఉప సర్పంచి కొట్టం సంతోష, ఎంపీటీసీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డితో పాటు వార్డు సభ్యులు పూర్తి మద్దతు ప్రకటించడంతో..తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

# ముప్పు తప్పించుకునేందుకే మట్టుబెట్టారా?

- రామ్‌ప్రసాద్ హత్య కేసులో ముమ్మరంగా దర్యాప్తు
- అనుమానితుల కాల్‌డేటా పరిశీలన
- పోలీసుల అదుపులో విజయవాడకు చెందిన నరేష్
- హత్య కేసు వివరాలు నేడు వెల్లడించే అవకాశం

**ఈనాడు, హైదరాబాద్:** భవిష్యత్తులో తలెత్తబోయే ముప్పును తప్పించుకునేందుకే వ్యాపారి రామ్‌ప్రసాద్‌ను ప్రత్యర్థులు అంతమొందించారా? ఆంధ్రప్రదేశ్‌లో మారిన రాజకీయ పరిణామాలు, వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయం, కేసుల భయం ఆ దిశగా నిందితులను ప్రేరేపించిందా? పోలీసుల దర్యాప్తులో వెలుగుచూస్తున్న నిజాలు ఆ ప్రశ్నలకు ఔననే సమాధానమిస్తున్నాయి. హత్య కేసులో నిందితులను ఇప్పటికే గుర్తించిన పోలీసులు వాళ్లు అతన్ని ఎందుకు చంపారు? ఎలా మట్టుబెట్టారు? అన్న అంశాలపై సాక్ష్యాధారాలను సేకరించే పనిలో ప్రస్తుతం నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో పోలీసులు కొన్ని కీలక విషయాలు రాబట్టినట్టు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు..

**నాలుగేళ్లుగా విభేదాలు..రాజీలు**



రామ్‌ప్రసాద్

ఉమ్మడి భాగస్వామ్యంతో నెలకొల్పిన స్టీల్ కంపెనీలో లాభనష్టాలు, వ్యాపార లావాదేవీలకు సంబంధించి రామ్‌ప్రసాద్, కోగంటి సత్యంల మధ్య ఏకాభిప్రాయం లేదు. నాలుగైదేళ్ల నుంచి ఎవరికి వారు తమకు లాభాలు రావడం లేదంటూ మాటామాటా అనుకుంటున్నారు. ఈ క్రమంలో నాలుగేళ్ల క్రితం కృష్ణా జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే ఒకరు వీరిద్దరి మధ్యా రాజీ కుదిర్చేందుకు యత్నించారు. అప్పట్లో రాజీ ప్రయత్నాలు విఫలమయ్యాయి. అప్పట్నుంచి ఇద్దరూ ఎవరికి వారే అన్నట్టుగా ఉన్నారు.

**భయం పెంచిన 4 నెలల క్రితం పరిణామాలు**

తనకు సత్యం రూ.కోట్లలో ఇవ్వాలని, సదరు సొమ్ము ఇప్పించాలంటూ రామ్‌ప్రసాద్ నాలుగు నెలల క్రితం కృష్ణా జిల్లాకే చెందిన ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ రాజకీయ నాయకుడిని కలిశాడు. ఆయన ఇద్దర్నీ పిలిచి రాజీ కుదుర్చుకోండంటూ సలహా ఇచ్చారు. సత్యం అప్పట్లో ఆయన మాటలు లక్ష్య పెట్టలేదు. ప్రస్తుతం సదరు ప్రతిపక్ష పార్టీ నాయకుడు మంత్రి అయ్యారు. "ఈ పరిణామాలే ప్రత్యర్థిలో ఆందోళనకు కారణమయ్యాయి. రామ్‌ప్రసాద్‌కు అనుకూలంగా సదరు మంత్రి తనపై మరిన్ని కేసులు నమోదు చేయిస్తాడనే అనుమానాలు ఆయన్ని వెంటాడాయి. ఈ నేపథ్యంలో అతన్ని అంతమొందించాలనే నిర్ణయానికి ప్రత్యర్థులు వచ్చారా? లేక మరే ఇతర కారణాలేమైనా ఉన్నాయా?" అనేది తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసు వర్గాల సమాచారం.

**జీపు స్వాధీనం, మరో అనుమానితుడి అరెస్టు**

హత్య ప్రణాళిక అమలు చేసేందుకు విజయవాడ నుంచి జీపులో వచ్చిన హంతకులు, దాడి అనంతరం దాన్ని గచ్చిబౌలిలో వదిలి వెళ్లినట్టు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కోగంటి సత్యం, అతడి అనుచరులతోపాటు మృతుని కాల్‌డేటా రికార్డులను పరిశీలించిన అనంతరం విజయవాడకు చెందిన నరేష్‌ను మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అతడిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.

**మేమే చంపాం..ఇంకా విచారణెందుకు?**

పోలీసుల అదుపులో ఉన్న ఇద్దరు వ్యక్తులు మాత్రం "రామ్‌ప్రసాద్‌ను మేమే చంపాం. ఒప్పుకొంటున్నాం కదా? ఇంకా విచారణ ఎందుకు?" అంటూ దర్యాప్తు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిసింది. కోగంటి సత్యం మాత్రం "తనకు ఈ హత్యతో ఎలాంటి సంబంధం లేదని, తన అనుచరులు అమాయకులని" విచారణలో వెల్లడించినట్టు తెలిసింది. హత్య చేసిన, చేయించిన నిందితులెవరో పోలీసులు బుధవారం వెల్లడించే అవకాశాలున్నాయి.

## హత్య కేసులో సాక్షిగా కోర్టుకు హాజరైన హజారే

ముంబయి: ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే ఒక హత్య కేసులో సాక్షిగా ముంబయిలోని ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు పవన్‌రాజే నింబాల్కర్ 2006లో హత్యకు గురయ్యారు. ఈ కేసులో మాజీ ఎంపీ పద్మసిన్హ పాటిల్ కీలక నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. పాటిల్ తనకు ప్రజాప్రతినిధిగా తెలుసునని ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో తాను ఉద్యమం చేశానన్నారు. నింబాల్కర్ హత్య విషయం మాధ్యమాల ద్వారా తనకు తెలిసిందని, తనను హత్య చేయించేందుకు కూడా సుపారీ ఇచ్చారని కథనాలు రావడంతో తాను ఫిర్యాదు చేశానన్నారు. నింబాల్కర్ హత్య కేసులో హజారేను సాక్షిగా పరిగణించాలని హతుడి భార్య అభ్యర్థనను గతంలో ముంబాయి హైకోర్టు తిరస్కరించిది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు ఇటీవల పక్కన పెట్టింది. హజారేను సాక్షిగా చేర్చాలని సుప్రీంకోర్టు సీబీఐని ఆదేశించడంతో హజారే ప్రత్యేక కోర్టుకు సాక్షిగా హాజరుకావాల్సి వచ్చింది.

# 150 కి.మీ. పాదయాత్ర చేయండి

- గాంధీ జయంతి నుంచి ప్రారంభించండి
- భాజపా ఎంపీలకు ప్రధాని పిలుపు

దిల్లీ: భాజపాకు చెందిన ఎంపీలంతా తమ నియోజకవర్గాల పరిధిలో 150కి.మీ. మేర పాదయాత్రలు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతి అక్టోబర్ 2 నుంచి సర్దార్ వలభ్‌భాయి పటేల్ జయంతి అక్టోబర్ 31వ తేదీ వరకూ ఈ పాదయాత్రలు సాగాలని కోరారు. మంగళవారం జరిగిన భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధానమంత్రి ప్రసంగించారు. పార్టీ యంత్రాంగం బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యటించాలని రాజ్యసభ సభ్యులకు ఆయన సూచించారు. ఈ వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ వెల్లడించారు. ఈ యాత్రలను ఆ తరవాత జనవరి 30న నిర్వహించే మహాత్మాగాంధీ వర్ధంతి వరకూ కూడా కొనసాగించవచ్చని మోదీ కోరినట్లు మంత్రి తెలిపారు. 'ఈ పాదయాత్రల కోసం ప్రతి నియోజకవర్గంలోనూ 150 బృందాలను ఏర్పాటు చేయాలి.. ఈ బృందాలు నియోజకవర్గంలో పాదయాత్ర చేసేప్పుడు స్థానిక ఎంపీ అందులో పాల్గొనాలని ప్రధాని సూచించారు' అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వివరించారు. ఈ యాత్రలు గ్రామాలపై దృష్టిపెట్టి ప్రజలతో మమేకమయ్యేలా సాగాలని ప్రధాని ఆకాంక్షించినట్లు సహాయ మంత్రి వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారు? వారు సర్కారు నుంచి ఏమి కోరుకుంటున్నారన్నది తెలుసుకోవడం ఈ యాత్రల ప్రధాన ఉద్దేశమన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనా విధానాలను కూడా ఈ సందర్భంగా ఎంపీలు ప్రజల్లోకి తీసుకువెళతారని చెప్పారు. ఈ పాదయాత్రల్లో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటడంతోపాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు కూడా చేపట్టాలని నరేంద్ర మోదీ ఎంపీలకు సూచించారు.



భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఇరువైపులా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా

## యూఏఈతో సంబంధాల బలోపేతం

ప్రధాని మోదీ వెల్లడి

దిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)తో గత ఐదేళ్లలో ద్వైపాక్షిక సంబంధాలు బాగా మెరుగయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంధనం, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో ఆ దేశంతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. భారత పర్యటనకు విచ్చేసిన యూఏఈ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ దిల్లీలో మోదీతో మంగళవారం భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలను కొత్త పుంతలు తొక్కించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి తిరిగి ప్రధానిగా బాధ్యతలు చేపట్టినందుకు యూఏఈ నాయకత్వం తరఫున మోదీకి జాయెద్ శుభాకాంక్షలు తెలిపారు. తమ దేశంలో పర్యటించాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు.

# భారీ సుంకాలు ఆమోదించం!

- భారత్‌కు ట్రంప్ స్పష్టీకరణ



వాషింగ్టన్: అమెరికా ఉత్పత్తులపై భారీ సుంకాలు విధిస్తూ... భారత్ చాలా కాలంపాటు 'పండగ' చేసుకుందంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముమ్ముందు ఇలాంటి విధానాలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని నిష్కర్షగా పేర్కొంటూ మంగళవారం ట్వీట్ చేశారు. జూన్ 28న భారత ప్రధాని నరేంద్రమోదీ.....అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒసాకాలో కలుసుకుని ద్వైపాక్షిక వాణిజ్య వివాదాలపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్న విషయం గమనార్హం. అమెరికా ఉత్పత్తులపై భారీస్థాయిలో సుంకాలు విధిస్తోందంటూ ఆయన గతంలో కూడా తీవ్రంగా విమర్శిస్తూ... భారత్‌ను 'సుంకాల రాజు'గా అభివర్ణించిన సంగతి తెలిసిందే.

■ 'బ్రెగ్జిట్' నేపథ్యంలో బ్రిటిష్ ప్రధాని థెరిసా మేపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తాజాగా నిప్పులు చెరిగారు. ఐరోపా యూనియన్‌తో 'బ్రెగ్జిట్' చర్చల విషయంలో ఆమె అంతులేని గందరగోళాన్ని సృష్టించారంటూ ట్రంప్ విరుచుకుపడ్డారు. పదవి నుంచి ఆమె త్వరలోనే వైదొలగనుండటం ఓ రకంగా శుభవార్త అంటూ ఆమెపై ట్విటర్‌లో విమర్శల వర్షమే కురిపించారు.

■ పర్యావరణానికి సంబంధించి ఒబామా సర్కారు గతంలో కుదుర్చుకున్న అంతర్జాతీయ ఒప్పందాలను ట్రంప్ ఖండించారు. నిష్ప్రయోజనకరమైన ఒప్పందాలుగా అభివర్ణించారు. వాటి మూలంగా ప్రపంచంలోనే అత్యంత విపరీత కాలుష్యానికి కారణమౌతున్న దేశాలు కొన్ని నేటికీ పాత పద్ధతులనే పాటిస్తున్నాయంటూ విమర్శించారు. వాతావరణ మార్పులపై పారిస్ ఒప్పందం అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకమన్న అభిప్రాయాన్ని అమెరికా ఎప్పటి నుంచో వ్యక్తం చేస్తున్న విషయం గమనార్హం.

# అన్సారీ తీరుపై దర్యాప్తు జరిపించండి

- పీఎంవోకు 'రా' మాజీ అధికారుల ఫిర్యాదు

ఈనాడు, దిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఇరాన్‌లో భారత రాయబారిగా ఉన్నప్పుడు(1990-92 మధ్య) దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేశారని గూఢచర్య సంస్థ 'రా' మాజీ అధికారులు కొందరు ఆరోపించారు. ఇరాన్‌లో ఆయన వ్యవహరించిన తీరుపై దర్యాప్తు జరిపించాలని ప్రధానమంత్రి కార్యాలయాన్ని(పీఎంవో) కోరారు. టెహ్రాన్‌లో భారత దౌత్య సిబ్బంది అపహరణకు గురైనప్పుడు అన్సారీ సరైన చర్యలు తీసుకోలేదని వారు ఫిర్యాదులో ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే భారత ప్రయోజనాలను ఆయన పరిరక్షించలేదని సంచలన ఆరోపణలు చేశారు. అన్సారీ చర్యలతో 'రా'కు ఇబ్బందులు తలెత్తాయని, ఇరాన్ నిఘా సంస్థ 'సావక్'కు ఆయన మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఇరాన్‌లో ఉగ్ర శిక్షణ పొందుతున్న కశ్మీరీ యువతపై 1991 ఆగస్టులో 'రా' అధికారి డి.బి.మాథుర్ కన్నేసి ఉంచారని.. అన్సారీ ఆ విషయం తెలుసుకొని మాథుర్ వివరాలను ఇరాన్ విదేశాంగ కార్యాలయానికి అందించారని ఆరోపించారు. 'రా' అధికారి పి.కె.వేణుగోపాల్‌ను 'సావక్ సిబ్బంది చితకబాదిన సంగతిని అన్సారీ కప్పిపుచ్చారని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల శాఖకు సమాచారం అందించకుండానే టెహ్రాన్‌లో పాక్ రాయబారితో ఆయన తరచూ సుదీర్ఘంగా సమావేశమయ్యేవారని కూడా తెలిపారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో 'రా' కార్యకలాపాలను దెబ్బతీయడం, ఇరానీ విద్యార్థులకు నకిలీ వీసాలు అందజేయడం వంటి వ్యవహారాల్లోనూ ఆయన పాత్రపై దర్యాప్తు జరిపించాలని కోరారు. ఫిర్యాదుదారులంతా అన్సారీ ఇరాన్‌లో రాయబారిగా ఉన్నప్పుడు 'రా' అధికారులుగా అక్కడ పనిచేసిన వారే. వారిలో ఒకరైన ఎన్.కె.సూద్ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. ఇరాన్‌లో 'రా' కేంద్రాలను మూసివేయాలని ఒకానొక సమయంలో అన్సారీ సిఫార్సు చేశారని పేర్కొన్నారు. ఇరాన్ రాయబారిగా ఉన్నప్పుడు అన్సారీ తమకు ఏమాత్రం సహకరించలేదని మరో 'రా' మాజీ అధికారి ఆర్.కె.యాదవ్ కూడా ఆరోపించారు.

## న్యాయాధికారుల ఖాళీలెన్నో చెప్పండి

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశం

దిల్లీ: న్యాయాధికారి ఉద్యోగ ఖాళీలపై తమకు సమాచారమివ్వాలంటూ... రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, హైకోర్టులను మంగళవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. జూన్ 30 నాటికి ఉన్న ఈ ఖాళీల వివరాలను తమకు తెలియజేయాలంది. ఈ అంశంపై చర్చించేందుకు ఈ నెల 31న తమ ముందు హాజరుకావాలని అన్ని రాష్ట్రాల న్యాయ శాఖ కార్యదర్శులను; హైకోర్టు రిజిస్ట్రార్ జనరళ్లను... ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది.

### గృహ కొనుగోలు దారులకు ఉపశమనం కల్పించండి..

స్థిరాస్తి వ్యాపారులకు భారీ మొత్తాలను బయానాగా చెల్లించి, ఆ తర్వాత ఇళ్లు చేతికందక సతమతమవుతున్న లక్షలాది మంది సమస్యను పరిష్కరించేందుకు... 'ఏకరూప ప్రతిపాదనలు' సమర్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. జేపీ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌కు సంబంధించిన ఓ కేసు మంగళవారం జస్టిస్ ఎ.ఎం.ఖన్విల్కర్, జస్టిస్ దినేశ్ మహేశ్వరిల ధర్మాసనం వద్ద విచారణకు వచ్చింది. 'దివాలా చట్టం (ఐబీసీ) ప్రకారం మేమేం చేయలేం. కానీ లక్షలాది మంది బాధితులకు ఉపశమనం కలిగేలా మీరు ఏదైనా ప్రతిపాదనతో రండి. విధానపర సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికుంది'' అని అదనపు సొలిసిటర్ జనరల్ మాధవి దివన్‌కు ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను ఈనెల 11కి వాయిదా వేసింది.



### జయలలితపై కేసు విషయంలో జోక్యం చేసుకోం..

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత బహుమతుల కేసులో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు మంగళవారం తేల్చి చెప్పింది. జయలలిత రూ.2 కోట్ల విలువైన బహుమతులను స్వీకరించారనీ, వీటిని లెక్కల్లో చూపలేదని 1996లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ వ్యవహారంలో సహ నిందితుడైన మాజీ మంత్రి తిరువుక్కరసు మృతిచెందగా, మరో నిందితుడు కె.ఎ.సెంగొట్టియన్ ప్రస్తుతం విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. అయితే- దర్యాప్తు విషయంలో సీబీఐ మితిమీరిన జాప్యం చేసిందంటూ మద్రాసు హైకోర్టు 2011లో ఆరోపణలను కొట్టేసింది. దీనిపై సీబీఐ తాజాగా సుప్రీంకోర్టుకు వెళ్లగా... నిందితుల్లో ఇద్దరు ఇప్పటికే మృతిచెందినందున హైకోర్టు ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని జస్టిస్ ఆర్.భానుమతి, జస్టిస్ ఎ.ఎస్.బోపన్నల ధర్మాసనం తేల్చి చెప్పింది.

### 'అయోధ్య కేసును త్వరగా తేల్చండి'

అయోధ్యలో రామజన్మ భూమి-బాబ్రీ మసీదు స్థల వివాద పరిష్కార ప్రక్రియ ముందడుగు పడటం లేదనీ... తక్షణం విచారణ చేపట్టాలంటూ ఈ కేసులో కక్షిదారుడు గోపాల్‌సింగ్ విశారద సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పరిశీలించింది. ఈ వ్యవహారంలో ఆమోదయోగ్య పరిష్కారం కనుగొనేందుకు నియమించిన త్రిసభ్య కమిటీ ఆశాజనకంగా పనిచేస్తోందనీ... ఆగస్టు 15 వరకూ కమిటీకి గడువు ఇవ్వడం సముచితమని భావిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

### హత్యకేసులో లొంగిపోయిన శరవణ రాజగోపాల్

చెన్నై: ఉద్యోగి ప్రిన్స్ శాంతకుమార్ హత్య కేసులో దోషిగా తేలిన శరవణ భవన్ అధినేత పి.రాజగోపాల్ ఎట్టకేలకు మంగళవారమిక్కడ అదనపు నాలుగో సెషన్స్ కోర్టులో లొంగిపోయాడు. ప్రిన్స్‌ను అంతమొందించి, అతని భార్యను పెళ్లి చేసుకునేందుకు కుట్ర పన్నిన రాజగోపాల్... 2011లో అతడిని పథకం ప్రకారం హత్యచేశాడు. నేరం రుజువుకావడంతో ఉన్నత న్యాయస్థానం రాజగోపాల్‌కు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించింది. నిజానికి ఈనెల 7 నుంచే ఆయన జైలు జీవితాన్ని ప్రారంభించాల్సి ఉంది. కానీ ఆరోగ్యం బాగాలేదంటూ చెబుతూ వస్తున్న ఆయన... మంగళవారం మరింత గడువు కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అయితే ఆయన అభ్యర్థనను జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం తోసిపుచ్చింది. వెంటనే న్యాయస్థానంలో హాజరుకావాలని ఆదేశించింది. దీంతో రాజగోపాల్‌తో పాటు ఇదే కేసులో ముద్దాయిగా ఉన్న అతని మేనేజర్ జనార్దన్ కూడా అంబులెన్సులో కోర్టుకు వచ్చి లొంగిపోయాడు. వారిద్దర్నీ పుళల్ జైలుకు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## ప్లాస్టిక్ తిమింగలాలు!



ప్లాస్టిక్ భూతం కారణంగా.. సముద్రాలకు, సముద్రాల్లోని జీవజాలానికి ఎలాంటి నష్టం వాటిల్లుతోందో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా చెప్పేందుకు గ్రీన్‌పీస్ సంస్థ ఈ తిమింగల శిల్పాలను రూపొందించింది. హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లోని పార్లమెంటు భవనం ఎదుట వీటిని ఏర్పాటుచేశారు. ఇందుకోసం సముద్రం నుంచి వెలికితీసిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించారు.

## కమలానికి రూ. 915 కోట్ల కార్పొరేట్ విరాళాలు

- ఏడీఆర్ నివేదిక

ఈనాడు, దిల్లీ: కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు స్వీకరించిన జాతీయ పార్టీల్లో భాజపాకు 2016-17 నుంచి 2017-18 మధ్య రూ. 900 కోట్లకు పైగా అందినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) పేర్కొంది. జాతీయ పార్టీలకు కార్పొరేట్ విరాళాలపై ఏడీఆర్ మంగళవారం ఓ నివేదికలో విశ్లేషించింది. ఈ రెండేళ్ల కాలంలో వివిధ వాణిజ్య సంస్థలు జాతీయ పార్టీలకు రూ.985.18 కోట్ల విరాళాలు అందజేసినట్లు తెలిపింది. భాజపా దాదాపు మొత్తం రూ. 915.59 కోట్లు (1,731 కార్పొరేట్ల నుంచి) స్వీకరించగా, కాంగ్రెస్ రూ. 55.36 కోట్లు (151), ఎన్‌సీపీ రూ. 7.73 కోట్లు (23) స్వీకరించినట్లు ఏడీఆర్ పేర్కొంది. కార్పొరేట్ విరాళాల్లో సీపీఐకి 2% అందినట్లు ఏడీఆర్ పేర్కొంది.

❑ ఈ రెండేళ్లలో రాజకీయ పార్టీలకు వచ్చిన విరాళాల్లో 49.58% వాటా ఎలక్టోరల్ ట్రస్ట్‌లదే. తర్వాతి స్థానాల్లో తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్), స్థిరాస్తి, మైనింగ్, నిర్మాణ, ఎగుమతులు, ట్రస్ట్‌లు, గ్రూప్‌లు, హెల్త్‌కేర్, ఫైనాన్స్ సంస్థలున్నాయి.

## బీఏ ద్వితీయ సంవత్సర పాఠ్యాంశంగా ఆరెస్సెస్ చరిత్ర

నాగ్‌పుర్: ఆరెస్సెస్ చరిత్ర....'జాతి నిర్మాణం'లో పాత్ర అంశాన్ని మహారాష్ట్రలోని ఓ విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళికలో అంశంగా చేర్చారు. 'ది రాష్ట్రసంత్ తుకాడోజీ మహారాజ్ నాగ్‌పుర్ యూనివర్సిటీ' పరిధిలో బీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేకంగా ఆరెస్సెస్ చరిత్రను పాఠ్యాంశంగా నిర్దేశించినట్లు అభిజ్ఞవర్గాలు వెల్లడించాయి.

## అమెరికన్ కాంగ్రెస్ ముందుకు కీలక 'గ్రీన్‌కార్డు' బిల్లు!

భారత ఐటీ నిపుణులకు ఒనగూరనున్న ప్రయోజనం

వాషింగ్టన్: కీలకమైన 'గ్రీన్‌కార్డు' జారీపై విధించిన పరిమితి రద్దుకు సంబంధించిన బిల్లుపై అమెరికన్ కాంగ్రెస్‌లో ఓటింగ్ జరగనుంది. ఈ బిల్లుకు ఆమోదం లభిస్తే వేలాది భారతీయ ఐటీ రంగ నిపుణులకు ప్రయోజనం చేకూరవచ్చు. శాశ్వత నివాస, ఉద్యోగ వసతికి వీలుకల్పించే గ్రీన్ కార్డుల జారీపై ఉన్న ఏడు శాతం పరిమితిని తొలగించే ఈ బిల్లుపై బుధవారం ఓటింగ్ జరగనుంది. ఈ బిల్లుకు రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీలకు చెందిన 310 మందికి పైగా ప్రజాప్రతినిధులు గట్టిగా మద్దతునిస్తున్న విషయం గమనార్హం.

# ఉగ్రవాదంపై ఉక్కు పాదం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

దిల్లీ: ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి లోక్‌సభలో తెలిపారు. ఉగ్ర కార్యకలాపాలను తాము ఏమాత్రం సహించడం లేదని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను భద్రతా బలగాలు గణనీయంగా ఏరిపారేస్తున్నాయని పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో భద్రతా పరిస్థితులు మెరుగుపడ్డాయని కూడా ప్రభుత్వం రాతపూర్వకంగా వెల్లడించింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపిన తర్వాత సరిహద్దుల్లో చొరబాట్లు 43 శాతం మేర తగ్గాయని తెలిపింది.

- యూపీయే ప్రభుత్వం 2008లో రూ.70 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత మనదేశంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి పురుషోత్తమ్ రూపాలా తెలిపారు. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. రైతులు కానివారికి కూడా అప్పట్లో యూపీయే ప్రభుత్వం రుణమాఫీ చేసిందని ఓ ఆడిట్‌లో తేలిందన్నారు.
- భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ), కేంద్ర గిడ్డంగుల సంస్థ(సీడబ్ల్యూసీ) గిడ్డంగుల నుంచి ఆహార ధాన్యాలు మాయం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆహారం, వినియోగదారుల వ్యవహారాల మంత్రి రాంవిలాస్ పాస్వాన్ తెలిపారు. గిడ్డంగుల వద్ద సీసీటీవీ కెమెరాలు, భారీ లైట్లు, పటిష్ఠ కంచెలను ఏర్పాటుచేశామని చెప్పారు.
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్‌బీవై), 'పునర్నిర్మిత వాతావరణ ఆధారిత పంట బీమా

### లోక్‌సభ సమాచారం

యోజన(ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)' పథకాల కింద 2018 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 80 లక్షలమంది రైతులకు రూ.9,046 కోట్ల పంట బీమా చెల్లించినట్లు ప్రభుత్వం తెలిపింది.

- కొన్ని దేశాల్లో ప్రభుత్వ సంస్థలు, ప్రజలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్లతో దాడులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రభుత్వం పేర్కొంది. మనదేశంలో అలాంటి దాడుల ముప్పును నివారించేందుకుగాను తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.
- విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని(ఎఫ్‌సీఆర్‌ఏ) దుర్వినియోగం చేసినందుకుగాను గత మూడేళ్లలో ఐదు స్వచ్ఛంద సంస్థలపై కేసులు నమోదు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## పరువు నష్టం కేసుల్లో రాహుల్‌కు సమన్లు

అహ్మదాబాద్: పరువు నష్టం దావాలకు సంబంధించి విచారణకు హాజరు కావాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి గుజరాత్‌లోని రెండు న్యాయస్థానాలు సమన్లు జారీ చేశాయి. ఆగస్టు 9న హాజరు కావాలని అహ్మదాబాద్‌లోని అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సమన్లు ఇచ్చింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను 'హత్య కేసు నిందితుడి'గా సంబోధించడంపై స్థానిక భాజపా నేత ఈ దావాను వేశారు. ఈ కేసులో మే 1న ఒకసారి రాహుల్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఆయన ఎంపీ కావడంతో లోక్‌సభ స్పీకర్ ద్వారా వాటిని జారీ చేశారు. అయితే ఈ అంశంలో జోక్యం చేసుకోవడానికి స్పీకర్ నిరాకరించడంతో సమన్లు తిరిగొచ్చాయి. అలాగే 'దొంగలందరి ఇంటి పేరు మోదీ' అంటూ చేసిన వ్యాఖ్యలపై జులై 16న హాజరు కావాల్సిందిగా సూరత్‌లోని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సమన్లు ఇచ్చారు.

## దుబాయ్‌లో ఇద్దరు భారతీయులకు జాక్‌పాట్

దుబాయ్: దుబాయ్‌లో నివసిస్తున్న ఇద్దరు భారతీయులను అదృష్టం వరించింది. 'దుబాయ్ డ్యూటీ ఫ్రీ మిలీనియం మిలియనీర్' లాటరీలో వారు మంగళవారం సుమారు రూ.7 కోట్ల చొప్పున గెల్చుకున్నారు. లాటరీ విజేతల్లో.. జయ గుప్తా(71) దుబాయ్ కేంద్రంగా వ్యాపారం చేస్తున్నారు. రవి రామ్‌చంద్ బచని(37) దుబాయ్‌లో వస్త్రాల వ్యాపారం చేస్తున్నారు.

# కుక్కలను చంపబోతే.. పులులు బలి!

- 3 పులుల మృతిపై వీడిన మిస్టరీ

బల్లార్ష - న్యూస్‌టుడే

చంద్రపూర్ ప్రాంతం (మహారాష్ట్ర) చిమూర్ అటవీ క్షేత్రంలోని శంకరాపూర్ వద్ద సోమవారం చనిపోయిన మూడు పులుల మిస్టరీ వీడింది. మెటెపార్ గ్రామంలోని పాండురంగ అనే రైతు..కుక్కలను చంపేందుకు వీలుగా చనిపోయిన ఆవుదూడపై విషం చల్లాడని, అది తినడం వల్లనే పులులు మృతిచెందాయని అటవీశాఖ అధికారుల విచారణలో తేలింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో ప్రవేశపెట్టారు. అతడికి న్యాయస్థానం ఈ నెల 12 వరకు రిమాండ్ విధించింది. పాండురంగ తన వ్యవసాయ భూమిలో ఆవులను పెంచుకుంటున్నాడు. ఆ పొలంలోకి గ్రామానికి చెందిన కొన్ని పెంపుడు కుక్కలు వచ్చి, ఆవుదూడపై దాడిచేసి చంపేశాయి. ఆగ్రహించిన అతడు మృతిచెందిన ఆవుదూడపై విషం పోసి వచ్చాడు. ఆ గ్రామం తాడోబా అభయారణ్యాలకు సమీపంలో ఉండటంతో పులి తన ఎనిమిది, తొమ్మిది నెలల పిల్లలతో ఆహారం కోసం సంచరిస్తూ వచ్చింది. ఆకలితో ఉన్న అది తన పిల్లలతో పాటు ఆవుదూడ మాంసాన్ని తింది. విషప్రభావంతోనే అవి మూడూ మృతి చెందాయని ధ్రువపడింది. అటవీ శాఖమంత్రి సుధీర్ విచారణకు ఆదేశించడంతో, అటవీ అధికారులు రంగంలోకి దిగడం వల్ల అసలు విషయం వెలుగులోకి వచ్చిందని బ్రహ్మపురి డీఎఫ్‌వో కులరాజ్‌సింగ్ తెలిపారు.



### వీధికుక్కల వధ.. పూడ్చివేత

నల్గొండ జిల్లా చందంపేట మండలం తెల్‌దేవరపల్లిలో మంగళవారం 50కిపైగా వీధి కుక్కలను చంపించి, సమీప నక్కలగండి ప్రాజెక్టు వద్ద గుంతలో ఖననం చేయించారు. పిచ్చికుక్కల స్వైర విహారంపై బాధితుల నుంచి ఫిర్యాదులందడంతో, పంచాయతీ పాలకవర్గం బాధ్యతగా ఈ చర్య చేపట్టామని సర్పంచి పాపానాయక్ చెబుతున్నారు.

- చందంపేట, న్యూస్‌టుడే

## 4 కాలుష్యకారక కంపెనీల మూసివేత

ఈనాడు, హైదరాబాద్: కాలుష్య నియంత్రణలో కొన్ని పరిశ్రమలు నిబంధనల్ని బేఖాతరు చేస్తున్నాయి. అధికారుల తనిఖీల్లో వెల్లడైన లోపాల్ని సవరించుకోకుండా యథావిధిగా కాలుష్యాన్ని వదులుతున్నాయి. స్థానికుల నుంచి పదేపదే ఫిర్యాదులు రావడంతో జాతీయ హరిత న్యాయస్థానం(ఎన్జీటీ) కమిటీ రంగంలోకి దిగింది. మరోవైపు పీసీబీ సభ్యకార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అనిల్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. మొత్తంగా నాలుగు పరిశ్రమలకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మూసివేత ఆదేశాలు జారీచేసింది. యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంతంలో పరిశ్రమల కారణంగా కాలుష్య సమస్య అధికంగా ఉంది. సభ్యకార్యదర్శి అనిల్‌కుమార్ తనిఖీల్లో ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు పీసీబీ వర్గాలు తెలిపాయి. బృందావన్ లేబొరేటరీస్, హజెలో కంపెనీలకు మూసివేత ఆదేశాలు ఇచ్చినట్లు కాలుష్య నియంత్రణ మండలి నల్గొండ ప్రాంతీయ ఇంఛార్జి అధికారి భిక్షపతి 'ఈనాడు'తో పేర్కొన్నారు. వీటితో పాటు చౌటుప్పల్‌లో మారుతి కాటెక్స్ టెక్స్‌టైల్స్, బొమ్మలరామారంలోని ఎస్‌డీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలకు నిబంధనల ఉల్లంఘన కింద మూసివేత ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. బొమ్మల రామారంలోని పరిశ్రమపై ఎన్జీటీ కమిటీ ఇచ్చిన సిఫార్సు మేరకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.



## ఈ కోహ్లీ, ధోనీలను తినేయవచ్చు!

అసలే క్రికెట్ వరల్డ్‌కప్ నడుస్తోంది. భారత్‌లో అందునా పశ్చిమబెంగాల్‌లో క్రికెట్ అంటే ప్రాణం పెట్టే అభిమానులు కోకొల్లలు. సరిగ్గా ఈ అంశాన్నే తమ వ్యాపారానికి సరికొత్త అవకాశంగా మలచుకోవాలని భావించింది హవ్‌డాలోని ఓ మిఠాయి దుకాణం. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ, వికెట్ కీపర్ మహేంద్ర సింగ్ ధోనీల నిలువెత్తు శిల్పాలను ఇలా మిఠాయితో రూపొందించింది. ఇందులో భాగంగా మంగళవారం దుకాణం సిబ్బంది తుది మెరుగులు దిద్దుతున్నప్పటిదే ఈ చిత్రం!

సెన్సెక్స్ ▲ 10
38731

నిఫ్టీ ▼ 03
11556

డోజోన్స్ 26734 ▼ 72 | నాస్‌డాక్ 8129 ▲ 31

అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

రూపాయి 68.51 ▲ 15 పైసలు (ఒక అమెరికా డాలరుకు)

ముడి చమురు 64.25 ▲ (బ్రెంట్ ధర డాలర్లలో)




## ఘనం (+)

| నిఫ్టీ | 9న | మార్పు% |
|---|---|---|
| BAJAJ FINANCE | 3603.10 | 5.56 |
| SUN PHARMA | 386.40 | 5.34 |
| INDIAN OIL CORP | 151.40 | 5.10 |
| BAJAJ FINSERV | 7855.40 | 3.46 |
| HERO MOTOCORP | 2444.10 | 2.69 |
| GRASIM | 910.95 | 2.52 |
| L & T | 1526.60 | 2.43 |

## గ్రహణం (-)

| నిఫ్టీ | 9న | మార్పు% |
|---|---|---|
| TITAN COMPANY | 1098.95 | -12.26 |
| UPL | 640.05 | -3.33 |
| YES BANK | 91.35 | -1.93 |
| TCS | 2133.35 | -1.93 |
| HCL TECH | 1020.75 | -1.76 |
| ITC | 273.10 | -1.57 |
| MARUTI SUZUKI | 5945.45 | -1.54 |

## విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)



| కరెన్సీ | కొనుగోలు | అమ్మకం | కరెన్సీ | కొనుగోలు | అమ్మకం |
|---|---|---|---|---|---|
| అమెరికా డాలరు | 62.50 | 72.47 | బ్రహెయిన్ దీనార్ | 169.17 | 193.55 |
| పౌండ్ స్టెర్లింగ్ | 78.18 | 90.68 | కువైట్ దీనార్ | 186.76 | 232.18 |
| యూరో | 70.09 | 81.27 | ఒమన్ రియాల్ | 165.54 | 189.63 |
| జపనీస్ యెన్/100 | 57.46 | 66.64 | సౌదీ రియాల్ | 16.62 | 19.70 |
| ఆస్ట్రేలియా డాలరు | 43.49 | 50.32 | యూఏఈ దిర్హమ్ | 17.01 | 19.89 |
| సింగపూర్ డాలరు | 45.94 | 54.41 | మలేషియా రింగిట్ | 14.78 | 18.16 |
| థాయ్ బాత్/100 | 202.72 | 242.37 | చైనీస్ యువాన్ | 7.06 | 11.45 |




# ఇండిగో ప్రమోటర్ల విభేదాలు బహిర్గతం

- గవర్నెన్స్ లోపాలపై రాహుల్ భాటియా ఆరోపణలు
- ఈనెల 19లోగా బదులిస్తాం: ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్

**దిల్లీ:** ఇండిగో ప్రమోటర్లయిన రాహుల్ భాటియా, రాకేశ్ గంగ్వాల్‌ల మధ్య విభేదాలు బహిర్గతం అయ్యాయి. సంస్థలో ఏడాదికాలంగా లుకలుకలు ప్రారంభమైనా, సంస్థ కొట్టివేస్తూ వచ్చింది. అయితే సంస్థలో తీవ్రమైన పాలనా (గవర్నెన్స్ )లోపాలున్నాయని, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ జోక్యం చేసుకోవాలని కోరుతూ రాకేశ్ గంగ్వాల్ మంగళవారం లేఖ రాయడంతో, వ్యవహారం తేటతెల్లమైంది. కిళ్లీ కొట్టులో కూడా మరింత నాణ్యంగా వ్యవహారాలు నడుస్తాయని గంగ్వాల్ వ్యాఖ్యానించారు. 'పాలనలో ఉన్నత ప్రమాణాలకు కట్టుబడి ఉండటం వల్లే సంస్థ ప్రస్తుత స్థాయికి చేరింది. ఇప్పుడా ప్రధాన సూత్రాలు, విలువలు పక్కదోవ పడుతున్నాయి' అని గంగ్వాల్ ఆరోపించారు. 'సహ వ్యవస్థాపకుడైన రాహుల్ భాటియా, ఆయన సంస్థలు పాలుపంచుకున్న కొన్ని లావాదేవీలు ప్రశ్నించదగినవిగా ఉన్నాయని, చట్టాలను ఉల్లంఘిస్తున్నారని' సెబీకి రాసిన లేఖలో గంగ్వాల్ ఆరోపించారు. 'వాటాదార్ల ఒప్పందం వల్ల, ఇండిగోపై రాహుల్‌కు దీర్ఘకాల నియంత్రణ ఏర్పడింది. రాహుల్ సంబంధీకుల చర్యల వల్ల అవాంఛిత పరిణామాలు తలెత్త వచ్చు. సమర్థ నివారణ చర్యలు తీసుకోవాలి' అని కోరారు. ఇదే లేఖను ప్రధాని, ఆర్థిక, పౌరవిమానయాన, వాణిజ్య శాఖల మంత్రులకూ పంపారు.

### 19లోగా సమాధానం ఇవ్వాలి

'గంగ్వాల్ నుంచి తమ డైరెక్టర్ల బోర్డుకు లేఖ అందిందని, ఆ లేఖపై ఈనెల 19 లోగా కంపెనీ వివరణ ఇవ్వాలని సెబీ కోరిందని' స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇంటర్‌గ్లోబ్ సమాచారం ఇచ్చింది. వాస్తవానికి కంపెనీ ప్రమోటర్ల మధ్య విభేదాలు తలెత్తాయని వార్తలు రావడంతో గత మే నెల నుంచే సెబీ దృష్టి సారించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

✦ ఇంటర్‌గ్లోబ్ వాటాదార్ల అసాధారణ సమావేశం నిర్వహించాలని కోరుతూ బోర్డుకు గంగ్వాల్ గతంలోనే నోటీస్ ఇవ్వగా, జూన్ 12న భాటియా వ్యతిరేకించారు. అంతర్గత అజెండాతో గంగ్వాల్ చేసిన సహేతుకం కాని డిమాండ్లను ఐజీఈ గ్రూప్ ఒప్పుకోవడం లేదని తెలిపారు.

# ప్రయోగ ఫలితాలు ఆలస్యం

## అల్జీమర్స్ ఔషధంపై సువెన్ లైఫ్

**ఈనాడు, హైదరాబాద్:** అల్జీమర్స్ వ్యాధిగ్రస్తులకు చికిత్సలో వినియోగించేదిగా హైదరాబాద్‌కు చెందిన సువెన్ లైఫ్‌సైన్సెస్ అభివృద్ధి చేస్తున్న మసుపిర్డైన్ (సువెన్- 502) ఔషధంపై నిర్వహిస్తున్న రెండో దశ (ఫేజ్-2) ప్రయోగ ఫలితాలు ఇంతకు ముందు అనుకున్న సమయానికి వెల్లడి కావటం లేదు. వాస్తవానికి ఈ ప్రయోగ ఫలితాలను ఈ నెల 17న యూఎస్‌లోని లాస్ ఏంజెలిస్‌లో జరిగే అల్జీమర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ సదస్సు (ఏఏఐసీ) లో వెల్లడించాలని సువెన్ లైఫ్‌సైన్సెస్ యాజమాన్యం భావించింది. అరిసెప్ట్ (డోనెపెజిల్), నమెండా (మెమంటైన్) ఔషధాలను వినియోగిస్తున్న అల్జీమర్స్ వ్యాధిగ్రస్తులకు రెండు డోసుల్లో సువెన్ లైఫ్‌సైన్సెస్‌కు చెందిన మసుపిర్డైన్‌ను ఇచ్చి ఫలితాలను విశ్లేషిస్తున్నారు. ఈ పరీక్షలు అనుకున్న సమయానికి పూర్తి కాలేదని, అందువల్ల అనుకున్నట్లుగా అల్జీమర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ సదస్సులో ఈ సమాచారాన్ని వెల్లడించలేని పరిస్థితి ఉన్నట్లు సువెన్ లైఫ్‌సైన్సెస్ మంగళవారం ఇక్కడ వెల్లడించింది. సాంకేతిక కారణాల వల్ల ఈ జాప్యం చోటుచేసుకున్నట్లు పేర్కొంది.

# బీఎస్ఎన్ఎల్ సీఎండీగా ప్రవీణ్ కుమార్ పూర్వార్



**దిల్లీ:** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా ప్రవీణ్ కుమార్ పూర్వార్ నియమితులయ్యారు. ప్రస్తుతం పూర్వార్ మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (ఎంటీఎన్ఎల్) సీఎండీగా వ్యవహరిస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ సీఎండీగా అయిదేళ్ల పాటు పనిచేస్తారని వ్యక్తిగత వ్యవహారాలు చూసే మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 30న పదవీ విరమణ చేసిన అనుపమ్ శ్రీవాస్తవా స్థానాన్ని పూర్వార్ భర్తీ చేయనున్నారు.

# భెల్ ఛైర్మన్‌గా నళిన్ సింఘాల్ బాధ్యతలు



**దిల్లీ:** భెల్ ఛైర్మన్, ఎండీగా నళిన్ సింఘాల్ బాధ్యతలు స్వీకరించారు. గత నెల 30న పదవీ విరమణ చేసిన ఎంవీ గౌతమ స్థానాన్ని ఆయన భర్తీ చేశారు. ఇంతకు ముందు సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఛైర్మన్, ఎండీగా సింఘాల్ పనిచేశారు. సింఘాల్ పదవీ కాలం 2023 అక్టోబరు వరకు ఉంది. ఐఐటీ దిల్లీ, ఐఐఎం కలకత్తాల్లో విద్యాభ్యాసం చేసిన ఆయన, బ్రిటన్‌లోని లీడ్స్ యూనివర్సిటీ నుంచి ట్రాన్స్‌పోర్ట్ ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 2013లో సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ బాధ్యతలు చేపట్టే సమయానికి, సంస్థ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. గత ఆరేళ్లలో కంపెనీని లాభాల బాట పట్టించడంలో సింఘాల్ కీలక పాత్ర పోషించారు. ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్, కాంకర్, ఐఆర్‌సీటీసీ, సీఈఓ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో అనేక పదవులను నిర్వహించారు.



'కొత్త ఆర్థిక సంవత్సరాన్ని స్థిరంగా ప్రారంభించాం. వృద్ధి, మార్పు దిశగా చర్యలు చేపట్టడంపై క్లయింట్లు వ్యయాలను కొనసాగిస్తున్నారు. ఆర్డర్ల బుక్ పటిష్ఠతకు, మరిన్ని కాంట్రాక్టులను చేజిక్కించుకునేందుకు ఈ పరిణామం దోహదం చేస్తోంది'.

– రాజేశ్ గోపీనాథన్, సీఈఓ, ఎండీ, టీసీఎస్

# టీసీఎస్ లాభం రూ.8,131 కోట్లు

- ఏప్రిల్- జూన్‌లో 10.8% వృద్ధి
- 42% పెరిగిన డిజిటల్ విభాగం ఆదాయం

**ముంబయి:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మిశ్రమ ప్రదర్శనను కనబర్చింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి ప్రకటించిన లాభం అంచనాలకు తగ్గట్లుగానే ఉన్నప్పటికీ.. ఆదాయం మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. ఏకీకృత ప్రాతిపదికన సమీక్ష త్రైమాసికంలో టీసీఎస్ రూ.8,131 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కిందటేడాది ఇదే సమయంలో నమోదైన రూ.8,126 కోట్లతో పోలిస్తే లాభం 10.8% పెరిగింది. ఆదాయం 11.4 శాతం వృద్ధితో రూ.34,261 కోట్ల నుంచి రూ.38,172 కోట్లకు చేరింది.

డాలర్ల రూపేణా ఆదాయం త్రైమాసిక ప్రాతిపదికన 1.6% పెరిగి 5,485 మిలియన్ డాలర్లకు చేరింది. స్థిర కరెన్సీ ప్రకారం కూడా ఆదాయంలో 10.6% వృద్ధి నమోదైంది. వరుసగా నాలుగో త్రైమాసికంలోనూ రెండంకెల వృద్ధి నమోదుకావడం గమనార్హం. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి టీసీఎస్ ప్రకటించిన ఫలితాల్లో మరికొన్ని ముఖ్యాంశాలు ఇలా..

✦ విభాగాల వారీగా చూస్తే.. లైఫ్‌సైన్సెస్, ఆరోగ్య సంరక్షణ విభాగ ఆదాయం 18.1% పెరిగింది. బ్యాంకింగ్, ఆర్థిక సేవల విభాగంలో 9.2%, రిటైల్‌లో 7.9%, కమ్యూనికేషన్స్, మీడియాలో 8.4%, సాంకేతికత, సేవల విభాగంలో 7.8%, తయారీ విభాగంలో 5.5% చొప్పున అన్ని విభాగాల్లోనూ స్థిరమైన వృద్ధి నమోదైందని టీసీఎస్ వెల్లడించింది.

✦ టీసీఎస్ కార్యకలాపాల ఆదాయం బ్రిటన్ విపణిలో అత్యధికంగా 16% పెరిగింది. భారత్ ఆదాయంలో 15.9% వృద్ధి నమోదుకాగా.. ఐరోపా విపణుల్లో 15% వృద్ధి ఉంది. ఆదాయపరంగా ఇతర విపణుల్లోనూ టీసీఎస్ మెరుగ్గానే రాణించింది. ఉత్తర అమెరికాలో 7.7%, ఆసియా పసిఫిక్ విపణిలో 9.5%, లాటిన్ అమెరికాలో 6.4% చొప్పున వృద్ధి నమోదైందని టీసీఎస్ పేర్కొంది.

✦ వలసల రేటు 11.3 శాతంగా నమోదైంది.

✦ జూన్ త్రైమాసికానికి రూ.1 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.5 (500%) డివిడెండును ప్రకటించింది.

బీఎస్ఈలో టీసీఎస్ షేరు 2.05% నష్టంతో రూ.2131.45 వద్ద ముగిసింది.

**కొత్త ఉద్యోగులు: 12,356**
గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా సమీక్ష త్రైమాసికంలో కొత్తగా 12,356 మందిని సంస్థ నియమించుకుంది. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 4,36,641కి చేరింది.

**ఆర్డర్లు: 5.7 బి.డాలర్లు**
సమీక్ష త్రైమాసికంలో 5.7 బి. డాలర్ల విలువైన ఆర్డర్లను చేజిక్కించుకుంది. ఏడాదిక్రితంతో పోలిస్తే ఈ విలువ 25% అధికం. అలాగే 86 పేటెంట్లకు దరఖాస్తు చేసుకుంది.

**డిజిటల్ ఆదాయ వృద్ధి: 42.1%**
టీసీఎస్ మొత్తం ఆదాయంలో 32.2 శాతం వాటా డిజిటల్ విభాగానిదే. ఈ డిజిటల్ విభాగ ఆదాయంలో 42.1 శాతం వృద్ధి నమోదైంది.

# రూ.153 పడిపోయింది

**ముంబయి:** టైటన్ షేరు గత మూడేళ్లలో ఎన్నడూ లేనంతగా దారుణ పతనాన్ని చవి చూసింది. ఇంట్రాడేలో ఏకంగా 14 శాతానికి పైగా నష్టపోయింది. వినియోగ గిరాకీ తగ్గడంతో జూన్ త్రైమాసికంలో విక్రయాలు నెమ్మదించాయని కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో మదుపర్లు విక్రయాలకు తెగబడ్డారు. 'స్థూల ఆర్థిక పరిస్థితులతో వినియోగంపై ప్రభావం పడింది. పసిడి ధరలు బాగా పెరగడంతో, ముఖ్యంగా జూన్‌లో ఆ ప్రభావం ఆభరణాల రంగం వృద్ధిపై బాగా కనిపించింద'ని టైటన్ కంపెనీ పేర్కొంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ సాధించిన మొత్తం ఆదాయంలో 80 శాతం వాటా ఆభరణాల విభాగం నుంచే రావడం గమనార్హం. అయితే జూన్ త్రైమాసికంలో పసిడి ధరలు పెరగడం, వినియోగం తగ్గడంతో ఈ వ్యాపారం 13 శాతం తక్కువగా వృద్ధి నమోదు చేసింది. ఈ పరిణామాలను పరిగణలోకి తీసుకున్న మదుపర్లు విక్రయాలకే మొగ్గు చూపారు.

✦ గత కొన్ని త్రైమాసికాలుగా కంపెనీ గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తుండటంతో మదుపర్లు దూకుడుగా తమ పోర్ట్‌ఫోలియోలకు ఈ షేర్లను జత చేసుకుంటూ వచ్చారు. అయితే ఒక్కసారిగా కంపెనీ చేసిన ప్రకటనతో ఏం చేయాలో పాలుపోక అమ్మకాలకు దిగారు.




✦ విదేశీ మదుపర్లు జనవరి-మార్చి త్రైమాసికంలో 78 బేసిస్ పాయింట్ల మేర తమ వాటా పెంచుకున్నారు.

✦ అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థలు క్రెడిట్ సూయిజ్, హెచ్ఎస్‌బీసీ గ్లోబల్ మార్కెట్స్, మోర్గాన్ స్టాన్లీ టైటన్ షేరు రేటింగ్‌ను తగ్గించడంతో షేరు పతనానికి దారి తీసింది.

✦ బ్యాంక్ ఆఫ్ మెరిల్ లించ్ మాత్రం ఈ షేరుపై ఆశావాద దృక్పథాన్ని వ్యక్తం చేసింది. జూన్ త్రైమాసికంలో విక్రయాలు తగ్గినా, తర్వాత త్రైమాసికాల్లో పుంజుకొని బలమైన వృద్ధి నమోదు చేస్తుందని అంచనా వేసింది.

✦ దిగుమతి సుంకం పెంపుతో ఆభరణాల ధరలు పెరిగి, వినియోగం తగ్గే అవకాశం ఉండటంతో విక్రయాల పరిమాణంపై ప్రభావం పడొచ్చని దోలత్ కేపిటల్ మార్కెట్ రీసెర్చ్ అంచనా వేసింది. అయితే దీర్ఘకాలంలో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, టైటన్ షేరు విలువ బాగా పెరిగే అవకాశం ఉందని తేల్చింది.

బీఎస్ఈలో మంగళవారం టైటన్ షేరు 12.26% నష్టంతో రూ.1,099.10 వద్ద ముగిసింది.

# రోజంతా ఊగిసలాటే

- మెరిసిన ఆర్ఐఎల్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్
- తోడైన సన్ ఫార్మా, హీరో మోటోకార్ప్
- స్వల్పంగా లాభపడ్డ సెన్సెక్స్

సూచీలు మిశ్రమంగా కదలాడాయి. సెన్సెక్స్ సానుకూలంగా ముగియగా, నిఫ్టీ ప్రతికూలంగా స్థిరపడింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 378 పాయింట్ల మేర ఊగిసలాడింది. బడ్జెట్ ప్రభావంతో గత శుక్రవారం, సోమవారం షేర్లను చితక్కొట్టిన సంగతి తెలిసిందే. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్ షేర్లలో మంగళవారం ట్రేడింగ్‌లో రికవరీ రావడంతో సెన్సెక్స్ 10 పాయింట్ల లాభంతో ముగిసింది. నిఫ్టీ మాత్రం 3 పాయింట్ల నష్టాన్నే మూటగట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో మిగులు నిధులు, ద్రవ్య లభ్యత ప్రభావం రేట్ల కోతను సులభతరం చేయకపోవచ్చని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చేసిన ప్రకటన మార్కెట్‌కు రుచించలేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రపంచ వృద్ధిపై ఆందోళన, వాణిజ్య వివాదాల నడుమ ఆదాయ అంచనాలపై నెలకొన్న అనుమానాలతో ఐటీ షేర్లు డీలా పడ్డాయి. అంతర్జాతీయ సూచీలకొస్తే ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఐరోపా మార్కెట్లు ప్రతికూలంగా ప్రారంభయ్యాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 15 పైసలు లాభపడి 68.51 వద్ద ముగిసింది.




సెన్సెక్స్ ఉదయం 38,754.47 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకున్న సూచీ 38,435.87 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసింది. తర్వాత వచ్చిన స్వల్ప కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో 38,814.23 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 10.25 పాయింట్ల లాభంతో 38,730.82 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 మాత్రం 2.70 పాయింట్ల నష్టంతో 11555.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచీ 11,582.55-11,461.00 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 16 లాభాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్ అత్యధికంగా 5.52 శాతం లాభపడింది. సన్ ఫార్మా 5.28%, హీరో మోటోకార్ప్ 2.56%, ఎల్అండ్‌టీ 2.44%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.20%, పవర్‌గ్రిడ్ 1.61%, భారతీ ఎయిర్‌టెల్ 1.58%, ఇండస్ఇండ్ బ్యాంక్ 1.11%, ఎస్‌బీఐ 1.10%, టాటా మోటార్స్ 0.71% చొప్పున లాభపడ్డాయి. టీసీఎస్ అత్యధికంగా 2.05 శాతం నష్టపోయింది. యెస్ బ్యాంక్ 1.88%, హెచ్‌సీఎల్ టెక్ 1.71%, ఐటీసీ 1.53%, ఏషియన్ పెయింట్స్ 1.44%, మారుతీ సుజుకీ 1.43%, హెచ్‌డీఎఫ్‌సీ 1.25%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.20%, కోటక్ బ్యాంక్ 0.84%, హెచ్‌యూఎల్ 0.79%, టెక్ మహీంద్రా 0.73% మేర నష్టపోయాయి. రంగాల వారీ సూచీలకొస్తే మన్నికైన వినిమయ వస్తువుల సూచీ 6.76 శాతం నష్టపోయింది. ఐటీ, ఎఫ్ఎంసీజీ, టెక్ రంగాలు 0.98 శాతం వరకు నష్టపోయాయి. స్థిరాస్తి, ఆరోగ్య సంరక్షణ, ఇంధన, భారీ యంత్ర పరికరాలు, చమురు-గ్యాస్, విద్యుత్తు రంగాలు 2.81 శాతం మేర లాభపడ్డాయి. బీఎస్ఈలో 1,172 షేర్లు లాభపడగా, 1,270 షేర్లు నష్టాల్లో ముగిశాయి. 160 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

# 11 ఏళ్లు.. 44,016 మోసాలు

## రూ.1.85 లక్షల కోట్ల మేర కుచ్చుటోపీ

**దిల్లీ:** దేశంలో జరుగుతున్న ఆర్థికపరమైన నేరాలు విస్తుగొలుపుతున్నాయి. 2008-09 మొదలు గత 11 సంవత్సరాల్లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు నమోదు చేసిన మోసాల కేసులు 44,016 కాగా వీటికి సంబంధించి మొత్తం రూ.1,85,625 కోట్లని కేంద్రం మంగళవారం రాజ్యసభకు తెలిపింది. 2016-17 ఏడాదిలో అత్యధికంగా రూ.25,883.99 కోట్ల మేర అక్రమాలు జరిగాయి. దీనికి సంబంధించి 3,927 కేసులు నమోదయ్యాయని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

2012-13లోనూ 4,504 కేసులకు సంబంధించి రూ.24,819.36 మేర మోసాలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఫిర్యాదు చేశాయి. ఆర్థిక నేరాలకు పాల్పడి విదేశాలకు పారిపోయే నిందితుల ఆస్తుల స్వాధీనానికి చట్టం తీసుకొచ్చిన తర్వాత, మరికొన్ని కఠిన చర్యలకు ఉపక్రమించటంతో బ్యాంకులను మోసగించే కేసులు తగ్గుముఖంపట్టాయని మంత్రి వివరించారు.



## కోడిగుడ్లు: 9న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 429 | వరంగల్ | 432 |
| చిల్లరగా(ఒక గుడ్డు) | 4.90 | విశాఖపట్నం | 444 |
| బెంగళూరు | 455 | చెన్నై | 475 |
| 10వ తేదీకి... | | చిత్తూరు | 468 |
| విజయవాడ/గోదావరి | 420 | నమక్కల్ | 465 |

# గృహ నిర్మాణాల జోరు

## హైదరాబాద్‌లో కొత్త ప్రాజెక్టుల విభాగంలో 47 శాతం వృద్ధి



**ఈనాడు, హైదరాబాద్:** దేశంలోని ఇతర ప్రధాన నగరాల కంటే మిన్నగా హైదరాబాద్‌లో గృహ నిర్మాణాల జోరు కొనసాగుతోంది. ఈ ఏడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో కొత్త గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో 47 శాతం వృద్ధి నమోదైనట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ అయిన నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. 2019 కేలండర్ ఏడాది ప్రథమార్థానికి రూపొందించిన 'ఇండియా రియల్ ఎస్టేట్' నివేదికను ఈ సంస్థ మంగళవారం ఇక్కడ విడుదల చేసింది. దీని ప్రకారం హైదరాబాద్‌లో 2019 ప్రథమార్థంలో 8,334 ఇళ్ల (ఇండిపెండెంట్ గృహాలు, అపార్ట్‌మెంట్లు) విక్రయాలు జరిగాయి. ఇదే కాకుండా దాదాపు 150- 200 కొత్త ప్రాజెక్టులు పర్యావరణ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి.

ఈ ఏడాది ప్రథమార్థంలో నమోదైన ఇళ్ల విక్రయాల్లో 63 శాతం కొండాపూర్, రాయదుర్గం, మణికొండ-పుప్పాలగూడ తదితర ప్రాంతాలు ఉన్న పశ్చిమ హైదరాబాద్‌లో జరిగాయి. అయితే కొత్త నిర్మాణాల్లో వృద్ధి మాత్రం నగరానికి ఉత్తర ప్రాంతాల్లో అధికంగా ఉంది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ప్రాజెక్టుల్లో ఒక్కో యూనిట్ ధర రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల విలువ చేసే ఇళ్ల సంఖ్య అధికంగా ఉంది. అమ్మకానికి సిద్ధంగా ఉన్న యూనిట్ల సంఖ్య హైదరాబాద్‌లో తగ్గిపోయింది. ఈ ఏడాది ప్రథమార్థంలో ఇటువంటివి 4,265 యూనిట్లు ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదేకాలంతో పోల్చితే ఇది 67 శాతం తక్కువ.

**నైట్ ఫ్రాంక్ నివేదిక**

ఆఫీసు స్థలం లావాదేవీలు కూడా హైదరాబాద్‌లో ఆకర్షణీయంగా ఉన్నట్లు ఈ నివేదిక విశ్లేషించింది. ఇందులో ఐటీ/ ఐటీఈఎస్ రంగాలకు చెందిన కంపెనీల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ ఏడాది ప్రథమార్థంలో పూర్తయిన ఆఫీసు స్థల నిర్మాణాలు అంతకు ముందు ఏడాది ఇదేకాలంతో పోల్చితే 129 శాతం అధికమని పేర్కొంది. దాదాపు 3.7 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థల నిర్మాణాలు పూర్తయినట్లు వివరించింది. ఆఫీసు స్థలానికి ఒకప్పుడు మాదాపూర్‌లో అధిక డిమాండ్ ఉండగా, ఇప్పుడు ఆ స్థానాన్ని రాయదుర్గం ఆక్రమించింది. సమీప భవిష్యత్తులో కోకాపేట, నానక్‌రామ్‌గూడ, పుప్పాలగూడ ప్రాంతాల్లో అధికంగా ఆఫీసు స్థలం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు ఈ నివేదిక విశ్లేషించింది.

హైదరాబాద్‌లో అటు ఆఫీసు స్థలం విషయంలో, ఇటు ఇళ్ల నిర్మాణాల పరంగా మార్కెట్ ఆకర్షణీయంగా ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ హైదరాబాద్ బ్రాంచ్ డైరెక్టర్ శాంసన్ ఆర్థర్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఇక్కడ అద్దెలు కూడా బాగా పెరిగినట్లు ఆయన వివరించారు.

దేశవ్యాప్తంగా చూస్తే దాదాపు అన్ని నగరాల్లో ఆఫీసు అద్దెల్లో పెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా అహ్మదాబాద్ నగరంలో ఆఫీసు అద్దెల్లో అధిక పెరుగుదల కనిపిస్తున్నట్లు ఈ నివేదిక విశ్లేషించింది. అహ్మదాబాద్‌లో ఆఫీసు అద్దెల్లో పెరుగుదల 14.3 శాతం ఉండగా, బెంగళూరులో 13.5 శాతం, హైదరాబాద్‌లో 11.3 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఆఫీసు స్థలానికి ఐటీ- ఐటీఈఎస్ రంగాల నుంచి అధికంగా గిరాకీ ఉండగా, బ్యాంకింగ్- ఫైనాన్స్, తయారీ రంగాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఆఫీసు స్థలం అమ్మకాల్లో వృద్ధి అధికంగా కోల్‌కతా నగరంలో నమోదైంది. కోల్‌కతాలో ఆఫీసు స్థలం అమ్మకాల్లో వృద్ధి 183 శాతం ఉంది. తర్వాత స్థానాల్లో ముంబయి, హైదరాబాద్, అహ్మదాబాద్ నగరాలు ఉన్నాయి. దేశంలోని ముఖ్యమైన నగరాల్లో ఆఫీసు స్థలానికి గిరాకీ ఉండటంతో పాటు అద్దెలు పెరగటానికి ఐటీ రంగం నుంచి లభిస్తున్న డిమాండ్ ప్రధాన కారణమని ఈ నివేదిక పేర్కొంది. ప్రధానంగా కృత్రిమ మేధస్సు, డేటా సెక్యూరిటీ, బిగ్ డేటా వంటి విభాగాల్లో కార్యకలాపాలు విస్తరించటం ఇందుకు దోహదపడుతున్నట్లు వివరించింది.

ఈనాడు బిజినెస్

# ఒక్కసారి ఛార్జింగ్‌తో 452 కి.మీ




● విపణిలోకి హ్యుందాయ్ కోన
● ధర రూ.25.3 లక్షలు

దిల్లీ: హ్యుందాయ్ మోటార్ ఇండియా విద్యుత్ స్పోర్ట్స్ వినియోగ వాహనం (ఎస్‌యూవీ) 'కోన'ను విపణి లోకి ప్రవేశపెట్టింది. దీని ప్రారంభ ధర రూ.25.3 లక్షలు (ఎక్స్- షోరూమ్ దిల్లీ)గా నిర్ణయించారు. ఒక్కసారి పూర్తిగా ఛార్జింగ్ చేస్తే.. 452 కి.మీ ప్రయాణం చేయొచ్చని కంపెనీ వెల్లడించింది. దాదాపు ఆరు గంటల్లో పూర్తి ఛార్జింగ్ చేయొచ్చు. ప్రతి కారు కొనుగోలుతో రెండు ఛార్జర్లు- పోర్టబుల్, ఏసీ కరెంట్ వాల్ బాక్స్ ఛార్జర్లను ఇస్తోంది. మూడు గంటల లోపే 50 కి.మీ ప్రయాణానికి సరిపడా ఛార్జింగ్ చేసుకోవచ్చు. ఇక వాల్ బాక్స్ ఛార్జర్‌ను హ్యుందాయ్ విద్యుత్ కార్ల విక్రయ డీలర్ల వద్ద ఇన్‌స్టాల్ చేస్తారు. దీంతో గంటలోపే 50 కి.మీ ఛార్జింగ్ చేయొచ్చని కంపెనీ తెలిపింది. దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నైల్లో విద్యుత్ ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)తో హ్యుందాయ్ ఇండియా కలిసి పనిచేయనుంది. కోనపై హ్యుందాయ్ మూడేళ్ల వారెంటీని అందిస్తోంది. బ్యాటరీపై 1,60,000 కి.మీలతో 8 ఏళ్ల వారెంటీ ఇవ్వనుంది. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ లాక్ బ్రేకింగ్ వ్యవస్థ, రేర్ కెమేరా, విభిన్న డ్రైవింగ్ మోడ్‌లు, ఇన్ఫోటైన్ ఫీచర్లు, 136 పీఎస్ శక్తి వంటి సదుపాయాలు ఇందులో ఉన్నాయి. గంటకు 0-100 కి.మీ వేగాన్ని కోన 9.7 సెకన్లలోనే అందుకోగలదు. వ్యక్తిగత అవసరాలకు విద్యుత్ వాహనాల వినియోగం పెరిగేలా చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని హ్యుందాయ్ కోరింది. బడ్జెట్‌లో విద్యుత్ కార్ల కొనుగోలుపై పన్ను ప్రోత్సాహకాలు ఇవ్వడం సానుకూల నిర్ణయమని, అయితే మరిన్ని చర్యలు చేపట్టడానికి అవకాశం ఉందని హ్యుందాయ్ ఎండీ, సీఈఓ ఎస్ఎస్ కిమ్ పేర్కొన్నారు.

## విదేశాలకు వెళ్లాలంటే
# రూ.18,000 కోట్లు జమ చేయండి

### నరేశ్ గోయల్‌కు దిల్లీ హైకోర్టు స్పష్టీకరణ

దిల్లీ: జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్‌కు దిల్లీ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. విదేశాలకు వెళ్లాలంటే రుణదాతలకు కంపెనీ బకాయిపడ్డ రూ.18,000 కోట్లను ముందుగా జమ చేయాలని స్పష్టం చేసింది. నరేశ్ గోయల్ భారత్ విడిచి వెళ్లడానికి కోర్టు నిరాకరించింది. ఇదే సమయంలో గోయల్‌పై జారీ చేసిన లుక్ ఔట్ సర్క్యులర్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించింది. 'ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గోయల్‌కు ఊరట కల్పించలేం. ఒకవేళ విదేశాలకు వెళ్లాలంటే.. రూ.18,000 కోట్లను బ్యాంకు గ్యారెంటీగా జమచేయాలి' అని జస్టిస్ సురేశ్ కెయిత్ పేర్కొన్నారు. జెట్ ఎయిర్‌వేస్ రూ.18,000 కోట్ల మేరకు అవకతవకలకు పాల్పడిందని, ప్రస్తుతం ఈ కేసును తీవ్ర నేరాల విచారణ సంస్థ (ఎస్ఎఫ్ఐఓ) విచారిస్తోందని కోర్టుకు కేంద్రం తెలిపింది. లుక్‌ఔట్ సర్క్యులర్ జారీ చేయడంతో మే 25న గోయల్, ఆయన భార్య అనితతో కలిసి దుబాయ్ వెళుతుండగా విమానం నుంచి దింపివేశారు. దీనిపై సవాల్ చేస్తూ గోయల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విమానం నుంచి దింపివేసిన తర్వాతే లుక్‌ఔట్ సర్క్యులర్ గురించి తెలిసిందని గోయల్ తెలిపారు. అంతర్గత భద్రతా, కార్పొరేట్ వ్యవహారాలు, న్యాయ శాఖలను నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాల్సిందిగా హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కు వాయిదా వేసింది.

## అధిక పన్ను రేటుతో ఎఫ్‌పీఐల్ని లక్ష్యం చేసుకోలేదు

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

దిల్లీ: అధికాదాయ (సూపర్ రిచ్) వర్గంపై సర్‌ఛార్జి రూపంలో అధిక పన్ను రేటు విధించడం వెనుక విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లను (ఎఫ్‌పీఐ) లక్ష్యంగా చేసుకున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు. ఎఫ్‌పీఐలతోపాటు సూపర్ రిచ్ వర్గంలోని భారతీయులు కూడా సర్‌ఛార్జి చెల్లిస్తారని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ ఎఫ్‌పీఐలు అధికాదాయ వర్గంలో ఉండకూడదనుకుంటే, తక్కువ పన్ను శ్లాబులో చేరాలంటే కార్పొరేట్ సంస్థగా మారే ఆప్షన్ వారికి ఉందని వివరించింది. ఇటీవల బడ్జెట్‌లో సూపర్ రిచ్ వ్యక్తులకు ఆదాయపు పన్నుపై సర్‌ఛార్జిని పెంచుతూ నిర్మలా సీతారామన్ నిర్ణయం ప్రకటించారు. దీంతో 40 శాతం మంది ఎఫ్‌పీఐలు ఈ కేటగిరీ కిందకు వస్తున్నారు. వారు ట్రస్టులు, నాన్-కార్పొరేట్ సంస్థలు, అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు)గా పెట్టుబడులు పెడుతూ వస్తున్నారు. పన్ను లెక్కించేటపుడు ఈ విభాగాల్ని వ్యక్తిగత విభాగంలో చేర్చడంతో వారు కూడా సూపర్ రిచ్ వర్గంలోకి చేరుతున్నారు. దీంతో వారు మార్కెట్ నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తున్నారు. తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వారిని దృష్టిలో ఉంచుకొని సర్‌ఛార్జి పెంచలేదని నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు.

## వడ్డీరేటు 0.05% తగ్గింపు: ఎస్‌బీఐ

ముంబయి: అన్ని రుణాలకు సంబంధించి వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్ల (0.05 శాతం) మేర తగ్గిస్తున్నట్లు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మంగళవారం ప్రకటించింది. బుధవారం నుంచే కొత్తరేట్లు అమల్లోకి వస్తున్నట్లు తెలిపింది. రెపోరేటును ఆర్‌బీఐ 3 సార్లుగా 0.75 శాతం మేర తగ్గించిన నేపథ్యంలో, బ్యాంకులు కూడా ఆ ప్రయోజనాన్ని తమ ఖాతాదార్లకు సత్వరం బదలాయించాలనే ఆకాంక్షను ఆర్‌బీఐ గవర్నర్ వ్యక్తం చేసిన ఒక్కరోజు వ్యవధిలోనే ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే నెలల్లోనూ 5 బేసిస్ పాయింట్ల చొప్పున వడ్డీ రేట్లను ఎస్‌బీఐ తగ్గించిన సంగతి విదితమే. ఇదే సమయంలో గృహరుణ రేటును మాత్రం 20 బేసిస్ పాయింట్ల (0.2 శాతం) మేర తగ్గించింది.

✦ తాజా తగ్గింపు ఫలితంగా ఏడాది కాలావధి రుణాలపై కనీస వడ్డీరేటు 8.45 శాతం నుంచి 8.40 శాతానికి తగ్గినట్లు అయ్యింది.

# లడ్డూ కావాలా..!

## వరంలా మారుతున్న జెట్ అంతర్జాతీయ మార్గాలు

### ఇప్పుడైతే ప్రైవేటు పెట్టుబడిదార్లను ఆకర్షించడం సులభం

● గత అయిదేళ్లలో సంస్థకు రూ.20,000 కోట్ల నష్టం
● మోదీ ప్రభుత్వం ఇచ్చింది రూ.24,000 కోట్లు
● 2019-20 బడ్జెట్ కేటాయింపులు రూ.434 కోట్లే

## అక్టోబరులోపే ఎయిరిండియా విక్రయం?

ఎయిరిండియా.. ప్రైవేటు పెట్టుబడిదార్లను బందరు లడ్డూలా ఆకర్షించనుందా అంటే, అవుననే పరిశ్రమ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఎయిరిండియా రుణాలను ప్రత్యేక సంస్థకు బదలాయించడం, రద్దీ అధికంగా ఉండే మార్గాల్లో జెట్ ఎయిర్‌వేస్ ద్వైపాక్షిక హక్కులు ఎయిరిండియాకు లభించడం వల్ల భవిష్యత్తులో ఆర్థిక స్థితి లాభసాటిగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే అదనుగా సంస్థను విక్రయించాలన్నది ప్రభుత్వ ప్రణాళిక. బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు కూడా రూ.434 కోట్లే కావడం చూస్తే, ఈ ఏడాది అక్టోబరులోపే విక్రయాన్ని పూర్తి చేసేందుకు గడువుగా ప్రభుత్వం నిర్దేశించిందనే వార్తలొస్తున్నాయి.

విమానయాన రంగంలో ఆర్థికస్థితి దెబ్బతని, కార్యకలాపాలు నిలిపివేసిన సంస్థ కోలుకోవడం దాదాపు అసంభవమే. జెట్ ఎయిర్‌వేస్ స్థితీ అలానే ఉంది. పాతికేళ్లకుపైగా దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో సేవలందించిన జెట్ విమానాలు నిలిచిపోవడం ఎయిరిండియాకు కలిసివస్తోంది. అయినా కూడా ఎయిరిండియాలో పెట్టుబడి ఉపసంహరణ ప్రణాళికను మాత్రం ప్రభుత్వం వదులుకోలేదు. గత అయిదేళ్లుగా అందించిన నిధులతో నిర్వహణ సామర్థ్యం ఇనుమడించినా, ఆర్థికస్థితి మెరుగుపడకపోవడం ఇందుకు కారణంగా చెబుతున్నారు.

### ఇదీ ఆర్థిక స్థితి

రూ.50,000 కోట్లకు పైగా రుణకోరల్లో చిక్కుకుని ఉన్న ఎయిరిండియాకు, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014-15 నుంచి 2018-19 వరకు రూ24,306 కోట్ల మేర నిధులు అందాయి. సంస్థ పునరుద్ధరణ ప్రణాళికలో భాగంగా గతంలో నిర్ణయించిన మేరకు, కేటాయించిన నిధులు కూడా ఇందులో ఉన్నాయి. 2017-18లో గరిష్ఠంగా రూ.6427 కోట్లను ప్రభుత్వం అందించింది. 2018లో ఎయిరిండియా అసెట్ హోల్డింగ్ కంపెనీ అనే ప్రత్యేక సంస్థ (ఎస్‌పీవీ)ను రూపొందించి, పునరుద్ధరణ ప్రణాళిక కింద ఎయిరిండియా రుణాలను దానికి బదిలీ చేసింది. తాజా బడ్జెట్‌లో ఎస్‌పీవీకి రూ.7,000 కోట్లు కేటాయించిది. రుణాలకు చెల్లింపుల కోసం ఈ మొత్తాన్ని ఉద్దేశించారు. కానీ ఎయిరిండియాకు అదనపు బడ్జెట్ సహకారం కింద 2019-20లో కేవలం రూ.434 కోట్లే కేటాయించారు. అంటే సంస్థ ప్రైవేటీకరణపై ప్రభుత్వం ఎంత వేగంగా చర్యలు తీసుకుంటుందో అర్థం చేసుకోవచ్చు.

### నిర్వహణ సామర్థ్యం మెరుగుపడినా..

ప్రభుత్వం నుంచి గత అయిదేళ్లలో భారీగా నిధులు పొందినా, ఎయిరిండియా ఆర్థిక పరిస్థితిలో గణనీయ పురోగతి ఏమీ సంభవించలేదు. నిర్వహణ సామర్థ్యం మాత్రం మెరుగుపడింది. దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో ప్రయాణికుల సంఖ్య పెరగడం, నిర్దేశిత గమ్యాలకు చేరడం వంటివి మెరుగయ్యాయి.

2014-15తో పోలిస్తే 2017-18లో సంస్థ నష్టాలు తగ్గినా, రూ.5,000 కోట్లపైనే ఉండటం గమనార్హం.

✦ ఎయిరిండియా అనుబంధ అలయన్స్ ఎయిర్ నష్టాలు రూ.260 కోట్లకు పెరిగాయి.
✦ గల్ఫ్ దేశాలకు సర్వీసులు నిర్వహించిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మాత్రం లాభాల్లోకి చేరింది. 2015-16లో లాభాల్లోకి వచ్చిన ఈ సంస్థ 2017-18లో రూ.260 కోట్ల లాభాలు ఆర్జించింది.




**రూ.54,000 కోట్లు** — ఎయిరిండియా అప్పులు

**రూ.29,000 కోట్లు** — మొత్తం అప్పుల్లో ప్రత్యేక కంపెనీకి బదిలీ చేసే అప్పులు

**రూ.25,000 కోట్లు** — చివరకు మిగిలే రుణ భారం

**రూ.1700 కోట్లు** — అప్పుల బదిలీ వల్ల ఎయిరిండియా వార్షిక వడ్డీ భారం. (అంతక్రితం ఇది రూ.4400 కోట్లుగా ఉంది.)

| ఎయిరిండియా విమానాలు ఇవీ.. | |
|---|---|
| ఎయిర్‌బస్ ఎ319 | 22 |
| ఎయిర్‌బస్ ఎ320 | 34 |
| ఎయిర్‌బస్ ఎ321 | 20 |
| బోయింగ్ 747 | 4 |
| బోయింగ్ 777 | 18 |
| బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ | 27 |
| ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ | |
| బోయింగ్ 737 | 23 |
| అలయన్స్ ఎయిర్ | |
| ఏటీఆర్42 | 2 |
| ఏటీఆర్72 | 13 |

### ప్రైవేటు సంస్థలకు ఆకర్షణీయ అంశాలేమిటంటే..

అక్టోబరులోపే ఎయిరిండియా విక్రయం పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది. ప్రైవేటు పెట్టుబడిదార్లను ఈ కొనుగోలుకు ఆకర్షించే అంశాలు మెరుగయ్యాయి.

1. ఎయిరిండియా రుణాలన్నీ ఎస్‌పీవీకి బదిలీ అయ్యాయి. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎయిరిండియాకున్న రూ.29,464 కోట్ల మూలధన రుణాన్ని కొత్త కంపెనీ అయిన ఎయిరిండియా అసెట్ హోల్డింగ్స్‌కు బదిలీ చేస్తారు. దీంతో ఎయిరిండియాకు రూ.25,000 కోట్ల రుణభారమే ఉన్నట్లవుతుంది. కాబట్టి ఏటా కట్టే వడ్డీ రూ.4400 కోట్ల నుంచి రూ.1700 కోట్లకు తగ్గుతుంది.
2. జెట్ కార్యకలాపాలు ఏప్రిల్ మధ్యలో నిలిచిపోగా, మే నెలలో ఇండిగో, స్పైస్‌జెట్, విస్తారా వంటి సంస్థలతో పోలిస్తే, ఎయిరిండియా విమానాల్లో ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగింది. మార్కెట్ వాటా అధికమైంది.
3. జెట్‌కు చెందిన అంతర్జాతీయ ద్వైపాక్షిక హక్కులు ఎయిరిండియాకు బదిలీ చేస్తున్నట్లు పౌరవిమానయాన మంత్రి గత నెలలో పార్లమెంటుకు తెలిపారు. ఇందులో భాగంగా, భారత్ నుంచి దుబాయి, ఖతార్‌ల మధ్య వారానికి 11,000కు పైగా సీట్లు ఎయిరిండియాకు లభించాయి. ఇదికాక హాంకాంగ్-సింగపూర్ మార్గాల్లో 3,000కు పైగా సీట్లు, బ్రిటన్ మార్గంలో 4,700 సీట్లు జత చేరాయి. భారత్ నుంచి విదేశాలకు వెళ్లి, వచ్చే ప్రయాణికుల్లో మూడోవంతు మంది అరబ్ (యూఏఈ), ఖతార్ దేశాలకే ఉంటారు. వీటికి బ్రిటన్, హాంకాంగ్, సింగపూర్ మార్గాలు కూడా జతచేరితే మొత్తం విదేశీ ప్రయాణికుల్లో సగం మంది అవుతారు ఇండిగో, స్పైస్‌జెట్ కూడా అంతర్జాతీయ సర్వీసులు పెంచుతున్నా, బాగా గిరాకీ ఉండే జెట్ హక్కులు ఎయిరిండియాకు దక్కడం సంస్థ ఆర్థిక స్థితిని బలోపేతం చేసే చర్యే. మూతబడటానికి ముందు దుబాయి మార్గంలో వారానికి 10,000 మందిని జెట్ ఎయిర్‌వేస్ చేరవేసేది. వేసవి షెడ్యూల్ ప్రకారమే, ఈ మార్గంలో ఎయిరిండియాకు వారానికి 5852 సీట్లు లభించాయి. జెట్ విమానాలు లేనందున, ఎయిరిండియాకు లభించే అదనపు గిరాకీ కూడా పెట్టుబడిదార్లను మిఠాయిలా ఆకర్షిస్తుందనే చెప్పాలి.
4. దేశీయంగా జెట్ సమయాలు (స్లాట్స్) 22 మార్గాల్లో ఎయిరిండియాకు లభించాయి. వీటిల్లో దిల్లీ, భోపాల్, బెంగళూరు, అమృతసర్, చెన్నై, అహ్మదాబాద్ వంటివి ఉన్నాయి. 41 అంతర్జాతీయ; 54 దేశీయ గమ్య స్థానాలకు ఎయిరిండియా కార్యకలాపాలు నడుస్తున్న సంగతి తెలిసిందే.
5. ఎయిరిండియాకు ఉన్న 163 విమానాల్లో 90 (55 శాతం) సొంతానివే. కాబట్టి కొత్త పెట్టుబడుదారు వీటిని విక్రయించి.. వాటినే లీజుకు తీసుకోవడం ద్వారా భారీ నగదు సమకూర్చుకోవచ్చు. దీర్ఘకాల రుణాలను పాక్షికంగా కట్టడానికి ఇది వీలు కల్పిస్తుంది. తీవ్ర పోటీకి తోడు, విధాన పరమైన నిర్ణయాలతో నష్టపోయిన ఎయిరిండియా ఆర్థికస్థితి కోలుకునే అవకాశం ఇప్పుడు ఏర్పడుతున్నా, ప్రభుత్వం మాత్రం విక్రయానికే సిద్ధం అవుతుండటాన్ని ఉద్యోగ సంఘాలు నిరశిస్తున్నాయి.

- ఈనాడు వాణిజ్య విభాగం




● డాయిష్ బ్యాంక్‌లో 18,000 ఉద్యోగాలకు ఎసరు
● భారత్‌పైనా ప్రభావం
● భావోద్వేగాలకు లోనైన ఉద్యోగులు

# రేపు గడిచేదెలా!

**మిస్టర్ నాయర్.. ఒకసారి లోపలికి వస్తారా...!!**

యెస్ సర్.. వస్తున్నా.. అంటూ సీట్లోంచి లేచాడు ఫోన్ పెట్టేసి..
ఎప్పుడూ లేనిది ఎందుకిలా సడెన్‌గా పిలిచారీ హెచ్‌ఆర్ మేనేజర్..

**నాయర్ మదిలో ఎన్నో ఆలోచనలు..**

కొంపదీసి ఇకచాలు నీ సేవలు.. రేపటినుంచి రావొద్దు అనరు కదా..!!
అలా ఎందుకంటారులే.. నాకు ఆఫీసులో మంచి పేరే ఉంది కదా..నా పనితీరు బాస్ చాలాసార్లు మెచ్చుకున్నారు కూడా.. నన్నెందుకు పొమ్మంటారులే..

**ప్రమోషన్...?? శాలరీ హైక్...??**

నో.. ఛాన్సే లేదు.. కంపెనీలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే..
మరెందుకు పిలిచినట్లు...?? ఏమీ అర్థం కావట్లేదు..
అంతా గజిబిజి.. ఆ క్షణంలోనే మనసులో ఎన్నో ఆలోచనలు..
తటపటాయిస్తూనే హెచ్‌ఆర్ మేనేజర్ గదిలోకి అడుగుపెట్టాడు...
రావోయ్ నాయర్.. అంటూ సీటు చూపించాడు మేనేజర్..
రెండు నిమిషాలైనా గడించిదో.. లేదో.. ఓ కవరు తీసి చేతిలో పెట్టాడు..
మన డివిజన్‌ను మూసేయాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది..
నీకు ఇదే ఆఖరి రోజు... నీలాగే చాలామందికి కూడా చివరి రోజే..
అంటూ మేనేజర్ చెప్పుకొచ్చాడు..
అంతా అయోమయం.. కళ్లు బైర్లు కమ్మాయి..
మేనేజర్ తనను దగ్గరకు తీసుకుని హత్తుకుంటూ..ఏదో చెబుతున్నాడన్న మాటే కానీ.. ఏమీ బుర్రలోకి వెళ్లట్లేదు.
ఇంటి దగ్గర భార్యాబిడ్డలు.. అమ్మానాన్న గుర్తుకొచ్చారు..
మొన్నీ మధ్యే 30 లక్షలు అప్పు చేసి కొన్న కొత్త ఇల్లు కళ్లముందు కదలాడింది..
అప్రమేయంగానే అడుగులేసుకుంటూ బయటకొచ్చేశాడు..
అతన్ని చూసి పరిస్థితి అర్థమైన మిగతా సిబ్బంది కూడా ఏక్షణంలో పిలుపు వస్తుందో అనుకుంటూ బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూస్తున్నారు.
కాసేపటికి కవర్లు అందుకున్నవాళ్ల సంఖ్య గణనీయంగానే పెరిగింది.
వాళ్లంతా బయటకు వచ్చీ రాగానే నేరుగా తాము పనిచేసే డెస్కు దగ్గరకు వెళ్లి పుస్తకాలు, కంప్యూటర్, మౌస్, పుస్తకాలు..
ఇలా అన్నింటినీ కడసారి తడిమితడిమి చూసుకున్నారు.
మళ్లీ రామంటూ వాటికి మనసులోనే మౌనంగా వీడ్కోలు పలికారు.
ఆఫీసు గుర్తుగా కొన్నింటిని.. తమవైన మరికొన్నింటిని వెంట తీసుకొని ఆఫీసు గుమ్మం దాటారు.
బయట తోటి ఉద్యోగులను చూశాక బాధ మరింత ఎక్కువైంది..
ఒక్కొక్కరికి ఒక్కక్కరితో భిన్న అనుభవాలు..
కొన్ని మధురమైనవి.. కొన్ని కఠోరమైనవి
అవన్నింటినీ తల్చుకుంటూ.. సెల్ఫీలు తీసుకుంటూ.. ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ.. పరస్పరం వీడ్కోలు చెప్పుకున్నారు..
ఎక్కడైనా ఖాళీ ఉందని తెలిస్తే నాక్కూడా కాస్త చెబుదూ.. అంటూ వాళ్లలో వాళ్లు చెప్పుకునే వాళ్లు కొందరు.
మధ్యలో ఉద్యోగం పోయింది.. కొత్త ఉద్యోగం ఎన్నాళ్లకు వస్తుందో..
మధనపడుతూ మరికొందరు..
మళ్లీ ఉద్యోగం దొరికేవరకు అప్పులు వడ్డీలు చెల్లించేదెలా అని
చింతిస్తూ ఇంకొందరు.. ఇంటికి భారంగా బయలుదేరారు.
ఉద్యోగం ఊడిన వారిది ఓ రకం బాధ...
ఊడకుండా ఉన్నవారిది మరో బాధ..
మెడపై కత్తి ఎన్నాళ్లు వేలాడుతుందోనని
దినదినగండంగా గడపాల్సిన పరిస్థితి వాళ్లది.

**అప్పటిదాకా సజావుగా సాగిపోతున్న జీవితంలో ఒక్కసారిగా కుదుపు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోననడానికి డాయిష్ బ్యాంక్ (ఈక్విటీ విభాగం) సిబ్బందే ఒక ఉదాహరణ.. న్యూయార్క్ నుంచి బెంగళూరు దాకా.. ఈ కంపెనీ సిబ్బందిలో అత్యధికులు వేటుకు గురైనవారే.**

**అవును.. ఇది తాజా సంఘటన..**

నష్టాల్లో నడుస్తున్న ఈక్విటీ వ్యాపారాన్ని మూసివేయనున్నట్లు తాజాగా జర్మనీకి చెందిన డాయిష్ బ్యాంక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీని వల్ల దాదాపు ప్రపంచవ్యాప్తంగా 18,000 మంది ఉద్యోగులను తొలగించాల్సి వస్తుందని, బ్యాంకుకు వార్షికంగా 8.3 బిలియన్ డాలర్ల వరకు మిగులు ఉంటుందని పేర్కొంది. ఈ ప్రకటన చేసిన మర్నాడే భారీ సంఖ్యలో ఉద్యోగాల కోతకు డాయిష్ బ్యాంక్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల నుంచి తొలగిస్తారని ముందు నుంచే ఉద్యోగులకు కూడా సంకేతాలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ తొలగించే వాళ్లలో తమ పేరు ఉండకపోవచ్చనే నమ్మకంతోనే చాలామంది ఉన్నారు. చివరకు తమకూ ఉద్వాసన పత్రం అందడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భవిష్యత్‌పై ఆందోళన చెందుతూ, సహోద్యుగులకు వీడ్కోలు పలకుతూ భావోద్వేగాలకు లోనయ్యారు.

### భారత్‌లోనూ ప్రభావం..

వ్యాపారాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగాల కోతపై తమ మాతృసంస్థ డాయిష్ బ్యాంక్ తీసుకున్న నిర్ణయం భారత్‌లో పనిచేస్తున్న సిబ్బందిపైనా ప్రభావం పడుతుందని డాయిష్ బ్యాంక్ ఇండియా వెల్లడించింది. 'భారత్‌లోని ఈక్విటీ వ్యాపారాన్ని కూడా మూసివేస్తారు. దీనిపై ఎలాంటి సందేహాలు అక్కర్లేద'ని పీటీఐ వార్తా సంస్థకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే భారత్‌లో ఎన్ని ఉద్యోగాలపై ప్రభావం పడుతుందనే విషయాన్ని కచ్చితంగా చెప్పలేమని, తొలగించిన వారిని ఇతర కార్యాకలాపాల విభాగాల్లో తిరిగి నియమించుకుంటారనే విషయంపైనా స్పష్టత లేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఉద్యోగాల తొలగింపుపై ఇప్పుడు వ్యాఖ్యానించడం సరికాదని బ్యాంకు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఉద్యోగం నుంచి తొలగించే విషయాన్ని నేరుగానే ఉద్యోగులకు సమాచారం అందిస్తామని పేర్కొన్నారు.

# ఛాంపియన్



ఈపాటికి కోహ్లీసేన ఏ ఒత్తిడి లేకుండా హాయిగా విశ్రమిస్తుండాల్సింది. నిద్ర లేచాక ఫైనల్ సన్నాహాల గురించి ఆలోచించాల్సింది. అభిమానులు ఎవరి పనుల్లో వాళ్లు మునిగిపోయి ఉండాల్సింది. ఫైనల్లో మన ప్రత్యర్థి ఎవరవుతారా అని ఎదురు చూడాల్సింది. కానీ వరుణుడొచ్చి మొత్తం చెడగొట్టేశాడు. లీగ్ దశలో కొన్ని రోజుల పాటు క్రికెట్ ప్రేమికులందరినీ అసహనానికి గురి చేసి, తర్వాత పక్కకు తప్పుకున్న వరుణుడు.. కీలకమైన నాకౌట్ దశ ఆరంభం కాగానే మళ్లీ తన ఉనికిని చాటుకున్నాడు.

ప్రపంచకప్‌లో భారత్, న్యూజిలాండ్ మ్యాచ్ అంటే వరుణుడికి అమితమైన ఆసక్తి ఉన్నట్లుంది. లీగ్ దశలో ఈ రెండు జట్ల పోరును ఒక్క బంతీ పడనివ్వకుండానే ఆపేసిన వరుణుడు.. మళ్లీ సెమీఫైనల్‌కూ అడ్డం పడిపోయాడు. మ్యాచ్‌ను తర్వాతి రోజుకు వాయిదా వేయించాడు. ఆట ఆగే సమయానికి న్యూజిలాండ్ స్కోరు 46.1 ఓవర్లలో 211/5. బుధవారం ఇక్కడి నుంచి మ్యాచ్ కొనసాగనుంది.

ఆట ఆగే ముందు వరకు మ్యాచ్‌లో భారత్‌దే ఆధిపత్యం. విజయావకాశాలు మన జట్టుకే మెరుగ్గా కనిపించాయి. కానీ వర్షానంతరం పిచ్ ఎలా తయారైందో.. ఔట్ ఫీల్డ్ ఎంత నెమ్మదించిందో.. ఈ రోజు వరుణుడి ఆటలు ఎలా ఉంటాయో.. అంతిమంగా ఎలాంటి ఫలితం వస్తుందో అన్న ఉత్కంఠ భారత అభిమానుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వర్షం ముంచెత్తి మ్యాచ్ రద్దయిపోతే భారత్‌దే ఫైనల్ బెర్తు. అలా కాకుండా వరుణుడు దోబూచులాడితే మాత్రం కోహ్లీసేనకు ఇబ్బందులు తప్పకపోవచ్చు.



# సెమీస్ నెత్తిన వాన!

- ప్రపంచకప్‌ను మళ్లీ పలకరించిన వర్షం
- అర్ధాంతరంగా ఆగిన సెమీఫైనల్

## రాణించిన భారత బౌలర్లు ● న్యూజిలాండ్ 46.1 ఓవర్లలో 211/5 ● నేడు కొనసాగనున్న ఆట

మాంచెస్టర్

ప్రపంచకప్‌లో భారత్, న్యూజిలాండ్ సెమీఫైనల్ వర్షం వల్ల అర్ధాంతరంగా ఆగింది. మంగళవారం టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన కివీస్.. 46.1 ఓవర్లలో 5 వికెట్లకు 211 పరుగులతో ఉన్న దశలో వర్షం మొదలై ఆట ఆగింది. మూడు గంటలకు పైగా వర్షం విడిచిపెట్టలేదు. సెమీస్‌తో పాటు ఫైనల్‌కూ రిజర్వ్‌డే ఉండటంతో మ్యాచ్‌ను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు భారత్‌కు టాస్ కలిసి రాకపోయినా.. బౌలర్లు చక్కటి ప్రదర్శనతో కివీస్‌కు కళ్లెం వేశారు. బుమ్రా (8-1-25-1), భువనేశ్వర్ (8.1-1-30-1) ఆరంభంలోనే ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను ఆత్మరక్షణలోకి నెట్టారు. జడేజా (1/34) కూడా రాణించాడు. న్యూజిలాండ్ జట్టులో విలియమ్సన్ (67; 95 బంతుల్లో 6×4), టేలర్ (67 బ్యాటింగ్; 85 బంతుల్లో 3×4, 1×6) చక్కటి ఇన్నింగ్స్ ఆడారు. టేలర్‌కు తోడుగా లేథమ్ (3) క్రీజులో ఉన్నాడు.

**కట్టి పడేశారు:** భారత్-న్యూజిలాండ్ సెమీస్‌కు వేదికైన ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన అయిదు లీగ్ మ్యాచ్‌ల్లో టాస్ గెలిచిన జట్టే మ్యాచ్ కూడా నెగ్గింది. ఈ నేపథ్యంలో విలియమ్సన్ టాస్ గెలవగానే భారత అభిమానుల్లో ఆందోళన నెలకొంది. అయితే భారత బౌలర్ల ప్రదర్శన చూశాక నెమ్మదిగా ఆందోళన తొలగిపోయింది. 0, 0, 1, 1.. తొలి నాలుగు ఓవర్లలో కివీస్ చేసిన పరుగులివి. 4 ఓవర్లకు స్కోరు 1/2. భువనేశ్వర్, బుమ్రా మెయిడెన్లతో బౌలింగ్ దాడిని ఆరంభించారు. భువి వేసిన ఇన్నింగ్స్ తొలి బంతే గప్తిల్ ప్యాడ్లకు తాకడంతో భారత్ సమీక్షకు వెళ్లింది. నిర్ణయం భారత్‌కు ప్రతికూలంగా వచ్చినప్పటికీ.. ఈ అప్పీల్ కివీస్ ఓపెనర్లు ఆత్మరక్షణలో పడేలా చేసింది. ఇటు భువి, అటు బుమ్రా.. చక్కటి లెంగ్త్‌ల్లో బంతులేస్తూ గప్తిల్, నికోల్స్‌లను ఉక్కిరి బిక్కిరి చేశారు. పేలవ ఫామ్‌లో ఉన్న గప్తిల్ (1) నాలుగో ఓవర్లో బుమ్రా బంతికి బోల్తా కొట్టాడు. స్లిప్‌లో కోహ్లి పట్టిన చక్కటి క్యాచ్‌కు వెనుదిరిగాడు. నికోల్స్‌కు జత కలిసిన విలియమ్సన్ బౌలర్లను కాచుకోవడానికే ప్రాధాన్యమిచ్చాడు. దీంతో 10 ఓవర్లకు కివీస్ 27/1తో నిలిచింది. పాండ్య, జడేజాల రాకతో స్కోరు బోర్డులో కాస్త కదలిక వచ్చి స్కోరు 50 దాటింది కానీ.. తర్వాత వాళ్లిద్దరూ కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగుల వేగం మళ్లీ మందగించింది. జడేజా ఒక చక్కటి బంతితో నికోల్స్ (28; 51 బంతుల్లో 2×4)ను బౌల్డ్ చేయడంతో కివీస్ మరింత ఇబ్బందుల్లో పడింది. బౌండరీల జాడే లేక స్కోరు ముందుకే కదల్లేదు. 29వ ఓవర్లో కానీ కివీస్ 100 చేరుకోలేదు.



బుమ్రా 1/25

**27/1**

ప్రపంచకప్‌లో తొలి 10 ఓవర్లలో అత్యల్ప స్కోరు కివీస్‌దే. రెండో అత్యల్ప స్కోరు భారత్ (28/1; ఇంగ్లాండ్‌పై) పేరిట ఉంది

### జడేజా.. 91 సెకన్లలోనే!

మామూలుగా ఫాస్ట్‌బౌలర్లు ఓవర్ వేయడానికి 4-5 నిమిషాల మధ్య సమయం తీసుకుంటారు. స్పిన్నర్ ఓవర్ వేయడానికి 3 నిమిషాలకు పైనే పడుతుంటుంది. రవీంద్ర జడేజా మాత్రం తరచుగా రెండు రెండున్నర నిమిషాల్లో ఓవర్ లాగించేస్తుంటాడు. అతను 2 నిమిషాల్లోపే ఓవర్ వేసిన సందర్భాలూ ఉన్నాయి. కివీస్‌తో సెమీస్‌లో అతను ఒక నిమిషం 31 సెకన్లలోనే ఒక ఓవర్ పూర్తి చేయడం విశేషం. 25వ ఓవర్లో ఈ చిత్రం చోటు చేసుకుంది. ఈ ఓవర్లో బ్యాట్స్‌మెన్ ఐదు బంతులు డిఫెన్స్ ఆడగా.. ఒక బంతికి సింగల్ వచ్చింది. వన్డే మ్యాచ్‌లో ఇంత తక్కువ వ్యవధిలో ఓవర్ పూర్తి చేయడం అనూహ్యమే.

**153**

46.1 ఓవర్ల కివీస్ ఇన్నింగ్స్‌లో డాట్ బాల్స్. ఈ ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో శ్రీలంక అత్యధికంగా 187 డాట్ బాల్స్ ఆడింది.

### టేలర్ కదిలించాడు

స్కోరు 100 మార్కును దాటాక కానీ.. కివీస్ ఇన్నింగ్స్ వేగం పుంజుకోలేదు. అర్ధశతకం తర్వాత విలియమ్సన్ కొన్ని షాట్లు ఆడగా.. అప్పటికే క్రీజులో కుదురుకున్న టేలర్ సైతం జోరు పెంచాడు. దీంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. అయితే భాగస్వామ్యం ప్రమాదకరంగా మారుతున్న సమయంలో చాహల్.. విలియమ్సన్ వికెట్ తీసి కివీస్‌ను దెబ్బ కొట్టాడు. ఆఫ్ సైడ్ దూరంగా వెళ్తున్న బంతికి షాట్ ఆడబోయి పాయింట్‌లో జడేజాకు కేన్ సులువైన క్యాచ్ ఇచ్చాడు. దీంతో మళ్లీ కొన్ని ఓవర్ల పాటు పరుగులు మందగించినా.. చివరి ఓవర్లలో టేలర్ చెలరేగాడు. నీషమ్ (12), గ్రాండ్ హోమ్ (16) కూడా షాట్లు ఆడటంతో మ్యాచ్‌లో తొలిసారి భారత బౌలర్లపై కివీస్ కాస్త ఆధిపత్యం చెలాయించింది. 6 ఓవర్ల వ్యవధిలో 54 పరుగులు రావడంతో కివీస్ 200 దాటి.. 250 దిశగా సాగింది. అయితే 47వ ఓవర్ తొలి బంతి పడగానే వర్షం మొదలై ఆటకు బ్రేక్ పడింది.

### ఫోర్ లేకుండా 80 బంతులు

పిచ్ మందకొడిగా ఉండి ఉండొచ్చు. బ్యాట్స్‌మెన్ ఆత్మరక్షణ ధోరణితో ఆడి ఉండొచ్చు. కానీ విలియమ్సన్, టేలర్ లాంటి ప్రపంచ స్థాయి బ్యాట్స్‌మెన్ క్రీజులో ఉండగా.. 80 బంతుల పాటు ఒక్కటంటే ఒక్క బౌండరీ రాకుండా బౌలింగ్ చేయడం అసాధారణం! ఈ ఘనత భారత బౌలర్లకే చెందుతుంది. 14వ ఓవర్ చివరి బంతికి విలియమ్సన్ ఫోర్ కొట్టాక.. మళ్లీ బౌండరీ నమోదైంది 28వ ఓవర్ మూడో బంతికే. ఈ ఓవర్ల మధ్యలో హార్దిక్ పాండ్య, జడేజా, చాహల్ చాలా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులకు కళ్లెం వేశారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో తొలి బౌండరీ నమోదైంది కూడా 48వ బంతికి కావడం గమనార్హం.



విలియమ్సన్ (67)

### 1999లో ఏమైందంటే..?

ప్రపంచకప్‌లో భారత్ మ్యాచ్ వర్షం వల్ల రెండో రోజుకు వాయిదా పడటం ఇది రెండోసారి. 1999లోనూ ఇలాగే జరిగింది. అప్పుడు కూడా టోర్నీకి ఆతిథ్యమిచ్చింది ఇంగ్లాండే. నాటి ప్రత్యర్థి ఆతిథ్య జట్టే. ఆ మ్యాచ్‌లో భారతే గెలవడం విశేషం. మొదట భారత్ 8 వికెట్లకు 232 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 20.3 ఓవర్లలో 73/3తో ఉండగా వర్షంతో మ్యాచ్ ఆగింది. మరుసటి రోజు అక్కడి నుంచే ఆట కొనసాగించారు. టపాటపా వికెట్లు పడ్డాయి. ఇంగ్లాండ్ 169 పరుగులుకే కుప్పకూలింది. మరి సెంటిమెంటు కలిసొచ్చి రెండో రోజుకు మళ్లిన తాజా మ్యాచ్‌లోనూ భారత్ జయకేతనం ఎగురవేస్తుందేమో చూడాలి.

**న్యూజిలాండ్ ఇన్నింగ్స్:** గప్తిల్ (సి) కోహ్లి (బి) బుమ్రా 1; నికోల్స్ (బి) జడేజా 28; విలియమ్సన్ (సి) జడేజా (బి) చాహల్ 67; టేలర్ నాటౌట్ 67; నీషమ్ (సి) కార్తీక్ (బి) పాండ్య 12; గ్రాండ్‌హోమ్ (సి) ధోని (బి) భువనేశ్వర్ 16; లేథమ్ నాటౌట్ 3; ఎక్స్‌ట్రాలు 17; **మొత్తం:** (46.1 ఓవర్లలో 5 వికెట్లకు) **211**; **వికెట్ల పతనం:** 1-1, 2-69, 3-134, 4-162, 5-200; **బౌలింగ్:** భువనేశ్వర్ 8.1-1-30-1; బుమ్రా 8-1-25-1; పాండ్య 10-0-55-1; జడేజా 10-0-34-1; చాహల్ 10-0-63-1

## వర్షంతో మేలా.. చేటా?

ఈనాడు క్రీడావిభాగం

ఏదో అనుకుంటే ఇంకేదో అయింది. మంగళవారం తేలిపోవాల్సిన భారత్-న్యూజిలాండ్ సెమీస్ ఫలితం.. వరుణుడి పుణ్యమా అని తర్వాతి రోజుకు వాయిదా పడింది. ఈ వర్షం భారత్‌కు మేలు చేస్తుందా.. చేటు చేస్తుందా అన్నది ఇప్పుడు ప్రశ్న. వర్షం మ్యాచ్‌ను తుడిచి పెట్టేస్తే లీగ్ దశలో కివీస్ కన్నా ఎక్కువ పాయింట్లతో ఉన్న భారతే ఫైనల్ చేరుతుందన్న సంగతి తెలిసిందే. కానీ పరిస్థితి చూస్తే అలా కనిపించడం లేదు! బుధవారం మధ్య మధ్యలో ఆటకు అంతరాయం కలిగిస్తే భారత్ అవకాశాలపై ప్రభావం పడటం ఖాయం. వర్షం వల్ల మైదాన పరిస్థితులు ఇప్పటికే భారత్‌కు కొంత ప్రతికూలంగా మారి ఉంటాయి. అసలే పిచ్ నెమ్మదిగా ఉండగా.. వర్షం వల్ల పరిస్థితులు బౌలర్లకు మరింత అనుకూలంగా మారొచ్చు. మంగళవారం పిచ్ ఎలా ఉన్నప్పటికీ.. ఔట్‌ఫీల్డ్ మాత్రం వేగంగానే ఉంది. వర్షం తర్వాత బంతి ఆశించినంత వేగంగా పరుగులు పెట్టకపోవచ్చు. కాబట్టి పూర్తి మ్యాచ్ సాగినా ఛేదన అంత సులువు కాకపోవచ్చు. వర్షం పడకపోయి ఉంటే.. కివీస్ 240 లోపు స్కోరుకు పరిమితమయ్యేదేమో. భారత బ్యాట్స్‌మెన్ ఫామ్ ప్రకారం చూస్తే.. అప్పటి పరిస్థితుల్లో ఛేదన భారత్‌కు అంత కష్టం కాకపోయి ఉండొచ్చు. కానీ ఇప్పుడు వర్షం తర్వాత పరిస్థితులు మారుతాయి. లక్ష్యం 240 లోపే ఉన్నా.. బౌల్ట్, ఫెర్గూసన్, హెన్రీలను కాచుకుని ఛేదన పూర్తి చేయడం సవాలే. ముఖ్యంగా ఆరంభ ఓవర్లలో బౌల్ట్ నుంచి ముప్పు తప్పదు. వర్షం లేకుండా మ్యాచ్ మామూలుగా సాగిపోయినా పర్వాలేదు. అలా కాకుండా ఆటకు అంతరాయం కలిగించి డక్‌వర్త్-లూయిస్ పద్ధతి అమల్లోకి వస్తే ఆందోళన తప్పకపోవచ్చు. మ్యాచ్ ఆగిన చోటే న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌కు తెరపడి ఉంటే.. ఆ తర్వాత ఆట సాధ్యమయ్యే సమయాన్ని బట్టి భారత్ లక్ష్యం 46 ఓవర్లలో 237, 40 ఓవర్లలో 223, 35 ఓవర్లలో 209, 30 ఓవర్లలో 192, 25 ఓవర్లలో 172, 20 ఓవర్లలో 148గా ఉండేది. పిచ్, వాతావరణ పరిస్థితులు, కివీస్ బౌలింగ్‌ను బట్టి చూస్తే ఈ సమీకరణాలు ఏవైనా సవాలు విసిరేవే! ఒక రకంగా మంగళవారం మ్యాచ్ కొనసాగనందుకు టీమ్‌ఇండియా సంతోషించాల్సిందే. ఓవర్లు కుదిస్తే ఇబ్బందులు తప్పకపోయి ఉండొచ్చు. ఒకవేళ బుధవారం వర్షం వల్ల పిచ్ సంక్లిష్టంగా మారి, ఇలాంటి సమీకరణాలే ఎదురైతే భారత్ పరిస్థితేంటన్నది ప్రశ్న. మొత్తానికి సెమీస్‌లో న్యూజిలాండ్ లాంటి సులువైన ప్రత్యర్థి ఎదురైందని సంబరపడితే.. వరుణుడు ప్రత్యర్థికి అదనపు బలం చేకూర్చేలా కనిపిస్తున్నాడు. ఈ సవాల్‌ను భారత్ ఎలా ఛేదిస్తుందో మరి?



## సెమీస్‌లో సెరెనా

### హలెప్, స్వితోలినా, స్ట్రికోవా కూడా

**లండన్:** అమెరికా తార సెరెనా విలియమ్స్ వింబుల్డన్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో పదకొండో సీడ్ సెరెనా 6-4, 4-6, 6-3తో అలిసన్ రిస్కె (అమెరికా)పై కష్టపడి గెలిచింది. ఈ మ్యాచ్‌లో సెరెనా 19 ఏస్‌లతో పాటు 49 విన్నర్లు కొట్టడం విశేషం. సిమోనా హలెప్ (హంగేరి) 7-6 (7-4), 6-1తో జంగ్ (చైనా)పై గెలిచి సెమీస్ చేరగా.. ఎనిమిదో సీడ్ స్వితోలినా 7-5, 6-4తో ముచోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి ముందంజ వేసింది. మరో మ్యాచ్‌లో స్ట్రికోవా (చెక్ రిపబ్లిక్) 7-6 (7-5), 6-1తో బ్రిటన్ ఆశాకిరణం జొహానా కొంటా జోరుకు చెక్ పెట్టింది. మూడుసార్లు ప్రత్యర్థి సర్వీసు బ్రేక్ చేసిన స్ట్రికోవా.. 22 విన్నర్లు కొట్టింది.

**సెమీఫైనల్స్**

సెరెనా × స్ట్రికోవా
స్వితోలినా × హలెప్

## సమవుజ్జీల పోరు

కృష్ణమాచారి శ్రీకాంత్

సమవుజ్జీల మధ్య రెండో సెమీస్ జరగనుంది. తమ జట్టు ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడాలని ఇంగ్లాండ్ అభిమానులు కోరుకున్నారు. కానీ ఈ రెండు జట్లు ముందే అమీతుమీకి సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ విధ్వంసకర ఓపెనర్లు, ప్రమాదకర పేసర్లున్నారు. చాలా కాలం తర్వాత ఫేవరేట్ అనే ముద్ర లేకుండా బరిలో దిగిన ఆస్ట్రేలియా అద్భుత ఆటతో ప్రధాన పోటీదారుగా నిలిచింది. నాకౌట్ దశలో ఎలాంటి ప్రదర్శన చేయాలో ఆ జట్టుకు బాగా తెలుసు. ఆసీస్ కంటే ఇంగ్లాండ్‌సమతూల్యంగా కనిపిస్తోంది.

బ్యాట్స్‌మెన్ మరియు బౌలర్స్ కలిసిమెలిసి సమతుల్యమైన టీమ్ ఏర్పడుతుంది
డెట్ మరియు ఈక్విటీ ఫండ్స్ కలిసిమెలిసి సమతుల్యమైన పోర్ట్‌ఫోలియో ఏర్పడుతుంది.
FRANKLIN TEMPLETON
9010340000కి మిస్డ్ కాల్ ఇచ్చి, iPhone X మరియు ఇతర ఉత్తేజభరితమైన కానుకలు గెలుచుకునే అవకాశాన్ని పొందండి*
మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి, స్కీముకు సంబంధించిన అన్ని దస్తావేజులను శ్రద్ధగా చదవండి.



## సంతోషికి స్వర్ణం

**అపియా (సమోవా):** కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత లిఫ్టర్లు సత్తా చాటారు. ఈ పోటీల్లో తెలుగుతేజం మత్స సంతోషి స్వర్ణం సాధించింది. మంగళవారం 78 కేజీల విభాగంలో స్నాచ్‌లో 80 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 102 కేజీలు ఎత్తిన సంతోషి.. మొత్తం మీద 182 కేజీలు లిఫ్ట్ చేసి స్వర్ణం గెలిచింది. స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయ్ చాను (48 కేజీలు) పసిడి నెగ్గింది. ఆమె స్నాచ్‌లో 84, క్లీన్ అండ్ జెర్క్‌లో 107 కేజీలు.. మొత్తం మీద 191 కేజీలు లిఫ్ట్ చేసింది. యూత్ కామన్వెల్త్ పోటీల్లో పురుషుల 48 కేజీల విభాగంలో ఒడిషా లిఫ్టర్ భక్తరామ్ దెస్తి స్వర్ణం గెలుచుకున్నాడు. స్నాచ్‌లో 76 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 108 కేజీలు.. మొత్తం 184 కేజీలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచాడు.


"మ్యూచువల్ ఫండ్ లోని రిస్క్‌ని అర్థం చేసుకుని ఇన్వెస్ట్ చేయడం నిజమే మరి."
• మ్యూచువల్ ఫండ్‌లోని రిస్క్‌ని అర్థం చేసుకున్న తర్వాతనే అందులో ఇన్వెస్ట్ చెయ్యండి
• ఎక్కువ కాలం పెటుబడి పెట్టగల డబ్బునే ఇన్వెస్ట్ చెయ్యండి
MUTUAL FUNDS నిజమే మరి
మరింత సమాచారానికై mutualfundssahihai.com ని సందర్శించండి | @mutualfundssahihai | @MFSahiHai | Mutual Funds Sahi Hai
మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.
1102.2019C

## నేటి బీటెక్ అమ్మాయిలే రేపటి టెక్ నిపుణులు

- అల్పాదాయ వర్గాల నుంచే అధిక పోటీ
- ప్రత్యేక శిక్షణకు వంద మంది ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: బీటెక్ పూర్తయిన అమ్మాయిలకు తాజా సాంకేతికతపై ఉమెన్ ఇంజినీర్స్(ఉయ్) పేరిట టాలెంట్ స్ప్రింట్ సంస్థ.. శిక్షణ ఇస్తోంది. దేశవ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానించగా, మొత్తం 83 విశ్వవిద్యాలయాల పరిధిలోని 7,276 మంది పోటీపడ్డారు. వారిలో తెలంగాణ, ఏపీ, పశ్చిమ బెంగాల్, దిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు, యూపీ నుంచి అధికంగా అభ్యర్థనలు అందాయి. వారిలో 100 మందిని ఎంపికచేశారు. దరఖాస్తుదారులను విశ్లేషించి, టెక్ కెరీర్‌పై వారి ఆకాంక్షలను విశ్లేషించారు. అమ్మాయిల్లో గ్లోబల్ టెక్ కెరీర్‌పై ఉన్న ఆకాంక్షకు, వారి తల్లిదండ్రుల విద్యానేపథ్యానికి ఎటువంటి సంబంధమూ లేదని తేలింది. తక్కువ కుటుంబ ఆదాయం ఉన్న వారి నుంచే అధిక దరఖాస్తులు వచ్చాయంటే- ఆ ఆదాయానికి, విద్యార్థినుల ఆకాంక్షలకు సంబంధం లేనట్లే. సంస్థ సీఈవో డాక్టర్ శంతను పాల్ మాట్లాడుతూ, చాలామంది ప్రతిభావంతులైన ఇంజినీరింగ్ అమ్మాయిలకు తగినంత పాటవం ఉన్నా సరైన కెరీర్ మార్గదర్శకం లభించడం లేదన్నారు. అందుకే ఉయ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించామన్నారు. వచ్చే మూడేళ్లలో 600 మంది బీటెక్ అమ్మాయిలను టెక్ నిపుణులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

### నివేదిక ముఖ్యాంశాలు

- ★ 7,276 మంది దరఖాస్తుదారుల్లో పరీక్ష రాసినవారు 3,075 మంది ఉన్నారు.
- ★ వారిలో 50 శాతం నగరాలు, 28 శాతం పట్టణాలు, 22 శాతం గ్రామాలకు చెందినవారు.
- ★ 33 శాతం మంది తమ కుటుంబాల నుంచి పట్టభద్రులైన మొదటి తరంవారే.
- ★ 83 శాతం మంది సంవత్సర కుటుంబ ఆదాయం రూ.6 లక్షల కంటే తక్కువే.
- ★ పరీక్ష రాసినవారిలో 40 శాతం మంది ఛాలెంజింగ్ కోడ్ రీడింగ్ అసెస్‌మెంట్‌లో ఉత్తీర్ణులయ్యారు.
- ★ పరీక్ష రాసిన ప్రతి ఐదుగురిలో ఒకరు ఉన్నత గ్లోబల్ కెరీర్‌ను చేరుకోగలిగే శక్తిసామర్థ్యాలున్నవారు.

## బీటెక్ సీట్లు 65,444.. అభ్యర్థులు 52,629

- ఇదీ ఎంసెట్ కన్వీనర్ కోటా సీట్ల పరిస్థితి
- అందరికీ సీట్లు వచ్చినా 13 వేల మిగులు?
- నేడు కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: ఎంసెట్ కౌన్సెలింగ్ ద్వారా కన్వీనర్ కోటాలో ప్రవేశానికి రాష్ట్రంలో 65,444 బీటెక్ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 52,629 మంది మాత్రమే పోటీపడుతున్నారు. ఇంజినీరింగ్‌లో 30 వరకు బ్రాంచీలు అందుబాటులో ఉన్నా.. ప్రధానంగా అయిదారు బ్రాంచీలకు అధిక మంది పోటీ పడుతుంటారు. ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఈసీఈ బ్రాంచీలకు ఎక్కువ మంది ఆప్షన్లు ఇచ్చుకుంటారు. దాంతో పలు బ్రాంచీల్లో సీట్లు మిగిలిపోనున్నాయి. ఎంసెట్ ప్రవేశాల కమిటీ బుధవారం సాయంత్రం సీట్లను కేటాయించనుంది. అభ్యర్థుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశం ద్వారా ఈ విషయం తెలియజేస్తారు. వారు వెబ్‌సైట్ నుంచి అలాట్‌మెంట్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ నెల 15వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా రుసుం చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. మొత్తం 52,629 మంది 24,66,595 ఐచ్ఛికాలు ఇచ్చారు. అంటే సగటున ఒక్కో విద్యార్థి 47 ఆప్షన్లు ఇచ్చినట్లు. అత్యధికంగా ఒక విద్యార్థి 770 ఐచ్ఛికాలు ఇచ్చారని ఎంసెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. ఐచ్ఛికాలు ఇచ్చిన అందరికీ సీట్లు వచ్చినా.. ఇంకా సుమారు 13 వేలు మిగులుతాయి.

## వీసీల నియామకానికి ప్రకటన జారీ

- 9 విశ్వవిద్యాలయాల్లో భర్తీకి నిర్ణయం
- దరఖాస్తు చేసేందుకు 23వ తేదీ తుది గడువు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది విశ్వవిద్యాలయాలకు నూతన ఉపకులపతులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 23లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్సిటీలకు ముగ్గురు సభ్యులతో కూడిన అన్వేషణ కమిటీలను నియమిస్తుంది. అందిన దరఖాస్తుల నుంచి అర్హులైన ముగ్గురిని కమిటీ ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతుంది. అందులో ఒకరిని గవర్నర్ నియమిస్తారు. దరఖాస్తులకు సంబంధించి పూర్తి వివరాలను www.tsche.ac.in ద్వారా తెలుసుకోవచ్చు.

### 9 విశ్వవిద్యాలయాలు ఇవే...

1. ఓయూ 2. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 3. జేఎన్‌టీయూహెచ్ 4. అంబేడ్కర్ 5. కాకతీయ 6. మహాత్మాగాంధీ(నల్గొండ) 7. శాతవాహన(కరీంనగర్) 8. పాలమూరు(మహబూబ్‌నగర్) 9. తెలంగాణ వర్సిటీ(నిజామాబాద్).

### మిగిలింది రెండు వర్సిటీలు

బాసరలోని ఆర్‌జీయూకేటీకి ప్రత్యేకంగా ఛాన్సలర్ ఉంటారు. ఉపకులపతిని నియమించాలంటే చట్టాన్ని మార్చుకోవాల్సి ఉంది. మాసబ్‌ట్యాంకులోని జేఎన్‌ఏఎఫ్‌ఏయూ ఉపకులపతి గడువు వచ్చే జనవరి వరకు ఉండటంతో ఆ విశ్వవిద్యాలయానికి నోటిఫికేషన్ ఇవ్వలేదు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఉద్యాన, పశు వైద్య వర్సిటీలకు కూడా ఉపకులపతులను నియమించాలని కొందరు కోరుతున్నారు.

## అల్ ఆరిఫ్ యునానీ వైద్యకళాశాల గుర్తింపు రద్దు

ఈనాడు, హైదరాబాద్: మౌలిక వసతులు, అధ్యాపకుల కొరత కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హైదరాబాద్ బండ్లగూడలోని అల్ ఆరిఫ్ యునానీ వైద్య కళాశాల గుర్తింపును రద్దు చేస్తున్నట్లు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అల్ ఆరిఫ్‌లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ టిబ్బి కళాశాలలో సర్దుబాటు చేస్తున్నామని, ఈ సర్దుబాటుకు సంబంధించి ఈ నెల 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని రామిరెడ్డి దూరవిద్య కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. 2014-15, 15-16, 16-17, 17-18 సంవత్సరాల్లో ఈ కళాశాలలో చేరిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు తప్పనిసరిగా హాజరవ్వాలని, సమాచారం కోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని రిజిస్ట్రార్ కోరారు.

## వేతనాలు క్రమం తప్పొద్దు

- మానవ వనరుల కొరత లేకుండా చూడాలి
- సమీక్షలో మంత్రి ఈటల ఆదేశాలు



ఈనాడు, హైదరాబాద్: వైద్యఆరోగ్యశాఖలో ఒప్పంద, పొరుగు సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు వేతనాలను క్రమం తప్పకుండా చెల్లించాలని ఆ శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు అంశాలపై ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యపరికరాల నిర్వహణ తీరు లోపభూయిష్ఠంగా ఉండడంతో విలువైన పరికరాలు పనిచేయకుండా మూలన పడుతున్నాయని, సత్వరమే సమస్యను చక్కదిద్దాలని సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులు, మాతాశిశు సంరక్షణ కేంద్రాలు, బోధనాసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాలని, అందుబాటులో ఉన్న సౌకర్యాలను సక్రమంగా వినియోగించాలన్నారు. భవనాల నిర్వహణ, మరమ్మతుల కోసం విభాగాధిపతుల వద్ద కొంత మొత్తంలో నిధులు అందుబాటులో ఉంచాలని మార్గదర్శనం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో వైద్యఆరోగ్య శాఖలో దాదాపు 10వేలకు పైగా కొత్త పోస్టులను మంజూరు చేశామని, నియామక ప్రక్రియ వేర్వేరు దశల్లో ఉందని, అడ్డంకులను తొలగించడంలో అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే జారీ చేసిన నియామక ప్రకటనలను టీఎస్‌పీఎస్సీ ద్వారా అలాగే కొనసాగిస్తూ.. నూతన నియామకాలను వైద్య నియామక సంస్థ ద్వారా చేపట్టడంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ శాశ్వత నియామక ప్రక్రియలో సాంకేతిక కారణాలతో జాప్యం ఏర్పడుతుంటే.. తాత్కాలిక ప్రాతిపదికనైనా నియామకాలు చేపట్టి మానవ వనరుల కొరత లేకుండా చూడాలని సూచించారు. ఆయుష్ అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంపు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పారు.

# సంకీర్ణానికి తాత్కాలిక ఉపశమనం

- 8 మంది రాజీనామాలు చెల్లవు
- విడతల వారీగా సభ్యులను విచారిస్తానన్న స్పీకర్
- దిగిరాని అసమ్మతి నేతలు
- కర్ణాటక రాజకీయాలపై కేంద్రానికి గవర్నర్ నివేదిక



బెంగళూరు విధానసౌధ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేతలు వేణుగోపాల్, సిద్ధరామయ్య తదితరులు

ఈనాడు డిజిటల్, బెంగళూరు: కర్ణాటక సంకీర్ణ ప్రభుత్వం కాస్త ఊపిరి పీల్చుకుంది. ఎమ్మెల్యేల రాజీనామాల్లో ఎనిమిది మందికి సంబంధించిన ప్రతులలో లోపాలున్నాయని స్పీకర్ రమేశ్‌కుమార్ ప్రకటించారు. వాటిని తిరస్కరించారు. మరో ఐదుగురి రాజీనామాలను పునఃపరిశీలించేందుకు విడతల వారీగా తనను కలవాలని గడువు విధించారు. ఈ పరిణామంతో నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. స్పీకర్ నిర్ణయంతో ముంబయిలో బస చేస్తున్న 11 మంది అసమ్మతి ఎమ్మెల్యేలు డోలాయమానంలో పడ్డారు. వారు బెట్టు మాత్రం వీడటం లేదు.

### స్పీకర్ ఏం చెప్పారంటే..

స్పీకర్ రమేశ్‌కుమార్ మంగళవారం ఉదయం విధానసౌధకు చేరుకున్నారు. తన కార్యాలయానికి వచ్చిన రాజీనామాలను పరిశీలించారు. 'నేను ఈ నెల 6న (శనివారం) సాయంత్రం నాల్గింటివరకు కార్యాలయంలోనే ఉన్నా. అప్పుడు ఎమ్మెల్యేలెవరూ కలవలేదు. పైగా రాజీనామాలపై ముందుగా సమాచారమివ్వలేదు. ఈ నెల 1న నా నివాసంలో ఆనంద్‌సింగ్ రాజీనామా సమర్పించారు. నేను లేనప్పుడు మిగిలిన 13 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన రాజీనామా ప్రతుల్లో ఎనిమిది నిబంధనలకు లోబడి లేవు. మిగిలిన ఐదుగురిలో ఆనంద్‌సింగ్, నారాయణగౌడ, ప్రతాప్‌గౌడ పాటిల్ 12వ తేదీన, గోపాలయ్య, రామలింగారెడ్డి 15న నన్ను కలిసి వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. స్వతంత్ర సభ్యులైన ఇద్దరు మంత్రులు తమ మంత్రి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు గవర్నర్‌కు పత్రాన్ని సమర్పించారు. ముఖ్యమంత్రిని కాకుండా గవర్నర్‌ను వారెందుకు కలిశారో తెలియడం లేదు. సభ్యులు తనకు అందించిన రాజీనామాలను పరిశీలించాల్సిందిగా గవర్నర్ నాకు లేఖ పంపారు. నా నిర్ణయాన్ని లేఖ ద్వారానే గవర్నర్‌కు పంపా' అని స్పీకర్ వెల్లడించారు. సీఎల్‌పీ సమావేశం తర్వాత కాంగ్రెస్ సభ్యులు రమేశ్ జార్ఖిహోళి, మహేశ్ కుమటహళ్లి, ప్రతాప్‌గౌడ పాటిల్‌పై చర్య తీసుకోవాలని ఆ పార్టీ శాసనసభా పక్షం ఫిర్యాదు చేసినట్లు స్పీకర్ తెలిపారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం వీరంతా మళ్లీ రాజీనామాలు సమర్పించే అవకాశం ఉంది. ఇటీవల కాంగ్రెస్ సస్పెండ్ చేసిన శివాజీనగర ఎమ్మెల్యే రోషన్‌బేగ్ మంగళవారం స్పీకర్‌కు రాజీనామా పత్రాన్నిచ్చారు. రాజకీయ పరిణామాలపై స్పీకర్ లేఖను గవర్నర్ స్వీకరించి కేంద్రానికి నివేదించారు.

### జేడీఎస్‌తో పొత్తు వద్దు: కాంగ్రెస్ సభ్యులు

పార్టీ ఎమ్మెల్యేల ఊహించని తిరుగుబాటును నివారించేందుకు మంగళవారం కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశమైంది. పార్టీకి రాజీనామా చేయగా మిగిలిన 67 మందిలో పది మంది గైర్హాజరయ్యారు. జేడీఎస్‌తో పొత్తు వద్దని అత్యధికులు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టం కింద అసమ్మతి నేతలపై చర్యలు తీసుకుంటామని సమావేశం అనంతరం సీఎల్పీ నేత, కాంగ్రెస్- జేడీఎస్ సమన్వయకర్త సిద్ధరామయ్య హెచ్చరించారు. పార్టీ అగ్రనేతలు గులాంనబీ ఆజాద్, అహ్మద్‌పటేల్ కూడా నగరానికి చేరుకున్నారు.

### వెనక్కి తగ్గిన రామలింగారెడ్డి!

అసమ్మతి బృందానికి నేతృత్వం వహించిన రామలింగారెడ్డితోపాటు ఆయన కుమార్తె సౌమ్యారెడ్డి మంగళవారం కొద్దిగా వెనక్కి తగ్గారు. నిర్ణయాన్ని మార్చుకునేలా కనిపించారు. మరోవైపు సోమవారం రాత్రి రిసార్టులకు తరలిన జేడీఎస్ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి కుమారస్వామి సమావేశమై 'ఆపరేషన్ కమల'కు లొంగిపోవద్దని సూచించారు. మరోవైపు ఎమ్మెల్యేల రాజీనామాలపై స్పీకర్ నిర్ణయాన్ని తప్పుపడుతూ భాజపా నేతలు ఆయన కార్యాలయానికి వెళ్లారు. ఆయన అక్కడ లేకపోవడంతో వెనుదిరిగారు.

## పార్లమెంటును కుదిపేసిన కర్ణాటక సంక్షోభం

- కాంగ్రెస్ సభ్యుల ఆందోళన
- బడ్జెట్‌పై చర్చ చేపట్టకుండానే రాజ్యసభ వాయిదా

దిల్లీ: కర్ణాటకలో నెలకొన్న రాజకీయ సంక్షోభంపై పార్లమెంటులో కాంగ్రెస్ మంగళవారం గళమెత్తింది. భాజపా తిరుగుబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించింది. లోక్‌సభ, రాజ్యసభల్లో తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. కర్ణాటక పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సభ్యులు నిరసనలకు దిగటంతో రాజ్యసభ కార్యకలాపాలకు పదే పదే అవరోధం కలిగింది. చివరకు ఎలాంటి చర్చ జరగకుండానే మధ్యాహ్నం 2 గంటల సమయంలో సభ వాయిదా పడింది. కర్ణాటకలో కాంగ్రెస్-జేడీ(ఎస్) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా తిరుగుబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తూ మంగళవారం రాజ్యసభ సమావేశమవగానే కాంగ్రెస్ సభ్యులు సభ మధ్యలోకి దూసుకెళ్లారు. వారికి సీపీఐ, సీపీఎం సభ్యుల నుంచి మద్దతు లభించింది. మరోవైపున ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించటాన్ని వ్యతిరేకిస్తూ తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కూడా సభా మధ్యలోకి రావటంతో సభాధ్యక్షుడు సభను తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి సమావేశమైనా అదే పరిస్థితి పునరావృతమవటంతో అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా సభ్యులు ఆందోళనకు దిగటంతో నిమిషాల వ్యవధిలోనే సభను తదుపరి రోజుకి వాయిదా వేశారు.

### లోక్‌సభలోనూ..

లోక్‌సభలో శూన్యగంట సమయంలో కాంగ్రెస్ పక్ష నేత అధిర్ రంజన్ చౌధురి కర్ణాటక పరిణామాలను లేవనెత్తేందుకు ప్రయత్నించారు. కర్ణాటక అంశంపై చర్చ సోమవారమే ముగిసిందని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. చౌధురిని మాట్లాడేందుకు అనుమతించలేదు. అనంతరం చౌధురి కాగితంపై కొన్ని నినాదాలు రాసి.. తమ పార్టీ ఎంపీలకు చేరవేశారు. 'నియంతృత్వాన్ని నిలిపివేయండి' అంటూ నినాదాలు చేస్తూ వారంతా వెల్‌లోకి దూసుకెళ్లారు. సభ నుంచి వాకౌట్ చేశారు. డీఎంకే సభ్యులు కూడా వారిని అనుసరించారు. కర్ణాటక పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా లోక్‌సభలో నినాదాలు చేశారు. 17వ లోక్‌సభలో రాహుల్ నినాదాలు చేయడం ఇదే తొలిసారి.

## స్పీకర్ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాం: మురళీధర్‌రావు



భువనగిరి, న్యూస్‌టుడే: కర్ణాటకలో రాజకీయ సంక్షోభంపై అక్కడి స్పీకర్ తుది నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సభ్యత్వ నమోదు ప్రారంభించేందుకు మంగళవారం భువనగిరికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్-జేడీఎస్ కూటమి భాజపా, మోదీకి వ్యతిరేకంగా ఏర్పడిందని, అది ఎక్కువ రోజులు నిలవదని ఇప్పుడు స్పష్టమైందన్నారు. స్పీకర్ తుది నిర్ణయంపైనే తమ భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. భాజపాకు 105 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, రాష్ట్రపతి పాలనకు వెళ్లే అవకాశం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్న తెరాస నేతల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. కమీషన్లకు కక్కుర్తిపడి కేంద్రం ఇస్తున్న నిధులను దుర్వినియోగం చేస్తున్నారని మురళీధర్‌రావు దుయ్యబట్టారు.

## పోలవరానికి మళ్లీ టెండర్లు?

- ట్రాన్స్‌ట్రాయ్‌తో ఒప్పందం రద్దు
- నిపుణుల కమిటీ సిఫార్సు
- నేడు నివేదిక సమర్పణ

ఈనాడు, అమరావతి: పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుత ప్రధాన గుత్తేదారు ట్రాన్స్‌ట్రాయ్‌తో ఒప్పందాన్ని రద్దు చేసి కొత్తగా టెండర్లను పిలవాలని ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సు చేసినట్లు తెలిసింది. ప్రధాన గుత్తేదారుతో ఒప్పందం రద్దయితే ఇక ఉప గుత్తేదారులకు అవకాశం ఉండదని, అందువల్ల మొత్తం అన్ని పనులకు కొత్తగా టెండర్లు పిలవాల్సిందేనని సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో చోటుచేసుకున్న అవకతవకలు, అంచనాల పెంపు, నిబంధనల ఉల్లంఘనల వంటి అంశాలపై పరిశీలన జరిపి నివేదిక ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఇంజినీర్లతో ఒక కమిటీని నియమించిన విషయం తెలిసిందే. తొలుత వీరిని పోలవరం ప్రాజెక్టుపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరింది. దీంతో పోలవరం ప్రాజెక్టుకు 2005లో టెండర్లు పిలిచిన నాటి నుంచి చోటుచేసుకున్న అన్ని పరిణామాలపై కమిటీ దృష్టి సారించింది. గత 5ఏళ్ల తెదేపా ప్రభుత్వ కాలంలో తీసుకున్న నిర్ణయాలను, ఉత్తర్వులను సమగ్రంగా సమీక్షించింది. పోలవరం ఇంజినీరు ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజినీరు శ్రీధర్‌లను కమిటీ ప్రశ్నించింది. మొత్తం అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించిన మీదట ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేస్తూ నివేదికను సిద్ధం చేసింది. సీల్డ్ కవరులో ఉన్న ఈ నివేదికను బుధవారం జల వనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేయనున్నారు.

★ మరోవైపు పోలవరం ప్రధాన ప్రాజెక్టులో భాగమైన హైడల్ ప్రాజెక్టు టెండర్లనూ రద్దు చేయాలని నిపుణుల కమిటీ సిఫార్సు చేస్తున్నట్లు తెలిసింది. తొలుత విద్యుత్తు కేంద్రం పునాది పనులను ట్రాన్స్‌ట్రాయ్‌కే అప్పజెప్పారు. ఆ తర్వాత టెండర్లు పిలిచి రూ.3220.28 కోట్ల విలువతో నవయుగ సంస్థకు అప్పగించారు. ఆ తర్వాత రూ.5338.95 కోట్లకు ఈ ప్రాజెక్టు అంచనాలను సవరించారు. ఏ మాత్రం పనులు చేపట్టకుండానే 10శాతం మొబిలైజేషన్ అడ్వాన్సుగా రూ.310 కోట్లను ఎలా చెల్లించారని కమిటీ తప్పుబట్టినట్లు సమాచారం.

### పిటిషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకోవాలి

గోదావరి, కృష్ణా జలాల సమస్యను ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని, దీనికంటే ముందు 2 రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలను పరిష్కరించుకోవాలని సాగునీటిరంగ నిపుణుడు టి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో 'గోదావరి- కృష్ణా నదీ జలాల వినియోగం- ఆంధ్రప్రదేశ్ వైఖరి' అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. ఇందులో లక్ష్మీనారాయణ ప్రసంగించారు. పోలవరం ప్రాజెక్టుపై ఇతర రాష్ట్రాలతోపాటు తెలంగాణ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందన్నారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతోపాటు నికర జలాల సమస్య తేలాలని, అప్పుడే ఇద్దరు ముఖ్యమంత్రుల చర్చలకు విశ్వసనీయత కలుగుతుందన్నారు.

### 'పోలవరం'పై విచారణ వాయిదా

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలంటూ ఒడిశా, తెలంగాణ, రేలా స్వచ్ఛంద సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు 4 వారాలపాటు వాయిదా వేసింది. ఈ పిటిషన్లను మంగళవారం జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ శంతనుగౌడర్, జస్టిస్ అజయ్ రస్తోగిలతో కూడిన ధర్మాసనం విచారించింది.

## 5 గంటలకే తహసీల్దారు కార్యాలయాల బంద్

ఈనాడు, హైదరాబాద్: ఎన్నికల సమయంలో బదిలీ చేసిన ఉద్యోగులను వెంటనే తిరిగి పాత స్థానాలకు బదిలీ చేయాలని తెలంగాణ తహసీల్దార్ల సంఘం(టీజీటీఏ) చేపట్టిన ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలో చాలా జిల్లాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటలకే తహసీల్దారు కార్యాలయాలు మూతపడ్డాయి. ఈ నెల 15వ తేదీ వరకు వర్క్ టు రూల్ నిర్వహించిన అనంతరం సామూహిక సెలవులు పెట్టనున్నట్లు సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. మంగళవారం నిర్దిష్ట పని గంటల వరకు మాత్రమే కార్యాలయాలు నిర్వహించి సాయంత్రం 5 గంటలకు మూసివేశారు. సీసీఎల్ఏ కార్యాలయం, 31 కలెక్టరేట్లు, 75 రెవెన్యూ డివిజన్లు, 584 తహసీల్దారు కార్యాలయాల్లో తహసీల్దార్లు వర్క్ టు రూల్ పాటించినట్లు టీజీటీఏ ప్రకటించింది. బదిలీల జాప్యంపై సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌతంకుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీని కలిసి వివరించారు.




# రూ.200 కోసం 5 వేల కిలోమీటర్ల ప్రయాణం



- ఔరంగాబాద్ వచ్చిన కెన్యా విదేశీ వ్యవహారాల మంత్రి రిచర్డ్
- 20 ఏళ్ల తర్వాత అప్పు తీర్చే ప్రయత్నం

భారత్-కెన్యాల మధ్య దూరం ఎంత? సుమారుగా 5,013 కిలోమీటర్లు. ఆఫ్రికా ఖండంలో ఉన్న ఆ చిన్న దేశం నుంచి మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వచ్చారు ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి రిచర్డ్. వచ్చి రూ.200 అప్పు తీర్చే ప్రయత్నం చేశారు. ఇంతకీ విషయం ఏమిటంటే రిచర్డ్ టోంగీ ఔరంగాబాద్‌లోని మౌలానా కళాశాలలో 20 ఏళ్ల క్రితం చదువుకున్నారు. ఆ సమయంలో వఖేహడేనగర్ ప్రాంతంలో ఉండేవారు. అప్పట్లో స్థానిక వ్యాపారి గవాలీ దుకాణం నుంచి నిత్యావసర వస్తువులు తీసుకునేవారు. ఈ క్రమంలో రూ.200 బాకీ పడ్డారు. అనంతరం రిచర్డ్ కెన్యా వెళ్లిపోయారు. కాలచక్రం గిర్రున తిరిగి 20 ఏళ్లు గడిచిపోయాయి. ప్రస్తుతం రిచర్డ్ కెన్యా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అయ్యారు. అయినప్పటికీ గవాలీ కుటుంబానికి రూ.200 ఇవ్వాలన్న సంగతిని మాత్రం మరచిపోలేదు. ఈ క్రమంలో మంగళవారం ఔరంగాబాద్ వచ్చి గవాలీ వారసుడు కాశీనాథ్ గవాలీకి రూ. 200 ఇవ్వబోయారు. దీంతో ఒక్కసారిగా భావోద్వేగానికి గురైన కాశీనాథ్ రూ.200 తీసుకునేందుకు నిరాకరించారు. రిచర్డ్‌కు, ఆయన భార్యకు చక్కని విందు ఇచ్చారు. తాను చదువుకునే రోజుల్లో గవాలీ కుటుంబం ఎంతగానో సహకరించిందని ఈ సందర్భంగా రిచర్డ్ తన భార్యకు చెప్పారు.

ఈటీవీ భారత్ — యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

# హైకోర్టును ఆశ్రయించిన హృతిక్ రోషన్

## హైదరాబాద్‌లో నమోదైన కేసుపై..

**ఈనాడు, హైదరాబాద్:** తప్పుడు వివరాలతో తమపై కూకట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైందని, కొట్టివేయాలని కోరుతూ బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్‌తో పాటు కల్ట్‌ఫిట్ హెల్త్‌కేర్ సంస్థ డైరెక్టర్లు ముకేష్ బన్సాల్, అంకిత్ నగోరి, నిర్వహణాధికారి ఎస్.మణి సుబ్బయ్యలు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. మంగళవారం జస్టిస్ జి.శ్రీదేవి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, తప్పు అంశాలతో ఐ.శ్రీకాంత్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అతడు సభ్యత్వాన్ని రద్దు చేసుకోవడం వల్లనే సంస్థ జిమ్ సెంటర్‌కు అనుమతించలేదన్నారు. హృతిక్ రోషన్‌తో పాటు డైరెక్టర్లకు రోజువారీ వ్యవహారాలతో సంబంధం లేదని చెప్పారు. వాదనలను విన్న న్యాయమూర్తి తెలంగాణ ప్రభుత్వానికి, ఫిర్యాదీకి నోటీసులు జారీచేశారు. అప్పటివరకు చర్యలు తీసుకోరాదని పోలీసులను ఆదేశించారు.

### *రవిప్రకాశ్ పిటిషన్లపై విచారణ 21కి వాయిదా*

తనపై పోలీసులు పెట్టిన మూడు కేసులను కొట్టివేయాలంటూ టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్ దాఖలుచేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ ఈ నెల 21వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ శ్రీదేవి మంగళవారం విచారణ చేపట్టినప్పటికీ.. ఆయన దాఖలుచేసిన ముందస్తు బెయిలు పిటిషన్‌పై తీర్పు రిజర్వులో ఉన్నందున, అనంతరమే విచారణ నిర్వహిస్తామన్నారు. సినీ నటుడు శివాజీ దాఖలుచేసిన పిటిషన్‌పైనా విచారణను 21వ తేదీకే వాయిదా వేశారు.

# సంగారెడ్డికి గోదావరి జలాలు తరలించండి

**హైదరాబాద్, న్యూస్‌టుడే:** గోదావరి నీటిని పటాన్‌చెరు మీదుగా సంగారెడ్డికి తరలించేందుకు కార్యాచరణ రూపొందించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్యమంత్రికి లేఖ రాశారు. సంగారెడ్డి, హైదరాబాద్ జంటనగరాల ప్రజల దాహార్తిని తీర్చే సింగూరు-మంజీరా ఎండిపోయాయని, భూగర్భ జలాలు అడుగంటాయని అసెంబ్లీ మీడియా హాలులో చెప్పారు. గోదావరి నీటిని సంగారెడ్డికి చేర్చి ప్రజల దాహార్తి తీర్చాలని సీఎంను జగ్గారెడ్డి కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు పీసీసీ సమన్వయకర్తలు

**హైదరాబాద్, న్యూస్‌టుడే:** త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పీసీసీ జిల్లా సమన్వయకర్తలను నియమించింది. పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులకు ఈ బాధ్యతలు అప్పగించింది. మున్సిపల్ స్థాయి నాయకులను సమన్వయపరుస్తూ ఎన్నికలకు వారిని సిద్ధం చేసే బాధ్యతలను అప్పగించింది. 13, 14, 15 తేదీల్లో మున్సిపల్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.

**అభ్యర్థుల ఎంపికకు కమిటీలు:** మున్సిపల్ ఎన్నికల్లో వార్డు పదవి, మున్సిపల్ ఛైర్మన్ పదవులకు పోటీచేసే అభ్యర్థుల ఎంపిక కోసం కమిటీలు ఏర్పాటుచేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఎమ్మెల్యే లేదా పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి; ఎంపీ లేదా పోటీచేసిన ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు, మాజీ జడ్పీ ఛైర్మన్లు, మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు సభ్యులుగా ఉంటారు.

# నెలాఖరు వరకు 6 ప్యాసింజరు రైళ్ల రద్దు

**డోర్నకల్, న్యూస్‌టుడే:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్ మీదుగా నడిచే ఆరు ప్యాసింజర్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే జులై 31 వరకు రద్దు చేసింది. ఇది బుధవారం నుంచి అమల్లోకి వస్తుంది. మణుగూరు - కాజీపేట మధ్య ప్యాసింజరు రైళ్లు (57657/58), డోర్నకల్ జంక్షన్- భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) మధ్య నడిచే రైళ్లను (57145/46) పూర్తిగా రద్దు చేశారు. విజయవాడ - భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) (67245/46) ప్యాసింజరు రైళ్లను డోర్నకల్ వరకే నడపనున్నారు. పట్టాల మరమ్మతుల దృష్ట్యా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని రైల్వే వర్గాలు మంగళవారం తెలిపాయి.

Admission Guidence for
MBBS
U.P. ONLINE REGISTRATION
LOW SCORE / LOW PACKAGE
8466029052/8466963781




*T&C apply. Ex-showroom price Telangana of TVS Radeon ES Mag BS IV Variant. Prices subject to change without prior notice. #For further details, please visit www.tvsradeon.com.
^5 year warranty without any additional charges. ##Finance at the sole discretion of the financer. TVS Showrooms are open on all Sundays.

TVS 5 YEAR WARRANTY^ | ఉత్తమ మైలేజ్

FOR ALL BULK/INSTITUTIONAL REQUIREMENTS PLEASE MAIL: corporate.customersupport@tvsmotor.com ఆదర్శ టీవీఎస్, కరీంనగర్: 9870261378, ఆదర్శ టీవీఎస్, జగిత్యాల రోడ్: 8106505757, తిరుమల టీవీఎస్, గోదావరిఖని: 9870261768, వినయ్ టీవీఎస్, నిర్మల్: 9870261738, వినయ్ టీవీఎస్, మంచిర్యాల: 9870262747, విజయ్ టీవీఎస్, ఆదిలాబాద్: 9870260647, రాజా టీవీఎస్, వరంగల్: 9870262717, రంగరాయ టీవీఎస్, వరంగల్: 9870262499, ఆదర్శ టీవీఎస్, హనంకొండ: 9870262575, లక్ష్మి టీవీఎస్, నిజామాబాదు: 9870260660, లక్ష్మి టీవీఎస్, ఆర్మూర్ రోడ్, నిజామాబాదు: 9870261880, లక్ష్మి టీవీఎస్, బోధన్: 9821592327, శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, కామారెడ్డి: 9870260524, శ్రీ సాయి శ్రీనివాస టీవీఎస్, ఆర్మూర్: 9870261351, రంగ రాయ టీవీఎస్, ఖమ్మం: 9870262375, రంగ రాయ టీవీఎస్, కొత్తగూడెం: 9870262731, ఇందుబాల టీవీఎస్, కోదాడ: 9870263043, ఎల్ సిజిసి టీవీఎస్, మిర్యాలగూడ: 9870263051, శ్రీ ఎల్ వి టీవీఎస్, నల్గొండ: 9870262988, శ్రీ ఎల్ వి టీవీఎస్, డీవీకే రోడ్: 9870262307, శ్రీ ఎల్ వి టీవీఎస్, భువనగిరి: 9069139151, శ్రీ రామ టీవీఎస్, మహబూబ్ నగర్: 9069138235, శ్రీ రామ టీవీఎస్, బూత్పూర్ రోడ్: 9821597045, శ్రీ రామ టీవీఎస్ జడ్చర్ల: 9069138250, వెంకటేష్ టీవీఎస్, గద్వాల్: 9069138240, అంజలి టీవీఎస్, వనపర్తి: 9870259780.




THE TOYOTA ADVANTAGE EXPRESS 60-MINUTE MAINTENANCE* | WARRANTY UP TO 3 YEARS / 1,00,000 KM* | 24X7 ROADSIDE ASSISTANCE*

TOYOTA U TRUST Buy | Sell | Exchange - Used car | TALK TO TOYOTA FOR ENQUIRIES & FEEDBACK CONTACT TOLL FREE NO.: 1800-425-0001 DIRECT NO.: +91-80-6629-3001 | Q SERVICE | TOYOTA Connect | EM60 24x7 ROADSIDE ASSISTANCE | UNMATCHED WARRANTY* 3 years / 1,00,000 km *Conditions Apply

Safety Features (standard across all variants): ISOFIX Child Seat Tether Anchorage • TECT Body [Total Effective Control Technology] ABS + EBD + BA • Front Seatbelts with PT/FL

TKM reserves the right to change the design, specifications & colours without prior notice. * Conditions apply.

SCAN HERE TO KNOW MORE

Customised finance options available from our preferred finance partners: TOYOTA FINANCIAL SERVICES, HDFC BANK, SBI, ICICI Bank Car Loans, AXIS BANK, YES BANK, kotak, Bank of Baroda

**Karimnagar:** Kakatiya Toyota Ph: 8501921921; **Warangal:** Kakatiya Toyota Ph: 8501920920.

dentsuindia/een kar/05/19

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

గ్యాడ్జెట్ గురూ

## మ్యాచ్‌లకు ప్రత్యేకం



ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్‌ల్ని స్టేడియానికి వెళ్లి చూసే వారికంటే టీవీల్లో చూసే వారే ఎక్కువ. అందుకేనేమో దేశీయ కంపెనీ షిన్‌కో ప్రత్యేకంగా 'క్రికెట్ మోడ్'తో స్మార్ట్ ఎల్ఈడీ టీవీని మార్కెట్‌లోకి తెచ్చింది. క్రికెట్ మ్యాచ్‌లు చూస్తున్నప్పుడు పిక్చర్ మోడ్‌ని 'క్రికెట్ మోడ్'లోకి మార్చుకుంటే చాలు. మ్యాచ్‌ల్ని మరింత ఎక్కువ క్లారిటీతో చూడొచ్చు. తెర పరిమాణం 49 అంగుళాలు. క్వాడ్ కోర్ ప్రాసెసర్‌ని వాడారు. ర్యామ్ 1 జీబీ. ఇంటర్నల్ మెమొరీ 8 జీబీ. **ధర:** రూ.23,999

## టూత్‌బ్రష్‌లో పాటలు



పొద్దునే ఆలస్యంగా నిద్ర లేస్తారు. ఓ పక్క స్కూల్ టైమ్ అయిపోతుంటుంది. అప్పటికీ పిల్లలు పళ్లు తోముకోరు. బ్రష్‌కి పెట్టిన పేస్ట్ అలానే ఉంటుంది. కసిరితేనో.. పట్టుకుని వాష్‌రూమ్‌కి తీసుకెళ్తేగానీ బ్రష్ చేయరు. రోజూ ఇదే తంతు అయితే కష్టమే! అందుకే సోనీ, క్యోసెరా, లైన్ కంపెనీలు సంయుక్తంగా మ్యూజిక్ బ్రష్‌ని అందుబాటులోకి తెచ్చాయి. అదే ఇది. పేరు 'పొస్సి'. పిల్లలకు ప్రత్యేకంగా తయారు చేశారు. ఇదేం చేస్తుందంటే.. పళ్లు తోమేటప్పుడు మ్యూజిక్ ట్రాక్స్‌ని ప్లే చేస్తుంది. బ్రష్ చేయడం ఆపేస్తే పాట ప్లే అవ్వదు. అందుకు తగిన వ్యవస్థని బ్రష్ లోపల ఏర్పాటు చేశారు. పళ్లు తోముతున్నప్పుడు బ్రష్ హెడ్ నుంచి వెలువడే వైబ్రేషన్స్ ఆధారంగా మ్యూజిక్ ప్లే అవుతుంది. 3.5 జాక్‌తో బ్రష్‌ని స్మార్ట్‌ఫోన్‌కి కనెక్ట్ చేసి కావాల్సిన ట్రాక్స్‌ని ప్లే అయ్యేలా చేయొచ్చు. కావాలంటే మ్యూజిక్ ప్లే అవ్వకుండా మ్యూట్ చేసుకునే వీలుంది.

## పర్‌ఫెక్ట్ 'ప్యాడ్‌లు'



ఇప్పటి పలు అవసరాలకు ట్యాబ్లెట్‌లను వాడాల్సి వస్తుంది. అందుకేనేమో హానర్ కొత్తగా రెండు వేరియంట్స్‌లో 'ప్యాడ్ 5' సిరీస్‌ని గ్యాడ్జెట్ ప్రియులకు పరిచయం చేసింది. వీటి తాకే తెరల పరిమాణం 8, 10.1 అంగుళాలు. రెండింటి స్క్రీన్ రిజల్యూషన్ ఒకటే. 1920x1200 పిక్సల్స్. బ్యాటరీ సామర్థ్యం 5,100 ఎంఏహెచ్. చిన్న ప్యాడ్‌కి 3జీబీ ర్యామ్, 32జీబీ స్టోరేజీ ఉంది. డ్యూయల్ కెమెరాలు (8 మెగాపిక్సల్). **ధర:** రూ. 15,499 ● పెద్ద ప్యాడ్ విషయానికొస్తే.. 4జీబీ ర్యామ్ 64 స్టోరేజీ. **ధర:** రూ. 16,999.

## ఐదు కెమెరాలతో నోకియా



రెండుకాదు.. మూడు కాదు.. ఏకంగా ఐదు కెమెరాలతో నోకియా '9 ప్యూర్‌వ్యూ' మొబైల్ లవర్స్‌ని అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఈ తరహాలో అందుబాటులోకి వచ్చిన తొలి తరం ఫోన్ ఇదే. రెండు 12 మెగాపిక్సల్ (మోనోక్రోమ్ సెన్సర్స్). మరో మూడు 12 మెగాపిక్సల్ (ఆర్‌జీబీ సెన్సర్స్). అన్ని కెమెరాలు క్లిక్ మనిపించిన ఫొటో ఒక్కటిగా మెర్జ్ అవ్వడం దీంట్లోని ప్రత్యేకత. ముందు కెమెరా సామర్థ్యం 20 మెగాపిక్సల్. ఎలాంటి నాచ్ లేకుండా అంచుల వరకూ తాకేతెరతో రూపొందించారు. తెర పరిమాణం 5.99 అంగుళాలు. క్వాడ్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే. రిజల్యూషన్ 1440 x 2960 పిక్సల్స్. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 845 చిప్‌సెట్‌ని వాడారు. ర్యామ్ 6జీబీ. ఇంటర్నల్ మెమొరీ 128జీబీ. బ్యాటరీ సామర్థ్యం 3,320 ఎంఏహెచ్. వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్టు ఉంది. అంచనా **ధర:** రూ.45,000.

## ఒకే ఛార్జ్‌తో 45 రోజులు



ఫోన్, ఫిట్‌నెస్ బ్యాండ్, స్మార్ట్ వాచ్.. ఏదైనా ఒక్కసారి ఛార్జ్ చేస్తే పది లేదంటే ఇరవై రోజులు వాడొచ్చు. కానీ, ఏకంగా 45 రోజులు వాడుకునేలా స్మార్ట్ వాచ్ అందుబాటులోకి వస్తే? అదే హువాయ్ కంపెనీ ప్రవేశపెట్టిన Amazfit Bip Lite. చూడ్డానికి ఇంచుమించు యాపిల్ వాచ్‌లా కనిపిస్తుంది. ధర మాత్రం బడ్జెట్‌లోనే. హార్ట్‌రేట్ సెన్సర్‌తో ఇది పని చేస్తుంది. అన్ని రకాల వ్యాయామాల్ని వాచ్ ట్రాక్ చేస్తుంది. ఫోన్‌కి వచ్చే యాప్ నోటిఫికేషన్స్‌ని దీంట్లో చూడొచ్చు. డయల్ పరిమాణం 1.28 అంగుళాలు. **ధర:** రూ.3,999.

# చేస్తారా... క్రికెట్ సాగు?



**క్రికెట్ ప్రొటీన్ న్యూట్రిబార్లు... క్రికెట్ కుకీస్... క్రికెట్ పాస్తా.. ఇలా అమెరికాలో 'క్రికెట్ డైట్'ని చాలా ఇష్టంగా తింటున్నారు. ఆ... క్రికెట్ మానియా నడుస్తుంది కదా. ఆ కోవకి చెందిందే ఈ డైట్ అనుకుంటున్నారేమో. కాదండోయ్. ఇక్కడ క్రికెట్ అంటే.. కీచురాళ్లు లేదా మిడతల జాతికి చెందిన కీటకాలని అర్థం. వాటితో చేసిన ఆహారమే పైవన్నీ. పెరుగుతున్న జనాభాని, తగ్గుతున్న నీటి వనరులని దృష్టిలో పెట్టుకుని ప్రపంచ ఆహార అవసరాలని తీర్చడానికి వివిధ దేశాలు 'ఇన్‌సెక్ట్ ఫార్మింగ్' లేదా 'కీటకసాగు'ని మొదలుపెట్టాయి. రానున్న కాలంలో జంతువులు, మనుషుల్లో తలెత్తబోయే ప్రొటీన్ లోపాలని తగ్గించడానికీ, నీటిని సద్వినియోగం చేసుకోవడానికి కీటకాల సాగే ప్రధాన మార్గంగా మారుతుందట...**

ఆదివారం వస్తే చాలు చలో చికెన్ సెంటర్... ఇంకా మనసు పడితే మటన్ దుకాణం! మరికొందరయితే వారంలో ఏడు రోజులూ చేప, మాంసం తిన్నా సంతృప్తి చెందరు. సరే... ఎవరిష్టం వాళ్లదిలే అనుకుందాం అంటే ఓ సమస్యొచ్చింది. ఏమిటా సమస్య? మనం ఇంతగా ఇష్టపడి లొట్టలేసుకుని తినే మాంసాహారానికీ, ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న నీటి కటకటకి ఉన్న సంబంధమే ఆ సమస్య. మేకలు, కోళ్లు, గొర్రెలు.. ఇలా మాంసాన్నిచ్చే ఇతర జీవుల పెంపకానికయ్యే నీటి వినియోగం భారీగా పెరుగుతోంది. అలాగని శాకాహారానికి మారిపోదాం అనుకుంటున్నారేమో! పంటల సాగుకయ్యే నీటి వినియోగం కూడా తక్కువేం కాదు. పర్యావరణ మార్పుల కారణంగా... పంటల దిగుబడితోపాటు, నాణ్యతా దెబ్బతింటోంది. దీంతో 2050 నాటికి మనుషులే కాదు, ఇతర జీవజాతి కూడా తీవ్రమైన ప్రొటీన్ లోపాలని ఎదుర్కొంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి దీనికి ప్రత్యామ్నాయం? 'ఇన్‌సెక్ట్ ఫార్మింగ్' లేదా అచ్చ తెలుగులో క్రిమికీటకాల సాగేనంటున్నారు నిపుణులు.

### ఏ పోషకాలుంటాయి?

ఇన్‌సెక్ట్ డైట్... ప్రొటీన్లని పెద్దమొత్తంలో అందించే ఆహారం ఇది. ప్రొటీన్లతోపాటు జీర్ణవ్యవస్థకు మేలుచేసే ప్రొబయోటిక్, సూక్ష్మపోషకాలు పుష్కలంగా ఉంటాయి. వ్యాధినిరోధకశక్తిని పెంచే బీ12, రైబోఫ్లావిన్, విటమిన్ ఎ వంటివి వీటి నుంచి అందుతాయి. ఖనిజాలు, లవణాలతోపాటు పీచు పుష్కలంగా ఉంటుంది.

### చేపల దాణాగా...

వివిధ ఆహార అవసరాల కోసం ఇలా పురుగులని పెంచడం చట్ట సమ్మతమేనా? రెండేళ్ల క్రితమే ఈయూ కమిషన్ ఈ రకమైన ఆహారాన్ని చేపలకు దాణాగా వేయడానికి అనుమతించింది. చెఫ్‌లు తమ సృజనాత్మక వంటకాల్లో వీటిని ఉపయోగించుకోవచ్చు కూడా.



### 21 వ శతాబ్దపు ఆహారం ఇదేనా?

వర్షాకాలం మొదలైన తర్వాత... తమిళనాడులో 'ఈసులు' లేదా 'ఈసల్ ఫ్రై' అనే ప్రత్యేకమైన వంటకానికి ఎక్కడలేని డిమాండ్ ఉంటుంది. కరివేపాకు, ఎండుమిర్చి వేసి కరకరలాడేలా చేసే ఈ వంటకాన్ని దేంతో చేస్తారో తెలుసా? వర్షం పడినప్పుడు దీపం చుట్టూ ముసురుకునే రెక్కల పురుగులు తెలుసుగా! వాటితోనే. మన దగ్గర కూడా ఉసుళ్లని మరమరాల్లా వేయిస్తారు. అంతెందుకు.. ఉత్తరాదిన కొన్ని ప్రాంతాల్లో ఎర్రచీమల పచ్చడిని చాలా ఇష్టంగా తింటారు. ఇక ఈశాన్య రాష్ట్రాల గురించి చెప్పడానికేముంది. పురుగు, పుట్ర దేన్నీ వదలరు. యమ్మీ...యమ్మీగా వండుకుని తినేస్తారు. మెక్సికో, ఆఫ్రికా, అమెరికా అని తేడా లేకుండా కీటకాలతో రుచికరమైన వంటకాలు చేసుకునే సంప్రదాయం అన్నిచోట్లా ఉంది. అయితే పప్పుధాన్యాలు, కోళ్లు, మేకలు... ఇతరత్రా జంతుజాతిని తినేవారితో పోలిస్తే వీరిది చాలా తక్కువ శాతం. భవిష్యత్తులో ప్రపంచ జనాభా 900 కోట్లకు చేరుకుంటే అంతమందికి ఆహారాన్ని సమకూర్చడానికి ఇప్పుడున్న ఆహార వనరులు మనకు సరిపోవు. మనకే కాదు జంతువులకూ తిండి కరవవుతుంది. ఇలాంటి సమయంలో మనకంటే కొన్నివేల రెట్లు అధికంగా ఉండే కీటకాల నుంచి 'అగ్రి ప్రొటీన్' తయారుచేసి ఆహారంగా వినియోగించాలని అమెరికా, బ్రిటన్, యూరప్ దేశాలు భావిస్తున్నాయి.

### పర్యావరణాన్ని కాపాడేందుకే...



పప్పుధాన్యాలు, సంప్రదాయక మాంసంలోకన్నా ఈ కీటకాల నుంచి అందే ప్రొటీన్లు చాలా ఎక్కువ. ఒక కిలో మాంసం మన చేతికి రావడానికి సగటున 15,000 లీటర్ల నీళ్లు ఖర్చవుతాయి. అదే కీటకాలు తమ జీవితకాలంలో ఎనిమిది లీటర్ల కంటే ఎక్కువ నీటిని వినియోగించవు. ఒక కిలో సంప్రదాయక మాంసం తయారుచేయడానికి అయ్యే సమయం, ఖర్చు కూడా చాలా ఎక్కువ. అదే.. కీటకాలయితే తమ సంతతిని చాలా వేగంగా వృద్ధి చెందిస్తాయి. ఒక మిడత మూడు వారాల్లో పెరిగి పెద్దయి 1500 గుడ్లు పెడితే... ఒక పశువు పెరగడానికి రెండేళ్లకు పైగా సమయం తీసుకుంటుంది. కీటకాలతో పోలిస్తే నిర్వహణ వ్యయం 12 రెట్లు అధికంగా ఉంటుంది. జంతువుల నుంచి వ్యాపించే హెచ్1ఎన్1, మ్యాడ్‌కౌ వంటి వ్యాధులు వ్యాపించడానికి ఆస్కారం లేదు. అంతకుమించి పశువుల నుంచి వెలువడే మీథేన్ వంటి హరిత వాయువులను పెద్దఎత్తున నియంత్రించగలుగుతాం. వీటిపెంపకం కోసం వ్యవసాయ భూముల్లో కేటాయిస్తున్న భూములశాతం తగ్గుతుంది.

### సాగు సాగేదిలా....



మిడతలు, కీచురాళ్లు, మీల్‌వార్మ్స్‌తో పాటు పెంకుపురుగు, బ్లాక్ సోల్జర్ ఫ్లై వంటి తినదగ్గ కీటకాలని ఫారమ్‌లలో పెంచుతారు. తేనెటీగలు, పట్టు పురుగుల పెంపకం మాదిరిగానే ఈ సాగూ ఉంటుంది. కీటకాల రకాలని బట్టి లార్వా, ప్యూపా, అభివృద్ధి చెందిన దశల్లో ఉన్న వాటిని వేరుచేసి వివిధ అవసరాలకు తగ్గట్టుగా గ్రేడింగ్ చేస్తారు. డ్రైయింగ్ పద్ధతిలో వీటిల్లోని తేమని తొలగించి ఎక్కువ కాలం నిల్వ ఉండేట్టు చేస్తున్నారు. పారిస్‌లోని ఎన్‌సెక్ట్ సంస్థ ఈ సాగుని పెద్దఎత్తునే చేస్తోంది. ఈ పద్ధతిలో నెలకి 30 టన్నుల ప్రొటీన్‌ని ఉత్పత్తి చేస్తోంది. అన్నట్టు ఇవి తీసుకునే ఆహారం కూడా ఖరీదైనదేం కాదు. మిగిలిపోయిన ఆహారాన్నే వీటికి అందిస్తారు. ఈ కీటకాల విసర్జితాలని సైతం ఎరువులుగా వాడుతున్నారు. అగ్రిప్రొటీన్‌గా వ్యవహరించే ఈ ఆహారాన్ని చెట్లకి, చేపలకి, జంతువులకి ప్రధాన ఆహారంగా మారుస్తున్నారు. ప్రస్తుతం చేపల పెంపకం దార్లు ఈ ఉత్పత్తులని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

సెక్యూరిటీ

## లాగిన్ 'చెక్‌అప్' అవసరం!

**ఏదో ఒక పాస్‌వర్డ్ పెట్టుకుంటాం. రక్షణ నిమిత్తం ఎప్పటికప్పుడు మార్చేస్తుంటాం. అయినా, హ్యాకర్ల దాడులతో ఎప్పుడెక్కడ డేటాకి ముప్పు వస్తుందేమోనని ఆలోచించని నెటిజన్ లేడు. ఎందుకంటే.. ఈ మధ్య కాలంలో చోటు చేసుకుంటున్న సైబర్ దాడులే సాక్ష్యం. అందుకే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మీరు నిత్యం వాడుతున్న వెబ్ సర్వీసులపై ఓ కన్నేసి ఉంచడం అనివార్యం. అందుకు ఏం చేయాలి?**

### గూగుల్ ప్రత్యేకంగా..

మీరు క్రోమ్ బ్రౌజర్ వాడుతున్నట్లయితే గూగుల్ అందించే ప్రత్యేక సర్వీసుని ఎక్స్‌టెన్షన్ రూపంలో జత చేసుకోవచ్చు. ఏంటా సర్వీసు అంటే.. 'గూగుల్ పాస్‌వర్డ్ చెక్‌అప్'. క్రోమ్ వెబ్ స్టోర్‌లోకి వెళ్లి ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఒకసారి బ్రౌజర్‌కి తోడయ్యాక మీ లాగిన్ ఏమేరకు భద్రమో చెబుతుంది. మీరు దేంట్లోకైనా లాగిన్ అయినప్పుడు మీ డేటా ఏదైనా హ్యాకర్ల ఉచ్చులో ఉంటే వెంటనే అలర్ట్ చేస్తుంది. వాడుతున్న పాస్‌వర్డ్‌ని మార్చుకోమని సూచిస్తుంది.

**డౌన్‌లోడ్ లింక్:** http:t.ly/2EVJUD2



### మేనేజర్‌లు వాడుతున్నారా?

ఒకటా.. రెండా? చాలానే ఆన్‌లైన్ సర్వీసుల్ని వాడుతుంటాం. అన్నీ గుర్తుపెట్టుకుంటారు. కానీ, ఏయే సర్వీసులు హ్యాకర్ల ఉచ్చులో ఉన్నాయని ఎలా తెలిసేది? 'పాస్‌వర్డ్ మేనేజర్ల'ను వాడి తెలుసుకోవచ్చు. కీపర్, డ్యాష్‌లేన్.. లాంటివి అందుకు అనుకూలమైనవి. వాడుతున్న సర్వీసులకు సంబంధించిన లాగిన్ తాళాల్ని పాస్‌వర్డ్ మేనేజర్లతో భద్రం చేసుకుంటే లాకర్‌లో పెట్టుకున్నట్టే. అంతేకాదు.. ఏయే పాస్‌వర్డ్‌లకు ముప్పు ఉందో ముందే తెలుసుకునేందుకు వీలుంటుంది. ఎక్కువ కాలం పాటు ఒకే పాస్‌వర్డ్‌ని వాడుతున్నట్లయితే మార్చుకోమని సూచిస్తాయి కూడా. వాడుతున్న పాస్‌వర్డ్ మేనేజర్ అప్లికేషన్ ఆధారంగా ఆయా సర్వీసుల్ని వాడుకుని పదిలం చేసుకోవచ్చు.

### 'హిస్టరీ' చూడండి

మీరు వాడుతున్న వాటిని ఇతరులు ఎవరైనా వాడుతున్నారేమో అనే సందేహం ఎప్పుడోకప్పుడు వస్తుంది. ఉదాహరణకు ఫేస్‌బుక్ వాల్‌పై మీరు షేర్ చేయని పోస్టింగ్‌లు.. చేయని కామెంట్‌లు.. కనిపిస్తాయి. అప్పుడేం చేస్తారు? ముందుగా హిస్టరీని చెక్ చేయాలి. ఫేస్‌బుక్ ఒక్కటే కాదు. ఇంచుమించు అన్ని సర్వీసుల్లోనూ హిస్టరీ సదుపాయం ఉంది. సెట్టింగ్స్‌లోకి వెళ్లి చూస్తే కనిపిస్తుంది. ఫేస్‌బుక్‌లో 'సెక్యూరిటీ అండ్ లాగిన్'లోకి వెళ్తే లాగిన్ వివరాలు కనిపిస్తాయి. ఫేస్‌బుక్ ఎకౌంట్‌ని ఏయే డివైజ్‌ల్లో లాగిన్ చేశారో చూడొచ్చు. మీరు వాడని సిస్టం ఏదైనా కనిపిస్తే వెంటనే లాగ్ అవుట్ చేసి పాస్‌వర్డ్ మార్చేయాలి. అలాగే, 'ఆథరైజ్‌డ్ లాగిన్స్' విభాగంలోకి వెళ్లి ఏయే డివైజ్‌లకు (సిస్టమ్, ఫోన్) అనుమతి ఇచ్చారో చెక్ చేయొచ్చు. అక్కర్లేని వాటిని తొలగించాలి. ఇదే మాదిరిగా జీమెయిల్‌లోనూ లాగిన్ యాక్టివిటీని చెక్ చేయొచ్చు.

స్మార్ట్ గ్యాడ్జెట్

## భలే ఫీచర్లతో బడ్జెట్ ఫోన్లు



**రూ.15వేల లోపు మంచి ఫీచర్లున్న స్మార్ట్‌ఫోన్ కావాలనుకుంటున్నారా అయితే ఈ మధ్యే దేశీయ మార్కెట్‌లోకి వచ్చిన ఈ ఫోన్‌లపై ఓ లుక్కేయండి..**

### ఒప్పో కె 1



ఒప్పో కంపెనీ నుంచి వచ్చిన బడ్జెట్ ఫోన్. 6.41 అంగుళాల డిస్‌ప్లే, ముందు కెమెరా 25 మెగాపిక్సల్, వెనక 16, 2 మెగాపిక్సల్. బ్యాటరీ సామర్థ్యం 3600ఎంఏహెచ్. స్నాప్‌డ్రాగన్ 660 ప్రాసెసర్‌ని వాడారు. ఆండ్రాయిడ్ పై 9 ఓఎస్‌తో పని చేస్తుంది. **ధర:** రూ.14,990

### గెలాక్సీ ఎం30



సామ్‌సంగ్ నుంచి పరిచయమైన అత్యధిక బ్యాటరీ సామర్థ్యం ఉన్న బడ్జెట్ ఫోన్. 6.4 అంగుళాల డిస్‌ప్లే, ముందు కెమెరా 16 మెగాపిక్సల్, వెనక మూడు కెమెరాలు (13, 5, 5 మెగాపిక్సల్). 5000ఎంఏహెచ్ బ్యాటరీ. ఎగ్జినోస్ 7904 ప్రాసెసర్. ఆండ్రాయిడ్ ఓరియో ఓఎస్‌తో పని చేస్తుంది. **ధర:** రూ. 14,990

### షియోమి రెడ్‌మి నోట్ 7 ఎస్



ఆకట్టుకునే డిజైన్‌తో షియోమి కంపెనీ నుంచి వచ్చిన బడ్జెట్ ఫోన్. 6.3 అంగుళాల డిస్‌ప్లే, ముందు కెమెరా 13 మెగాపిక్సల్, వెనక 48, 5 మెగాపిక్సల్. 4000 ఎంఏహెచ్ బ్యాటరీ, స్నాప్‌డ్రాగన్ 660 ప్రాసెసర్. ఆండ్రాయిడ్ పై 9 ఓఎస్‌తో పని చేస్తుంది. **ధర:** రూ.10,999

# ఈనాడు సినిమా


విజయ్ దేవరకొండ

## కాలేజీలో కామ్రేడ్

విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటించిన చిత్రం 'డియర్ కామ్రేడ్'. ఫైట్ ఫర్ వాట్ యు లవ్ అనేది ఉపశీర్షిక. భరత్ కమ్మ దర్శకుడు. మైత్రీ మూవీస్, బిగ్ బెన్ సంస్థలు నిర్మించాయి. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, మోహన్ చెరుకూరి నిర్మాతలు. ఈనెల 26న విడుదల కానుంది. గురువారం ట్రైలర్‌ని విడుదల చేస్తారు. నిర్మాతలు మాట్లాడుతూ "కాలేజీ నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని ఒకేసారి విడుదల చేస్తున్నాం. ప్రచార చిత్రాలకు, పాటలకు మంచి స్పందన వచ్చింది. నిర్మాణానంతర కార్యక్రమాలు తుది దశకు చేరుకున్నాయ"న్నారు. సంగీతం: జస్టిన్ ప్రభాకర్

"'ఓ బేబీ' లాంటి విజయవంతమైన చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. అందులోనూ అగ్ర కథానాయిక సమంత పక్కన నటించడం మరింత సంతోషాన్ని కలిగించింద"న్నారు నాగశౌర్య. నందిని రెడ్డి తెరకెక్కించిన 'ఓ బేబీ'లో నాగశౌర్య ఓ కీలకమైన పాత్రలో కనిపించారు. ఆ చిత్రం ఇటీవలే విడుదలైంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో నాగశౌర్య విలేకర్లతో ముచ్చటించారు.

## రెండోసారి చేద్దామని సమంత అడిగింది


నాగశౌర్య

'మురారి' సినిమా చూసినప్పటి నుంచీ లక్ష్మిగారితో కలసి నటించాలని ఉండేది. ఇప్పుడు ఆమె నటించిన సినిమాలో నేనూ భాగం పంచుకోవడం ఆనందంగా ఉంది. లక్ష్మిగారి బాడీలాంగ్వేజ్, నటనని పరిశీలించడానికే ఓరోజు సెట్‌కి వెళ్లారు సమంత. ఆ తరవాతే.. తాను షూటింగ్‌లో పాల్గొన్నారు. సమంత శ్రద్ధకు అదే నిదర్శనం. మామూలుగా నాకు సిగ్గు ఎక్కువ. అయితే చిత్రీకరణ సమయంలో సమంత ఎంతో ప్రోత్సహించారు. మా ఇద్దరి మధ్య ఆసక్తికరమైన సన్నివేశం ఒకటి ఉంది. తను చెప్పిన సంభాషణకి నవ్వాపుకోలేక తాగేవాటిని తనపైనే ఉమ్మేసే సన్నివేశం అది. దీన్ని ఒకే టేక్‌లో చేద్దామనుకున్నాను. ఒక టేక్‌లోనే ఓకే అయింది. కానీ ఆ సన్నివేశం మరింత సహజంగా ఉండాలనే తపనతో 'మనం రెండోసారి చేద్దాం' అని అడిగారామె. సమంత ఏకాగ్రత, కథని పండించడానికి ఆమె పడే తపనకు ఆ సందర్భం అద్దం పట్టింది. ముందు నన్ను అతిథి పాత్ర కోసమే తీసుకున్నారు. తర్వాత నా పాత్ర పరిధిని ఇంకొంచెం పెంచారు".

- "ప్రేక్షకులు సహజత్వాన్ని ఇష్టపడుతున్నారు. 'అశ్వత్థామ' చిత్రంలో 14 నిమిషాలుండే సన్నివేశంలో డూప్ లేకుండా నటించే ప్రయత్నం చేశా. అప్పుడే కాలికి దెబ్బ తగిలింది. దాంతో విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. నేను నటిస్తున్న మూడు సినిమాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. అవసరాల శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న 'పలానా అబ్బాయి పలానా అమ్మాయి'తో పాటు సంతోష్ దర్శకత్వంలో 'పార్థు'లో నటిస్తున్నా".


నాగార్జున, రకుల్‌ప్రీత్ సింగ్

## ఇంట్లో అగరొత్తులు బయట సిగరెట్లు

ఆ అమ్మాయి పేరు అవంతిక. ఇంట్లో చాలా పద్ధతిగా ఉంటుంది. చల్లగాలిలా హాయిగా మాట్లాడుతుంది. పెద్దవాళ్లంటే అమితమైన గౌరవం. ఇక భక్తికి కొదవ లేదు. ఇదంతా ఇంటి వరకే. బయటకు వస్తే మాత్రం ఆ చల్లగాలి కాస్తా తుపానుగా మారిపోతుంది. అగరొత్తులు వెలిగించిన అమ్మాయి.. సిగరెట్టు ముట్టించి గుప్పు గుప్పుమంటుంది. చూడ్డానికి 'యూ' సర్టిఫికెట్. లోపలంతా పక్కా 'ఎ' సర్టిఫికెట్ బొమ్మ. ఇంతకీ ఈ అవంతిక ఎవరు? 'మన్మథుడు'తో తనకున్న అనుబంధం ఏంటి? ఈ విషయలు తెలియాలంటే 'మన్మథుడు 2' చూడాల్సిందే. నాగార్జున కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. రకుల్‌ప్రీత్ సింగ్ కథానాయిక. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. మనం ఎంటర్‌ప్రైజెస్, ఆనంది ఆర్ట్స్, వయాకామ్ 18 సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. చిత్రీకరణ పూర్తయింది. ఆగస్టు 9న విడుదల చేస్తున్నారు. మంగళవారం అవంతికగా రకుల్ పాత్రని పరిచయం చేస్తూ ఓ టీజర్‌ని విడుదల చేశారు. "ఇప్పటి వరకూ విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. అవంతికగా రకుల్ పాత్ర గుర్తుండిపోతుంది. త్వరలోనే పాటల్ని విడుదల చేస్తామ"ని చిత్రబృందం తెలిపింది. సంగీతం: చైతన్య భరద్వాజ్.

## బన్నీతో రాశీ ఖన్నా?


రాశీ ఖన్నా


అల్లు అర్జున్

అల్లు అర్జున్ కథానాయకుడిగా 'ఐకాన్' అనే చిత్రం తెరకెక్కబోతోంది. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తారు. దిల్‌రాజు నిర్మాత. ఈ చిత్రంలో కథానాయికగా రాశీ ఖన్నాని ఎంచుకున్నట్టు తెలుస్తోంది. బన్నీ, రాశీ జంటగా నటించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం త్రివిక్రమ్‌తో కలసి ఓ సినిమా చేస్తున్నారు అల్లు అర్జున్. అది చిత్రీకరణ దశలో ఉంది. ఆ వెంటనే 'ఐకాన్' పట్టాలెక్కుతుంది. ఇప్పటికే 'ఐకాన్' స్క్రిప్టు సిద్ధమైపోయింది. బన్నీ రాక కోసమే చిత్రబృందం ఎదురుచూస్తోంది. త్వరలోనే రాశీ ఖన్నా ఎంట్రీకి సంబంధించిన అధికారిక ప్రకటన రావొచ్చు.

"చిన్నోడిని హీరో చేయాలి.. పెద్దోడిని దర్శకుడిగా చూడాలి అని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. ఇప్పుడాయన కోరిక ప్రకారమే నేను కథానాయకుడిగా మీ ముందుకు వస్తున్నా" అన్నారు దివంగత నటుడు శ్రీహరి కుమారుడు మేఘాంశ్. 'రాజ్‌దూత్'తో కథానాయకుడిగా పరిచయమవుతున్నారు. అర్జున్ గున్నా - కార్తిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు మేఘాంశ్.

## రియల్ స్టార్ అనే పదం అతనికే సరిపోతుంది


మేఘాంశ్

"రాజ్‌దూత్ అనే బైక్.. అందులోని వజ్రాల చుట్టూ అల్లుకున్న కథ ఇది. ఆ బైక్‌ను వెతికి పట్టుకోవడం కోసమే నేను ప్రయత్నిస్తుంటాను. రోడ్డు ప్రయాణం నేపథ్యంలో సాగుతుంది. రెండు మూడు రకాల జోనర్లు మిళితమైన కథ. నాపై ఎలాంటి ఒత్తిడి పడకుండా ఉండాలనే టీజర్ విడుదలయ్యే వరకు నా ఎంట్రీ గురించి ఎక్కడా బయట పడనీయలేదు. చిత్రీకరణకు అమ్మ వచ్చినా కంగారు పడేవాణ్ని. తొలిసారి కెమెరా ముందు నిలబడినప్పుడు కాస్త భయం అనిపించింది. క్రమంగా అలవాటు పడ్డా. కొత్తవాళ్లమైనా సినిమా కోసం బాగా కష్టపడ్డాం. 45 డిగ్రీల ఎండల్లో చిత్రీకరణ జరిపాం. ఇందులోని మా అల్లరితనం, కథలోని సహజత్వం, పాటలు.. అన్నీ ఆకట్టుకుంటాయి".

- "నటుడు తేజ వద్ద కొన్ని రోజులు శిక్షణ తీసుకున్నా. ఆయన 'బాహుబలి'లో వేగుగా నటించారు. నా నటన విషయంలో అమ్మ - అన్నయ్య సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ సినిమాను అర్జున్ - కార్తిక్ చక్కగా తెరకెక్కించారు. వీరిద్దరూ గతంలో సుధీర్ వర్మ దగ్గర రచయితలుగా చేశారు. హైదరాబాద్, రాజమండ్రి, రంపచోడవరం పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరణ జరిగింది".
- "నేను బీబీఎమ్ చదివా. నటనపై చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉండేది. స్కూల్ రోజుల నుంచే నాటకాల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. 'అందరితో మంచిగా ఉండండి. ప్రతి ఒక్కరినీ సమానంగా చూడండి. సాయానికి ముందుండండి' అని నాన్న చెబుతుండేవారు. నటనలో నాన్న, డ్యాన్స్‌లో అమ్మ నాకు స్ఫూర్తి. రియల్ స్టార్ అన్న పదం నాకంటే అన్నయ్యకే ఎక్కువ సరిపోతుంది. ప్రస్తుతం దర్శకత్వ శిక్షణలో ఉన్నాడు. కథలు సిద్ధం చేసుకోవడానికి మరో నాలుగేళ్ల సమయం పడుతుంది".
- "నాన్న చనిపోయాక మేమంతా చిత్ర పరిశ్రమకు దూరమయ్యాం. నా టీజర్ విడుదలయ్యాక సాయిధరమ్ తేజ్, శ్రీను వైట్ల, మంచు మనోజ్ అన్న.. ఇలా ప్రతి ఒక్కరూ అభినందించారు. నాన్న ఉండుంటే నా ఎంట్రీ మరో రకంగా ఉండేది. ప్రతిదాన్ని ఆయనే దగ్గరుండి చూసుకునేవారు".


'సాండ్ కీ ఆంఖ్'లో తాప్సి

## మజ్జిగ చిలకగలదు... గన్ను పట్టగలదు!

తాప్సి తెల్లారుజామునే నిద్ర లేస్తుంది. లేవగానే ఫోన్ తీసుకుని ఫేస్‌బుక్ చూడదు. ఇంటి ముందర దొడ్లో ఉన్న ఆవుల దగ్గరికెళ్లి పేడ ఎత్తేస్తుంది. ఆ తర్వాత పాలు పితుక్కొస్తుంది. ఇక కవ్వానికి తాడు బిగించి సుయ్ సుయ్‌మంటూ మజ్జిగ చిలుకుతుంది. ఇంటి పనులే కాదు.. పొలానికి వెళ్లి ట్రాక్టర్‌తో ఎంచక్కా దున్నేస్తుంది. పనులయ్యాక తుపాకీ చేతపట్టి షూటింగ్ సాధన చేస్తుంది. ఆమె వదిన భూమి పెడ్నేకర్‌కూ అదే వ్యాపకం. ఆ సరదానే వారికి పేరు తెచ్చిపెట్టింది. ఓ మారుమూల పల్లెటూళ్లో పుట్టిన వారు ప్రపంచంలోనే వయోవృద్ధులైన షూటర్లుగా గుర్తింపు తెచ్చుకున్నారు. వారి షూటింగ్ సత్తా ఏంటో తెలియాలంటే దీపావళికి రాబోతున్న 'సాండ్ కీ ఆంఖ్' చిత్రం చూడాల్సిందే. రివాల్వర్ దాదీ, షూటర్ దాదీగా పేరు తెచ్చుకున్న 80 ఏళ్ల ప్రకాషి తొమార్, 87 ఏళ్ల చంద్రో తొమార్‌ల జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రమిది. తాప్సి, భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తుషార్ హీరానందని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించిన పోస్టర్‌లను ఆన్‌లైన్‌లో పంచుకుంది తాప్సి. ఆమె మజ్జిగ చిలుకుతూ, రోకలి పట్టుకుని, ట్రాక్టర్ నడుపుతూ ఉన్న ఆ పోస్టర్లు సినిమాపై ఆసక్తి రేపుతున్నాయి.

## రైలు పైన 6 గంటల ప్రయాణం


హృతిక్ రోషన్

వారాంతం వచ్చిందంటే చాలు.. హృతిక్ రోషన్ రైలెక్కుతాడు. టికెట్టు తీసుకోవడానికి డబ్బు లేక రైలు పైకి ఎక్కి కూర్చుంటాడు. అలా ఆరు గంటలు ప్రయాణించి వారణాసి వెళ్తుంటాడు. అంత కష్టపడి అక్కడికెళ్లేది లైబ్రరీలో కూర్చొని చదువుకోవడానికి! అక్కడి బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం గ్రంథాలయంలో దొరికే గణిత శాస్త్రానికి సంబంధించిన విదేశీ పుస్తకాలను అధ్యయనం చేస్తుంటాడు. ఆయనకు గణితమంటే అంత ఆసక్తి. కాలక్రమంలో ఆయన తన లాంటి పేద విద్యార్థులను గణితంలో మెరికల్లా తయారు చేసేందుకు 'సూపర్ 30' పేరుతో ఓ శిక్షణ సంస్థను ప్రారంభించాడు. దాని ద్వారా దేశవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు తెచ్చుకున్నాడు. ఆ కథేంటో తెలియాలంటే 'సూపర్ 30' చూడాల్సిందే. ప్రముఖ ఐఐటీ శిక్షకుడు ఆనంద్ కుమార్ జీవితకథతో తెరకెక్కిన చిత్రమిది. హృతిక్ రోషన్ కథానాయకుడిగా నటించారు. వికాస్ భల్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి హృతిక్ లుక్ విడుదలైంది. యుక్త వయసు విద్యార్థిగా కనిపిస్తున్న హృతిక్ రైలు పైన ఎక్కి కూర్చొన్న ఆ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ నెల 12న ఈ చిత్రం విడుదలవుతోంది.

"కేవలం లిప్‌లాక్‌లుంటేనే ప్రేమ కథలు అయిపోవు. ప్రేమలో నిజాయతీ కనిపించాలి. అలాంటి ప్రేమకథ 'దొరసాని'. ఇది 1980 కాలం నాటి ప్రేమకథ. వాస్తవికతతో నడుస్తుంద"న్నారు ఆనంద్ దేవరకొండ. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమిది. శివాత్మిక కథానాయిక. కె.వి.ఆర్. మహేంద్ర దర్శకుడు. శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆనంద్ దేవరకొండ మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు.


ఆనంద్ దేవరకొండ

## నిజాయతీ ఉన్న ప్రేమకథ.. 'దొరసాని'

"రాజు అనే పేదింటి కుర్రాడికీ, దొరసానికీ మధ్య నడిచే ప్రేమకథ ఈ చిత్రం. వాస్తవ సంఘటనలే ఈ కథకు ఆధారం. కరీంనగర్, వరంగల్, కోదాడ, సిద్ధిపేట, నడిగుడం గడి లాంటి ప్రాంతాల్లో చిత్రీకరించాం. కన్నడ నటుడు కిషోర్ తప్ప అంతా కొత్తవాళ్లే. సంగీతం, ఛాయాగ్రహణం సినిమాకి ప్రాణం పోశాయి. ఇందులోని నా పాత్రకి, నిజజీవితంలోని నా వ్యవహార శైలికి సంబంధం ఉండదు. రాజుగా తెలంగాణ యాసలో మాట్లాడాను. షూటింగ్‌కి ముందు నిర్వహించిన వర్క్‌షాప్ బాగా ఉపయోగపడింది. కథని చెప్పేటప్పుడే నాకు సినిమాని కళ్ల ముందు చూపించారు దర్శకుడు. తను భవిష్యత్తులో గొప్ప దర్శకుడు అవుతారనిపిస్తోంది. ఈ సినిమాని అన్నయ్య విజయ్ దేవరకొండకి చూపిస్తే తను చాలా గర్వపడ్డాడు. తన స్పందన ఈ సినిమాపై నాకున్న నమ్మకాన్ని మరింత పెంచింది. శివాత్మిక దొరసాని పాత్రలో జీవించింది".

- "నా తెరంగేట్రం వెనుక అన్నయ్య హస్తం లేదు. మా ఇద్దరికీ సినిమాల పిచ్చి ఉంది. తనలానే నేనూ థియేటర్ ఆర్ట్స్ చేశా. అన్నయ్య నటుడు కాకపోయినా దర్శకుడు అవుతాడనిపించేది. నేనేమో ఉద్యోగ రీత్యా యు.ఎస్ వెళ్లా. కొన్నాళ్లకి ఉద్యోగం మానేసి ఇక్కడికి వచ్చేశా. 'పెళ్లిచూపులు', 'అర్జున్‌రెడ్డి' చిత్రాల తర్వాత అన్నయ్య బిజీ అయిపోయాడు. తనని చూసి నాక్కూడా సినిమాల్లో ప్రయత్నించాలనిపించింది. ఇది వరకే మధుర శ్రీధర్, వెంకట సిద్ధారెడ్డిలతో పరిచయం ఉంది. వాళ్లే మహేంద్రతో కథ చెప్పించారు. ఆ కథ నాకు నచ్చింది. అప్పుడు కూడా అన్నయ్యకు ఈ విషయం చెప్పలేదు. నా ఇష్టప్రకారమే ఈ కథ ఎంచుకున్నా. నా ప్రయత్నం ఫలిస్తుందనే నమ్మకం ప్రచార చిత్రం, పాటలకి వస్తోన్న స్పందనను బట్టి కలుగుతోంది. ఇక ముందూ సరికొత్త కథలను ఎంచుకుంటా. త్వరలో రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని చేయబోతున్నా. వినోద్ దర్శకత్వం వహిస్తారు".

### పంచ్ డైలాగ్

**నీ సంతోషం కోసం ఇతరులను ఇబ్బంది పెట్టకు. ఇతరులు చేసిన తప్పులకు నీ సంతోషాన్ని వదులుకోకు.**

చిత్రం: మారి 2

– పంపినవారు: కొత్తపల్లి నాగలక్ష్మి, ఈమెయిల్



క్యాన్సర్ చివరిదశ... చనిపోవాలిక, బతకలేక అదో నరకయాతనే. ఆ వ్యాధిగ్రస్థుల దీనస్థితిని చూసి కొన్నిసార్లు కుటుంబ సభ్యులూ ఇబ్బందిపడొచ్చు. అలాంటివారికి ఆమె అమ్మవుతోంది. చివరి శ్వాస విడిచే వరకు వారిని చంటి బిడ్డలా ఆదరిస్తోంది. వైద్యసాయం అందిస్తూ... చిరునవ్వుతో చనిపోయేలా ఆసరా అందిస్తోంది. ఆమే... విజయలక్ష్మి మహాదేవన్.

# చిరునవ్వుతో చనిపోయేలా...

మాది చెన్నై. కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసి ఎల్ఎల్‌బీ చదివా. చిన్నతనం నుంచే సామాజిక విషయాలపై ఆసక్తి ఉండటంతో తమిళ పత్రిక 'మైలై ఎక్స్‌ప్రెస్'ను ప్రారంభించా. స్థానిక విషయాలతో పాటు మానవీయ కోణంలో కథనాలిచ్చేదాన్ని. ఓసారి అడయార్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌కు వచ్చే రోగుల గురించి రాయాలనుకున్నా. అక్కడికెళ్లి వాళ్లను కలిసినప్పుడు ఆ నిరుపేద కుటుంబాల గురించి తెలిసింది. చికిత్స చేయించుకోలేక వారు పడే బాధ చూసి చలించిపోయా. అదే కథనంగా రాశా. వారికి మరేదైనా సాయం చేయాలనిపించేది. సమయం దొరికినప్పుడల్లా వాళ్ల గురించే ఆలోచించేదాన్ని.

## కేర్ సెంటర్ ఇలా...

అవకాశం ఉన్నప్పుడల్లా ఆసుపత్రికి వెళ్లి రోగులను పరామర్శించేదాన్ని. స్నేహితుల ద్వారా వారికి ఆర్థిక సాయం అందించేదాన్ని. అడయార్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్వాహకులు ఓ రోజు నన్ను పిలిచి వారు నిర్వహించే 'ధర్మశాల'లో వలంటీర్‌గా సేవలందించమని అడిగారు. రోగులు, వారితోపాటు వచ్చే వారికి అక్కడ వసతి కల్పించే బాధ్యత ఇచ్చారు. పత్రిక నిర్వహణను మరొకరికి అప్పగించి అయిదేళ్లపాటు వారికి సేవలందించా. కొందరికి క్యాన్సర్ వ్యాధి ముదిరిపోతుంది. వారు అక్కడే ఉండిపోతామని ఏడ్చేవారు. మరికొందరిని కన్నవాళ్లు, బంధువులు అనాథల్లా వదిలేసేవారు. వాళ్ల దీన స్థితి చూసినప్పుడు చాలా బాధేసేది. అటువంటి వారికి చేయూతను అందించాలనుకున్నా. అప్పటికే నాకు మహాదేవన్‌తో పెళ్లై, కవలపిల్లలున్నారు. నా భర్త ఈ ఆలోచనను ప్రోత్సహించారు. అమ్మానాన్ననూ అడిగా. నాన్న దురై 'రోగులకు సేవ చేయడమంటే భగవంతుడిని ప్రార్థించినట్లే' అని చెప్పారు. బెంగళూరు, కేరళలో ఉన్న ఇటువంటి సేవాకేంద్రాలకు వెళ్లి పరిశీలించి వచ్చా. అడయార్ క్యాన్సర్ ఆసుపత్రికి సమీపంలో ఓ భవనాన్ని అద్దెకు తీసుకొని 2013లో 'శ్రీమాతా క్యాన్సర్ కేర్'ను ప్రారంభించా. ఈ వ్యాధి ముదిరిన రోగులను మా కేంద్రానికి పంపించాలంటూ చెన్నై, పుదుచ్చేరి, బెంగళూరులోని ప్రభుత్వాసుపత్రులన్నింటికి లేఖలు రాశా.



## ఆమెతో మొదలు...

ఓ రోజు... చివరి రోజులు గడుపుతోన్న ఆరవిల్లి అనే నోటి క్యాన్సర్ రోగిని తీసుకెళ్లాలని స్థానిక ఆసుపత్రి నుంచి ఫోన్ వచ్చింది. ప్రత్యేక వార్డులో ఉంచారు. కుటుంబ సభ్యులు ఆమెను అనాథగా వదిలేశారు. ఆమెకు స్నానం చేయించి ఎనిమిది నెలలైందట. ఆమె వద్ద వస్తున్న దుర్వాసనకు ఎవరూ దగ్గరకు వెళ్లే సాహసం చేయలేదు. అంబులెన్సులో మా కేర్ సెంటర్‌కు తీసుకొచ్చా. ఆమే మా మొదటి పేషెంట్. రోజూ నాలుగైదు సార్లు నోటి పుండుకు డ్రెస్సింగ్ చేసి ఆహారం అందించేవాళ్లం. నాలుగు నెలల్లో మామూలు మనిషైంది. కుటుంబ సభ్యుల్ని చూడాలనే ఆమె చివరి కోరిక విని, వారిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చా. కనీసం ఓదార్పైనా ఇవ్వాలని కోరా. తరువాత ఆమె చనిపోయింది. ఇళయరాజా అనే నిరుపేద యువకుడికి రోడ్డు ప్రమాదంలో వెన్నుకు గాయమై, క్యాన్సర్‌కు దారి తీసింది. వైద్యులు బతకడన్నారు. ఓ వైద్య నిపుణుడు ఆపరేషన్ చేస్తే బతుకుతాడన్నారు. అన్ని రకాలుగా చేయూతనందించినా 15 రోజుల తరువాత చనిపోయాడు. ఇటువంటి ఎందరినో నేను మర్చిపోలేను. ఆరేళ్లలో దాదాపు 2,600 మందికి సేవలందించా. ఇక్కడ చనిపోయేవారిలో చాలా మంది నిరుపేదలే. వారికి మా నాన్న అంత్యక్రియలు చేస్తారు. 'అనాథలకు అంత్యక్రియలు చేయడమంటే అశ్వమేధయాగంతో సమానం' అని అంటారాయన. మా బంధువులు దీనిని వ్యతిరేకించినా నాన్న ఆ రోగుల చివరి సమయంలో సొంత వ్యక్తిగా నిలబడతారు.

## తెలుగు రాష్ట్రాల నుంచీ...

మా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి సహా దేశం నలుమూలల నుంచి క్యాన్సర్ బాధితులు వస్తున్నారు. చికిత్సకు వ్యాధి నయం కాదని తెలిసి చాలామంది మానసికంగా కుంగిపోతారు. వారికి నొప్పి నుంచి ఉపశమనం కలిగించడానికి ప్రయత్నిస్తాం. ఆహారాన్ని అందించి మానసికంగా ప్రశాంతంగా ఉండేలా చేస్తాం. ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. ఉదయం అల్పాహారం నుంచి రాత్రి భోజనం వరకు వారికిష్టమైనవే, వాళ్లు కోరినవే అందిస్తాం. వారితోపాటు సహాయకులు వస్తే... ఉచిత బస ఏర్పాటు చేస్తాం. మా కేంద్రం ద్వారా ప్రస్తుతం ప్రతి నెల మూత్రపిండాల సమస్యలతో బాధపడే 250 మందికి ఉచితంగా డయాలసిస్ చేయిస్తున్నాం. ఆ రోగుల చివరి దశ ఆనందంగా మార్చడమే నా ప్రయత్నం.

## అవగాహన అందిస్తున్నాం...

క్యాన్సర్ బాధితుల నిర్వహణకు నెలకు రూ.10 లక్షల రూపాయల వరకూ ఖర్చు అవుతుంది. ఇదంతా దాతలే సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న 20 పడకలు సరిపోవడం లేదు. వీటి సంఖ్య పెంచడం కోసం దురైపాక్కంలో పెద్ద భవనాన్ని నిర్మిస్తున్నాం. వీలైనంత ఎక్కువ మందికి సేవ చేయాలని ఉంది. క్యాన్సర్ గురించి కాలేజీలు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన అందిస్తా. తీసుకోవాల్సిన పోషకాహారం గురించీ చెబుతా. నాకు వచ్చిన ప్రశంసలు, అందుకున్న అవార్డులన్నీ ఇతరులకు సేవ చేయాలనే బాధ్యత నను మరింత పెంచుతున్నాయని భావిస్తున్నా.



బరువు తగ్గాలని ఎంత ప్రయత్నించినా... కొన్నిసార్లు ఫలితం ఉండదు. దానికి కారణాలు వెతికే కన్నా... ఈ ప్రత్యామ్నాయాలు ఎంచుకుని చూడండి. మార్పు ఉంటుంది.

# మాంసకృత్తులు ముఖ్యమే

- అతిగా వ్యాయామం చేస్తే చాలా తక్కువ సమయంలో సన్నగా అయిపోవచ్చని అనుకుంటారు కొందరు. దానివల్ల తక్కువ సమయంలో ఫలితం కనిపించినా... అది తాత్కాలికమే. రోజుకు గంట నుంచి గంటన్నర మాత్రమే సమయం పెట్టుకుని వ్యాయామాలు చేయండి. అదీ నిదానంగానే. ఆహారంలోనూ కొన్ని నియమాలు పాటిస్తే... మార్పు తప్పకుండా కనిపిస్తుంది.
- మీరు తీసుకునే పదార్థాల్లో మాంసకృత్తులు లేకపోతే... ఇకపై ఉండేలా చూసుకోండి. వీటిని ఆహారంలో చేర్చుకుంటే పొట్ట నిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలీ వేయదు.
- రోజూ మీరేం తీసుకుంటున్నారో గమనించుకోవడం అవసరం. కుదిరితే వాటన్నింటినీ ఓ పుస్తకంలో రాయండి. నెల గడిచాక దాన్ని చూసుకుంటే... ఎలాంటి పదార్థాలు తీసుకున్నారో అవగాహన వస్తుంది. వేటిని మానేయాలో తెలుస్తుంది.
- జిమ్ లేదా యోగా కేంద్రంలో వ్యాయామం చేస్తున్నారా... వారంలో ఒకటి రెండు రోజులు వాటిని తగ్గించుకుని ఆరుబయట ఓ అరగంట నడిచేలా చూసుకోండి. అవకాశం వచ్చినప్పుడల్లా నిల్చునేందుకు ప్రయత్నించండి.
- ఎక్కడికి వెళ్తున్నా సరే... మీ వెంట నీళ్ల సీసా ఉండాలి. దాహం వేసినా వేయకపోయినా అప్పుడప్పుడూ నీళ్లు తాగుతూ ఉంటే... డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాకుండా ఉంటుంది. ఆకలినీ అదుపులో ఉంచుకోవచ్చు.

## బంగారం వెండి

9న ముగింపు-క్రితం

| తమిళనాడు (రూ. లలో) | | |
|---|---|---|
| ఆర్నమెంట్ (గ్రా) | 3,264 | 3,303 |
| వెండి (గ్రా) | 40.80 | 41.00 |



| | హైదరాబాద్ | | విజయవాడ | | ప్రొద్దుటూరు | | రాజమహేంద్రవరం | | విశాఖపట్నం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బంగారం(24క్యా) | 35,330 | 35,720 | 35,370 | 35,720 | 34,250 | 34,250 | 35,330 | 35,660 | 34,980 | 35,480 |
| ఆర్నమెంట్ | 32,970 | 33,340 | 32,710 | 33,100 | 31,650 | 31,650 | 32,640 | 33,030 | 32,530 | 32,980 |
| వెండి(కిలో) | 38,780 | 39,050 | 39,200 | 39,200 | 38,900 | 38,900 | 38,900 | 39,100 | 38,500 | 39,500 |

# అలంకరణ చెదరకుండా...

చినుకుల కాలంలో ముఖం తాజాగా ఉండాలంటే... అలంకరణ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే...



- అలంకరణ చేసుకునే ముందు కొద్దిగా ప్రైమర్ రాసుకోవడం తప్పనిసరి. ఫౌండేషన్ ఎక్కువసేపు చెదిరిపోకుండా ఉంటుంది.
- ఈ కాలంలో మస్కారా వీలైనంత వరకూ వాడకూడదు. ఒకవేళ తప్పనిసరైతే... వాటర్‌ప్రూఫ్ రకాన్ని ఎంచుకోవాలి. అదీ ఒక కోటింగ్ మాత్రమే వేసుకోవాలి.
- వాతావరణం పొడిగా ఉన్నా సరే... ఈ కాలంలో అలంకరణ ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. ముఖ్యంగా ఐషాడోలు, బ్లష్‌ల జోలికి పోకూడదు.
- ఫినిషింగ్ స్ప్రేలు దొరుకుతాయి. అలంకరణ అంతా పూర్తయ్యాక దాన్ని కొద్దిగా వాడి చూడండి. ముఖం ఎక్కువసేపు తాజాగా కనిపిస్తుంది. మీరు వేసుకున్న కొంచెం అలంకరణ అయినా చెదిరిపోకుండా ఉంటుంది.

# ఆ ఆసక్తి సన్నగిల్లుతోందా?

**కొన్నిసార్లు ఏళ్లు గడిచేకొద్దీ భార్యాభర్తల్లో లైంగిక వాంఛలు తగ్గుతుంటాయి. దానికి కారణాలు తెలియక వైద్యుడి దగ్గరకు వెళ్లలేక బాధపడుతుంటారు. అలాంటివారు ఈ సమస్యలు ఉన్నాయేమో గమనించుకోండి.**

**అధికబరువు:** అవును... ఏ మాత్రం బరువున్నా... లైంగిక వాంఛలు కొంతవరకూ తగ్గే అవకాశాలు ఉంటాయంటున్నారు నిపుణులు. అధిక బరువుతో ఆత్మన్యూనతకు లోనవడమే కారణం. దాంతో కలయికను ఆనందించలేరు. ఇలాంటివారు రోజూ కనీసం గంటసేపు వ్యాయామం చేయడం తప్పనిసరి. సన్నబడటమే కాదు, ఇతర సమస్యలు ఉన్నా... అదుపులోకి వస్తాయి. చురుగ్గానూ మారతారు.

**మందులు వాడుతున్నారా:** అధికరక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచే మాత్రలు, గర్భనిరోధక మాత్రలు... వంటివి లైంగిక వాంఛల్ని కొంతవరకూ తగ్గిస్తాయి. అలాంటివి వాడుతోంటే సంబంధిత డాక్టరుతో ఓసారి మాట్లాడి ప్రత్యామ్నాయం అడగటం మంచిది.



**అసౌకర్యం:** కలయిక సమయంలో అసౌకర్యం, నొప్పి, బాధ వంటి వాటితోనూ ఆ ఆసక్తి సన్నగిల్లుతుంది. జననాంగాలు పొడిబారడమే దానికి కారణం. నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదిస్తే... ల్యూబికెంట్లు సూచిస్తారు.

**పనిఒత్తిడి:** దంపతులు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం, సమయం లేకపోవడం, పనిఒత్తిడి వంటివీ లైంగికాసక్తిని తగ్గిస్తాయి. దినచర్య పక్కా ప్రణాళికతో మార్చుకుని, ఇద్దరూ ఏకాంత సమయం కేటాయించుకునేలా చూసుకోండి.

# కూతురి కోసం ఎలా దాచాలి?

**నా కూతురి భవిష్యత్తు అవసరాల కోసం ప్రతినెల రూ.3000 సుకన్య సమృద్ధి యోజనలో మదుపు చేస్తున్నా. మరో రూ.3000 ఆమె కోసం పొదుపు చేయగలను. రాబోయే పదేళ్ల వరకు డబ్బు దాచే ఆలోచనలో ఉన్నా. ఏ పథకాన్ని ఎంచుకోవాలి?**

**- ఓ సోదరి**

## డియర్ వసుంధర



వై. మాధవిరెడ్డి
సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

✔ కూతురి భవిష్యత్తు అవసరాల కోసం ఇప్పటికే సుకన్య సమృద్ధి యోజన(ఎస్ఎస్‌వై)లో పెట్టుబడి పెడుతున్నారు. ఇదొక్క పథకమే ఆమె అవసరాలు తీర్చడానికి సరిపోతుందని చెప్పడానికి వీలు లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇతర పథకాల్లో పెట్టుబడి పెట్టాలనుకోవడం మంచి నిర్ణయం. ఎస్ఎస్‌వైతో అనేక లాభాలున్నాయి. ఆదాయపు పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. కనిష్ఠంగా రూ.250తోనే పెట్టుబడి పెట్టొచ్చు. వడ్డీ రేటు 8.4 శాతంగా ఉంది. ఈ పథకంలో రాబడి స్థిరంగా ఉండదు. 2014లో 'బేటీ బచావో-బేటీ పడావో'లో భాగంగా దీనిని ప్రారంభించినప్పుడు 9.1 శాతం వడ్డీ రేటు ఉండేది. అప్పటి నుంచి ఇది స్థిరంగా ఉండటం లేదు. భవిష్యత్తులో ఎలా ఉంటుందో చెప్పలేం. ఇందులో లాకింగ్ పీరియడ్ ఉంటుంది. డబ్బులు ఉపసంహరించుకునే విషయంలో కఠిన నిబంధనలు ఉన్నాయి. చదువు, ఇతర అవసరాల కోసం మధ్యలో ఆ డబ్బు తీయాలనుకుంటే కుదరదు. దీనితో పాటు మరికొన్ని పథకాలను సైతం ఎంచుకోవడం మేలు. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూపంలో ఈక్విటీ డైవర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్లల్లో పెట్టుబడి పెట్టొచ్చు. దీర్ఘకాలం మదుపు చేస్తారు కాబట్టి అంత నష్టభయం ఉండదు. 12 నుంచి 15 శాతం రాబడి ఉంటుంది. బ్యాలెన్స్‌డ్ ఫండ్ల(హైబ్రిడ్ ఫండ్లు)నూ ఎంచుకోవచ్చు. ఇందులో 10-12 శాతం రాబడి ఉంటుంది. నష్టభయం లేకుండా ప్రభుత్వ పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్‌లను ఎంచుకోవచ్చు. ఇందులో 7-8 శాతం రాబడి వస్తుంది.

మీ ప్రశ్నలు vasufin@eenadu.net కు పంపించగలరు.



# చదువు
వైవిధ్య

16

ఈనాడు

కరీంనగర్
బుధవారం జులై 10, 2019
e-mail: edc@eenadu.in


సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెం[illegible] రోజు రోజుకీ సంక్లిష్టమవుతున్నాయి. విద్య, ఉద్యోగం, వివాహం, వ్యాపారం... ఇలా జీవితంలోని ప్రతి దశలోనూ ఒత్తిడి, ఆందోళన. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ప్రవర్తనపై నియంత్రణ కోల్పోవడం, ఏది సరైందో.. ఏది కాదో తేల్చుకోలేక బాధలతో నలిగిపోతున్నారు. ఒక్కోసారి జీవితాన్ని ముగించడానికి సిద్ధమైపోతున్నారు. ఇలాంటి వారిని ఓదార్చి, సేద తీర్చి, మనోధైర్యాన్ని నింపి మళ్లీ జీవితంపై నమ్మకం పెంచేవాళ్లే మనస్తత్వ శాస్త్రవేత్తలు. ఈ ఉదాత్తమైన ఉద్యోగాన్ని చేయాలంటే కొన్ని కోర్సులు చేయాలి. ఆధునిక సమాజంలో సైకాలజీ నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది.

కెరియర్ గైడెన్స్ - సైకాలజీ

# ఓదార్చి.. సేదతీర్చి మనోబలాన్నిచ్చి!



ఒక వ్యక్తి ఆనందంగా ఉండాలంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ కలిగి ఉండాలి. దాన్ని అందించేందుకు మనిషి ప్రవర్తన, మనస్తత్వాలను అధ్యయనం చేసి, విశ్లేషించి అవసరమైన పరిష్కారాలను సూచించే శాస్త్రమే సైకాలజీ. ఈ నిపుణులకు ఆదరణ పెరగటంతో యువతరం సంబంధిత కోర్సుల్లో చేరటానికి ఆసక్తిని ప్రదర్శిస్తోంది. ఆత్మ విశ్వాసం, ఉత్తమ భావవ్యక్తీకరణ, ఇతరులకు ప్రేరణ కలిగిస్తూ మార్గదర్శకులుగా వ్యవహరించే నేర్పు, ఓర్పు ఉన్నవారికి తగిన చదువులివి.

పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సుల్లో సైకాలజీని ప్రధాన అంశంగా చదివినవారిని మనస్తత్వశాస్త్ర నిపుణులు అంటారు. ఈ శాస్త్రాన్ని వృత్తిగా చేసుకోవాలంటే క్లినికల్ లేదా కౌన్సెలింగ్ సైకాలజీలో ఎం.ఫిల్ లేదా పీహెచ్‌డీ చేసి ఉండాలి. పునరావాసం లేదా క్లినికల్ సైకాలజీలో ఎం.ఫిల్. లేదా పీహెచ్‌డీ చేసిన వారిని భారత పునరావాస మండలి అధికారికంగా గుర్తించి వారు సొంతంగా వృత్తి నిర్వహించుకోడానికి అనుమతిస్తుంది. మనస్తత్వశాస్త్ర నిపుణులకు మందులను సూచించే అర్హత లేదు. వైద్యశాస్త్రంలో పట్టా పొందిన తర్వాత డీపీఎం లేదా ఎండీ (సైకియాట్రీ) చేసినవారిని మనోవిజ్ఞానశాస్త్ర నిపుణులు అంటారు. వీరు మానసిక రుగ్మతలకు మందుల ద్వారా చికిత్స అందిస్తారు.

## విభిన్న కోర్సులు

చైల్డ్ సైకాలజీ, క్లినికల్, కౌన్సెలింగ్, ఎడ్యుకేషనల్, పారిశ్రామిక మనోవిజ్ఞానశాస్త్రం, ఆరోగ్య మనస్తత్వశాస్త్రం... ఇలా అనేక విభాగాలు ఉన్నాయి. వాటిలో పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఎంఏ లేదా ఎంఎస్సీ స్థాయిలో వాటిని ఐచ్ఛికంగా ఎంచుకున్నవారికి ఆయా రంగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయి.

**డిగ్రీ:** బీఏ లేదా బీఎస్సీ సైకాలజీని డిగ్రీస్థాయిలో చదువుకోవచ్చు. దీనికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. కోర్సు కాలవ్యవధి మూడు సంవత్సరాలు. రెగ్యులర్‌తో పాటు దూరవిద్యావిధానంలోనూ ఈ కోర్సు అందుబాటులో ఉంది. ప్రస్తుతం అన్ని విశ్వవిద్యాలయాలూ సీబీసీఎస్ (ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం) విధానంలో ఆరు సెమిస్టర్లుగా డిగ్రీ కోర్సును అందిస్తున్నాయి. వీటిల్లోకి నేరుగా ప్రవేశం పొందవచ్చు.

**పీజీ:** పోస్టుగ్రాడ్యుయేషన్‌కు సంబంధించి కొన్ని యూనివర్సిటీలు ఎంఏ సైకాలజీ, మరికొన్ని యూనివర్సిటీలు ఎంఎస్సీ సైకాలజీ డిగ్రీ అందిస్తున్నాయి. వీటికి అదనంగా ఇంకొన్ని యూనివర్సిటీలు ఎంఎస్సీలో హెల్త్ సైకాలజీ, మెడికల్ సైకాలజీ, క్లినికల్ సైకాలజీ, అప్లైడ్ సైకాలజీ పేరుతో కోర్సుల్ని అందుబాటులోకి తీసుకువచ్చాయి. ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు లేదా డిగ్రీలో సైకాలజీని ఒక సబ్జెక్టుగా అధ్యయనం చేసినవారు ఈ కోర్సులో చేరవచ్చు. కాల వ్యవధి రెండు సంవత్సరాలు. రెగ్యులర్‌గా చదవాలంటే యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది. దూరవిద్యావిధానంలో అయితే ఎటువంటి ప్రవేశపరీక్ష లేకుండా నేరుగానే ఆయా కోర్సుల్లో చేరవచ్చు.

**పీజీ డిప్లొమా:** ఒక సంవత్సరం కాలవ్యవధి ఉండే రెగ్యులర్ కోర్సులోకి పరీక్ష ద్వారా ఎన్‌సీఈఆర్‌టీ ప్రవేశం కల్పిస్తోంది. ఎంఏ లేదా ఎంఎస్సీలో కనీసం 55 శాతం మార్కులు పొందినవారు ఈ పరీక్ష రాయటానికి అర్హులు. దూరవిద్యావిధానం ద్వారా అనేక యూనివర్సిటీలు నేరుగా ప్రవేశాలను ఇస్తున్నాయి. స్కూల్ కౌన్సెలర్లుగా చేరాలంటే ఈ కోర్సు తప్పనిసరిగా చేయాలి.



**పరిశోధన స్థాయిలో:** రెండేళ్ల కాల వ్యవధి ఉండే ఎం.ఫిల్‌లో క్లినికల్ సైకాలజీ చదవాలంటే భారత పునరావాస మండలి (ఆర్‌సీఐ) నిబంధనల ప్రకారం ఎంఏ లేదా ఎంఎస్సీ సైకాలజీ కోర్సు కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశపరీక్షలో మెరిట్ సాధించాలి. కోర్సు పూర్తిచేసిన తర్వాత ఆర్‌సీఐలో అధికారికంగా పేరు రిజిస్ట్రేషన్ చేసుకుని సొంతంగా ప్రాక్టీస్ చేసుకోవచ్చు.

సైకాలజీ లేదా క్లినికల్ సైకాలజీలో పీహెచ్‌డీ చేయడానికి పీజీలో కనీసం 55 శాతం మార్కులతో పాటు యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశపరీక్షల్లో ఉత్తీర్ణత పొందటం తప్పనిసరి. యూజీసీ నిర్వహించే నెట్, జేఆర్ఎఫ్‌ల్లో అర్హత సాధిస్తే పీహెచ్‌డీలోకి నేరుగా ప్రవేశం పొందవచ్చు. పీహెచ్‌డీ క్లినికల్ సైకాలజీలోకి మాత్రం యూనివర్సిటీలు ప్రవేశపరీక్ష ద్వారానే అడ్మిషన్లు ఇస్తున్నాయి.

## ఉపాధి అవకాశాలు



కేంద్రీయ మాధ్యమిక విద్యా సంస్థ (సీబీఎస్ఈ) గుర్తింపు పొందిన ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా మనస్తత్వశాస్త్ర నిపుణుడిని నియమించాలి. వీరికి శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుడి హోదా ఇవ్వాలి. అలాగే, రాష్ట్ర ప్రభుత్వ నియమాల ప్రకారం విద్యార్థుల సంఖ్య వెయ్యి దాటిన ప్రతి కళాశాలలో ఒక మనస్తత్వశాస్త్ర నిపుణుడిని నియమించాలి. దీని ప్రకారం చూస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లోనే సైకాలజిస్టుల, సైకియాట్రిస్టుల అవసరం వేల సంఖ్యలో ఉంది.

పాఠశాలలు, కళాశాలల్లో కౌన్సెలర్లు, మానసిక వికలాంగుల పాఠశాలలు, వికలాంగుల పునరావాసకేంద్రాలు, చైల్డ్ గైడెన్స్ క్లినిక్‌లు, రక్షణ పరిశోధన సంస్థలు, వ్యక్తిత్వ వికాసకేంద్రాలు, వివాహ మంత్రణ కేంద్రాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, మానసిక ఆరోగ్య కేంద్రాలు, హెచ్‌ఐవీ ఎయిడ్స్ కౌన్సెలింగ్ కేంద్రాలు, మార్కెటింగ్ విభాగాలు, ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు, ఒకేషనల్ గైడెన్స్ కేంద్రాల్లో సైకాలజీ అధ్యయనం చేసినవారికి ఉద్యోగావకాశాలున్నాయి.

విద్య, పారిశ్రామిక రంగాల్లో సైకాలజిస్టులకు నెలకు రూ.25 వేల నుంచి రూ.70 వేల వరకు జీతం చెల్లిస్తున్నారు. సొంతంగా ప్రాక్టీస్ చేసుకుంటే ఇంతకన్నా ఎక్కువ సంపాదించే వీలుంది. విదేశాల్లోనూ వీరికి మంచి డిమాండ్ ఉంది.

## అందిస్తున్న సంస్థలు

ఆంధ్ర, ఆదికవి నన్నయ, ఉస్మానియా, కాకతీయ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు రెగ్యులర్ విధానంతో పాటు దూరవిద్య ద్వారా కూడా పీజీ సైకాలజీ కోర్సు అందిస్తున్నాయి. ఏదైనా డిగ్రీ అర్హతతో వీటిలో చేరవచ్చు. కోర్సు కాలపరిమితి రెండేళ్లు.

★ కృష్ణ విశ్వవిద్యాలయం, విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్. కళాశాల నుంచి రెగ్యులర్ విధానంలో ఎంఎస్సీ సైకాలజీ కోర్సు అందిస్తోంది. ★ హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం రెగ్యులర్ విధానంలో ఎంఎస్‌సీ హెల్త్ సైకాలజీ కోర్సు అందిస్తోంది. ★ యోగి వేమన యూనివర్సిటీ రెగ్యులర్ విధానంలో ఎంఎస్‌సీ సైకాలజీ కోర్సు అందిస్తోంది. ★ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్‌సీఐ అనుమతితో ఎం.ఫిల్ క్లినికల్ సైకాలజీ కోర్సు నిర్వహిస్తోంది.


**- డాక్టర్ కె. రామకృష్ణ,** విజయవాడ





# పరిశోధనల ప్రోత్సాహానికి ఉపకారం

విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని, ఆసక్తిని పసిగట్టి, పెంపొందించి వారిని పరిశోధనల దిశగా నడిపించాలనే లక్ష్యంతో కిశోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన (కేవీపీవై)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భావిపౌరులను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయడమే పథకం ఉద్దేశం. దీని ద్వారా బేసిక్ సైన్సెస్‌లో ప్రతిభను ప్రదర్శించిన అభ్యర్థులకు ఉపకారవేతనాలను అందిస్తారు. కేంద్రం ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిధులను సమకూరుస్తుంది.

సైన్స్ సబ్జెక్టుల్లో ఇంటర్, డిగ్రీ ప్రథమ సంవత్సరం కోర్సులు చదువుతున్న విద్యార్థుల కోసం కిశోర్ వైజ్ఞానిక ప్రోత్సాహన్ యోజన (కేవీపీవై) ప్రకటన వెలువడింది. ఎంపికైనవారికి డిగ్రీలో ఉన్నప్పుడు మూడేళ్లపాటు ప్రతినెలా రూ.5000 ఉపకారవేతనంగా చెల్లిస్తారు. అలాగే పీజీలో రూ.7000 చొప్పున అందిస్తారు. వీటితోపాటు ఏటా కంటింజెన్సీ గ్రాంటు, ప్రసిద్ధ సంస్థల్లో వేసవి క్యాంపులూ ఉంటాయి. జాతీయస్థాయి ఆప్టిట్యూడ్ పరీక్షలో చూపిన ప్రతిభ, ముఖాముఖి ద్వారా స్కాలర్‌షిప్పులకు అర్హులను ఎంపిక చేస్తారు. ఇందులో ఎస్ఏ, ఎస్ఎక్స్, ఎస్‌బీ అని మూడు స్ట్రీములున్నాయి.

**ఎస్ఏ:** ప్రస్తుత విద్యా సంవత్సరం (2019-20)లో సైన్స్ సబ్జెక్టుల్లో (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ) జూనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఈ విభాగం కిందకి వస్తారు. పదో తరగతిలో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 75 శాతం మార్కులు సాధించిన వారు కేవీపీవై రాతపరీక్షకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 65 శాతం మార్కులు పొందాలి. వీరు ఇంటర్లో కనీసం 60 శాతం (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు 50 శాతం) మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. దీంతోపాటు 2021-22 విద్యా సంవత్సరంలో బేసిక్ సైన్సెస్ (బీఎస్సీ, బీఎస్, బీస్టాట్, బీమ్యాథ్స్, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్) కోర్సుల్లో చేరితేనే ఈ స్కాలర్‌షిప్ వర్తిస్తుంది. వీళ్ల సీనియర్ ఇంటర్‌లో ఉన్న సమయాన్ని ఇంటెరిమ్ పీరియడ్‌గా పరిగణిస్తారు. ఈ వ్యవధిలో ప్రాంతీయ, జాతీయస్థాయి సైన్స్ క్యాంపులకు ఆహ్వానిస్తారు. ప్రయాణ ఖర్చులు భరించి, ఉచిత వసతి కల్పిస్తారు.

किशोर वैज्ञानिक प्रोत्साहन योजना
KVPY
NATIONAL FELLOWSHIPS FOR STUDENTS INTERESTED IN RESEARCH CAREERS

**ఎస్ఎక్స్:** 2019-20లో సైన్స్ సబ్జెక్టుల్లో (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ) సీనియర్ ఇంటర్ చదువుతున్నవారు ఈ స్ట్రీమ్ పరిధిలోకి వస్తారు. వీరంతా పదో తరగతిలో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 75 శాతం (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 65 శాతం) మార్కులు పొంది ఉండాలి. అలాగే సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 50 శాతం) మార్కులతో ఇంటర్ పూర్తిచేయాలి. దీంతో పాటు 2020-21 విద్యా సంవత్సరంలో బీఎస్సీ, బీఎస్, బీస్టాట్, బీమ్యాథ్స్, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్ కోర్సుల్లో చేరితేనే స్కాలర్‌షిప్ వర్తిస్తుంది.

**ఎస్‌బీ:** 2019-20లో ప్రథమ సంవత్సరం బీఎస్సీ/ బీఎస్/ బీస్టాట్/ బీమ్యాథ్స్/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ/ ఎంఎస్ కోర్సులు చదువుతున్నవారు స్కాలర్‌షిప్ కోసం నిర్వహించే రాతపరీక్షకు అర్హులు. వీళ్లు సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులైతే 50 శాతం) మార్కులతో ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించాలి. ఇంటర్ తర్వాత విరామం ఉండకూడదు. వీరు డిగ్రీ/ ఇంటిగ్రేటెడ్ పీజీ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 60 శాతం (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులైతే 50 శాతం) మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తేనే స్కాలర్‌షిప్‌కి ఎంపికవుతారు.

### పరీక్షలో ఏం ఉంటుంది?

ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ మాధ్యమాల్లో ఉంటుంది. రాతపరీక్ష కోసం ప్రత్యేకమైన సిలబస్ ఏమీ నిర్దేశించలేదు. విద్యార్థికి సైన్స్ సబ్జెక్టుల్లో ఉన్న అవగాహన, అర్థం చేసుకునే తీరు, విశ్లేషణను పరిశీలిస్తారు. సాధారణంగా వాళ్లు రాసే స్ట్రీమ్‌ను బట్టి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ / ఇంటిగ్రేటెడ్ పీజీ ప్రథమ సంవత్సరంలోని సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల స్థాయిలో ప్రశ్నలు ఉంటాయి. ఆన్‌లైన్ మాక్ టెస్టును కేవీపీవై వెబ్‌సైట్‌లో చూడవచ్చు. దీనివల్ల ప్రశ్నపత్రంపై ఒక అవగాహన ఏర్పడుతుంది.

ఎస్ఏ స్ట్రీమ్ వారికి సైన్స్, మ్యాథ్స్ అంశాల్లో ప్రశ్నలు వస్తాయి. ఎస్‌బీ, ఎస్ఎక్స్ స్ట్రీమ్‌ల్లో రెండు భాగాలు ఉంటాయి. మొదటి భాగంలో నాలుగు సెక్షన్లు.. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ. రెండో భాగంలోనూ ఈ సబ్జెక్టులతోనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. అయితే అభ్యర్థులు మొదటి భాగంలో కనీసం మూడు సబ్జెక్టులు, రెండో భాగంలో కనీసం రెండు సబ్జెక్టుల ప్రశ్నలకు సమాధానాలు గుర్తిస్తే సరిపోతుంది. పరీక్ష వ్యవధి 3 గంటలు. పాత ప్రశ్నపత్రాలు, సమాధానాలు కేవీపీవై వెబ్‌సైట్‌లో ఉంటాయి. పరీక్షలో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఎంపికలు పూర్తిచేస్తారు.

### ఎంపిక విధానం

జాతీయస్థాయిలో జరిగే ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ పరీక్షలో ప్రతిభ చూపినవారిని ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తారు. పరీక్ష, ఇంటర్వ్యూలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపికలు నిర్వహిస్తారు. ఆప్టిట్యూడ్ పరీక్షలో పొందిన మార్కుల్లో 75 శాతం + ఇంటర్వ్యూ మార్కుల్లో 25 శాతం కలిపి మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు గడువు:** ఆగస్టు 20 సాయంత్రం 5 వరకు

**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.వెయ్యి; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.500. **పరీక్ష తేదీ:** నవంబరు 3

**పరీక్ష కేంద్రాలు:** ఏపీలో.. రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం. తెలంగాణలో హైదరాబాద్. http://kvpy.iisc.ernet.in




## సబ్జెక్టు నిపుణులకు ఆహ్వానం

ప్రతిభ

మౌలికాంశాలను మనసుకు హత్తుకునేలా చెప్పాలని.. పాఠాల సారాన్ని విద్యార్థులకు అందించాలని.. తపించే హైస్కూలు, ఇంటర్మీడియట్, పోటీ పరీక్షల సబ్జెక్టు నిపుణులకు 'ఈనాడు-ప్రతిభ' ఆహ్వానం పలుకుతోంది. నిత్యజీవిత ఉదాహరణలతో పాఠాలు, పరీక్షల కోణంలో ముఖ్యమైన ప్రశ్నలు-జవాబులు, బిట్‌బ్యాంక్‌లు, మోడల్ పేపర్లు రాయాలనే ఉత్సాహం ఉన్నవారు వెంటనే స్పందించండి. మీ వ్యక్తిగత, బోధన, రచనానుభవం వివరాలను ఈ కింది చిరునామాకు పంపండి. పాఠ్యభాగాన్ని బోధిస్తూ ఒక నమూనా ఆర్టికల్‌ను తెలుగు లేదా ఇంగ్లిష్ మాధ్యమాల్లో రాసి జతచేయండి.

**సబ్జెక్టు నిపుణులకు ఆహ్వానం, ప్రతిభ డెస్క్, ఈనాడు బిల్డింగ్, రామోజీ ఫిల్మ్‌సిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా - 501512**

**e-mail:** writers@eenadupratibha.net


## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**నిట్, జలంధర్**

జలంధర్ (పంజాబ్)లోని డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ➤ ఫ్యాకల్టీ, నాన్ ఫ్యాకల్టీ పోస్టులు **మొత్తం ఖాళీలు:** 59 **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, సూపరింటెండింగ్ ఇంజినీర్, డిప్యూటీ లైబ్రేరియన్, అసిస్టెంట్ లైబ్రేరియన్, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్, తదితరాలు.

**అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, ప్రజంటేషన్/ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** జులై 12 **హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేదీ:** జులై 18

వెబ్‌సైట్: http://www.nitj.ac.in/

### స్కాలర్‌షిప్

**మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్**

మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన న్యూదిల్లీలోని మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రతిభావంతులైన మైనారిటీ బాలికల కోసం 2019-20 విద్యాసంవత్సరానికి గాను బేగం హజ్రత్ మహల్ నేషనల్ స్కాలర్‌షిప్‌ను అందిస్తోంది. దీనికోసం అర్హులైన 9, 10, 11, 12 తరగతుల బాలికల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ➤ బేగం హజ్రత్ మహల్ నేషనల్ స్కాలర్‌షిప్ 2019-20 **ఆర్థిక ప్రోత్సాహం:** తొమ్మిది, పది తరగతుల బాలికలకు నెలకు రూ.5000. ఇంటర్మీడియట్ స్థాయి బాలికలకు నెలకు రూ.6000 చెల్లిస్తారు. **అర్హత:** ముందు విద్యాసంవత్సరంలో కనీసం 50 శాతం మార్కులతో పాటు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదు.

ఎంపిక: ప్రతిభ ఆధారంగా. **దరఖాస్తు:** ఆన్‌లైన్.

చివరితేదీ: సెప్టెంబర్ 30 వెబ్‌సైట్: http://maef.nic.in/

### వాక్-ఇన్స్

**ఎన్‌సీసీబీఎం, హరియాణా**

హరియాణాలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్స్ (ఎన్‌సీసీబీఎం) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి వాక్‌ఇన్స్ నిర్వహిస్తోంది. **పోస్టులు-ఖాళీలు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్ (సివిల్)-05, ప్రాజెక్టు ఇంజినీర్ (సివిల్), సీనియర్ ప్రాజెక్టు ఇంజినీర్ (సివిల్)-10

**మొత్తం ఖాళీలు:** 15 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్, గేట్ ఉత్తీర్ణత.

**వయసు:** ప్రాజెక్టు సైంటిస్ట్, ప్రాజెక్టు ఇంజినీర్‌లకు 35 ఏళ్లు, సీనియర్ ప్రాజెక్టు ఇంజినీర్‌కు 45 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. **వాక్ఇన్ తేదీ:** జులై 21 (జులై 6-12 ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 15 రోజుల్లోపు). **వేదిక:** ఎన్‌సీసీబీఎం, దిల్లీ-మధురా రోడ్, హరియాణా. వెబ్‌సైట్: http://ncbindia.com/


మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు